కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

## భాగం – 2

# 8

ఎనిమిదవ తరగతి

@KTBS
NOT TO BE REPUBLISHED

కర్నాటక పాఠ్యపుస్తక సంఘం(రి)
6వ క్రాస్, మల్లేశ్వరం,
బెంగళూరు – 560 003.

# విషయ సూచిక

W3Y7C5

| అధ్యాయం సంఖ్య | అధ్యాయాలు | పుట సంఖ్య |
|---|---|---|
| | చరిత్ర | |
| 16. | మౌర్యులు మరియు కుషాణులు | 1 |
| 17. | గుప్తులు మరియు వర్ధనులు | 6 |
| 18. | దక్షిణ భారతదేశ రాజ వంశాలు: శాతవాహనులు, కదంబులు, గంగరాజులు (సా.శ.పూ 3వ శతాబ్దంనుండి సా.శ. 13వ శతాబ్దం వరకు) | 12 |
| 19. | బాదామి చాళుక్యులు మరియు కంచి పల్లవులు | 19 |
| 20. | మాన్యఖేట రాష్ట్రకూటలు మరియు కళ్యాణ చాళుక్యులు | 26 |
| 21. | చోళులు మరియు ద్వారసముద్ర హొయ్సళులు | 33 |
| | రాజనీతి శాస్త్రం | |
| 22. | ప్రజా ప్రభుత్వం | 39 |
| 23. | స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలు | 46 |
| | సమాజ శాస్త్రం | |
| 24. | నిత్య జీవతంలో సమాజ శాస్త్రం | 59 |
| 25. | సమాజంలోని వివిధ రకాలు | 62 |
| | భూగోళశాస్త్రం | |
| 26. | జలావరణం | 66 |
| 27. | జీవావరణం | 76 |
| | అర్థ శాస్త్రం | |
| 28. | అర్థ శాస్త్ర మూల పరికల్పనలు | 82 |
| | వాణిజ్య అధ్యయనం | |
| 29. | వివిధ వాణిజ్య సంస్థలు – ఆవిర్భావం | 89 |
| 30. | పెద్ద ప్రమాణ వాణిజ్య సంస్థలు | 96 |

@KTBS NOT TO BE REPUBLISHED

చరిత్ర

## అధ్యాయం – 16

# మౌర్యులు మరియు కుషాణులు

B3D4W4

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- భారతదేశంలో స్థాపించిన మొదటి సామ్రాజ్యం మౌర్యసామ్రాజ్యం.
- మౌర్య సామ్రాజ్య ప్రసిద్ధ రాజు అశోకుని సాధనలు, పరిపాలనా మరియు సేవలు.
- కుషాణుల చరిత్ర మరియు కనిష్కుని పరిపాలన మరియు వాస్తుశిల్ప సేవలు.
- మౌర్యుల కాలంనాటి అశోకుని సామ్రాజ్య ప్రదేశాన్ని భారత భూపటంలో గుర్తించడం.

## మౌర్య సామ్రాజ్యం

**అర్థశాస్త్రం:** 1902లో మైసూరులోని ఓరియంటల్ గ్రంథాలయం లో ఆర్. శామ శాస్త్రిగారు కౌటిల్యుడు రాసిన అర్థశాస్త్ర హస్తప్రతిని గుర్తించారు, ఇది పాశ్చాత్య ప్రపంచం కనుగొన్న ఆర్థశాస్త్రం కంటే భిన్నంగావుంది. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో రాజ్య పరిపాలనా విధానాలు, రాజు, ప్రధాని మరియు ఇతర బాధ్యతలు, విదేశాంగ విధానం, ఆర్థిక నిర్వహణల గూర్చి చర్చించ బడినది. గుఢాచార శాఖ, సైన్య వ్యవస్థ గురించి ప్రత్యేక ప్రాధాన్యతను అర్థశాస్త్రంలో వివరించ బడినది. కౌటిల్యుని అర్థశాస్త్రం వేలాది సంవత్సరాల తరువాత కూడా తన గొప్పతనము వలన ప్రపంచ మంతటా పండితులను ఆకర్షిస్తున్నది.

భారత దేశంలో స్థాపించిన మొట్ట మొదటి సామ్రాజ్యం మౌర్యులది. వీరు మగధ నుండి రాజ్యాన్ని పరిపాలించారు. చంద్రగుప్త మౌర్యులు, బిందుసార మరియు అశోకుడు ఈ వంశ రాజులలో ప్రముఖులు. ఈ రాజ వంశం చంద్రగుప్త మౌర్యునిచే స్థాపించబడినది. ఇతని ప్రఖ్యాతిని గ్రీకుల రాయబారియైన మెగస్తనీస్ 'ఇండికా'లో పొందుపరిచి విశదీకరించాడు. ఇండికాలో ఏమి వివరించారో మనకు తెలియదు. ఇప్పటికి మనకు అందుబాటులో లేని గ్రంథం ఇది. దీనిలోని కొన్ని భాగాలు మాత్రం ఇతర గ్రీక్ రచయితల గ్రంథాలలో రాయబడినది. చంద్రగుప్త మౌర్యుల మంత్రి విష్ణుగుప్తుడు. ఇతడు కౌటిల్యుడు, చాణుక్యుడని ప్రఖ్యాతి చెందినాడు. అర్థశాస్త్రం అనే గ్రంథం ఇతని వివరాలు వివరించి బడినవి.

### అశోక చక్రవర్తి

అశోకుడు ఈ వంశపు రాజులలో అత్యంత ప్రసిద్ధ రాజు. ఈ కాలంలో ప్రముఖ 5 నగర కేంద్రాలను గుర్తించవచ్చు. అవి ఏవనగా మౌర్యుల రాజధాని అయిన పాటలిపుత్రం, తక్షశిల, ఉజ్జయిని, కళింగ మరియు సువర్ణగిరి. ఇవి బహుముఖ సంపర్క కేంద్రాలుగా వుండెను. తక్షశిల వాయువ్యభారత ద్వారమై వుండెను. ఉజ్జయిని ఉత్తరం నుండి దక్షిణ మార్గాలుగా

NOT TO BE REPUBLISHED

వుండెను. కళింగ, గంగానది మార్గంగా సముద్రంకు ద్వారంగావుండెను. సువర్ణగిరి దఖన్ హృదయ భాగమైన నేటి కర్నాటకలోవుంది. ఈ ప్రదేశాలన్ని వ్యాపార మార్గాలై పరస్పరం అనుసంధానంగావుండేవి.



@KTBS NOT TO BE REPUBLISHED

అశోకుని సామ్రాజ్యం

**కళింగయుద్ధం:** అశోకుడు పట్టాభిషేకుడైన 8 సంవత్సరాలకు కళింగ నగరాన్ని వశపరచు కొనెను. ఈ యుద్ధంలో సుమారు ఒక లక్ష యాభైవేల మంది సైనికులు బందీలయ్యారు. సుమారు ఒక లక్ష జనం మృతి చెందారు. యుద్ధంలో మరణాల క్షోభ అశోకుని కలిచి వేసింది. అంతేకాక తోటివారిని గౌరవిస్తూ, నిష్ఠతో సన్మార్గంలో నడిచే ప్రజలు యుద్ధంలో గాయపడ్డారు లేదా మరణించారు మరియు ఇష్టమైనవారు యుద్ధం వలన దూరమైనారు అనే భాధ అశోకున్ని కలిచివేసింది. యుద్ధం సృష్టించిన దుఃఖంనుండి పశ్చాత్తాపం వైపుకు వెళ్ళి 'ధర్మము' వైపుకు ప్రేరేపితుడై తన జీవితాన్ని శాంతి స్థాపనకు కేటాయించాడు.



నాలుగు సింహాల పీఠంలో ఆశోకుని ధర్మ చక్రం

అశోకుడు వివిధ కేంద్రాల నుండి విశాలమైన భూప్రదేశాన్ని పరిపాలించెను. అతని రాజనీతిని శాసనాలో లిఖించబడింది అవి మనకు లభించిన మొట్టమొదటి శాసనాలు. వీటిలో అశోకుని 'దేవానాం ప్రియం', 'ప్రియదర్శి' అను 'బిరుదులు వినియోగించబడ్డాయి. అశోక మహారాజు కళింగ యుద్ధంలో జరిగిన ప్రాణ నష్టం వలన మార్పు వచ్చెను. బుద్ధుడు భోదించిన 'దయ' ఇతనిని ప్రభావితం చేసెను. తరువాత బుద్ధుడు బోధించిన సందేశాన్ని దేశ మంతటా ప్రచారం చేయించాడు. ఈకార్యక్రమానికి ధర్మమహ మహప్రచారకులను నియమించెను. అశోకుని శాసనాలలో ధర్మ మార్గాలు వ్యక్తమైనవి. అందువలన అశోకుని ధర్మలుగా ప్రఖ్యాతి చెందాయి.

> అశోకుని అనేక శాసనాలు 'ప్రాకృతి' భాషలో మరియు బ్రహ్మలిపిలో వున్నాయి. కర్మాటకలోని చిత్రదుర్గ జిల్లా బ్రహ్మగిరలోకుడా అశోకుని శిలాశాసనాలు గుర్తించబడ్డాయి. సారనాథ్ స్థూపంలోని అశోకుని శాసన చిహ్నన్ని ప్రస్తుతం భారతదేశ (జాతీయ) చిహ్నంగా మనం ఉపయోగించు కొంటున్నాము.

@KTBS NOT TO BE REPUBLISHED

ఈ కాలంలో విశాలమైన వ్యాపారం మరియు వ్యవసాయం అభివృద్ధి చెందినది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపట్టేది. విశేష పన్ను వినాయితిని కల్పించెను. విశాల సామ్రాజ్యాన్ని పరిపాలించడానికి వివిధ అధికారులను నియమించిరి. శాశ్వత సైన్యం అవసరముండెను. వీటన్నిటిని నెరవేర్చడానికి పన్ను అవసర ముండెను. భూ రెవెన్యూ రాజు మూల ఆదాయమైవుండెను. దీని సంగ్రహణకు వివిధ అధికారులు ఉండేవారు. గూఢాచరి విధానము నెలకొనివుండెను. నది మరియు భూ మార్గాల నియంత్రణ వలన వ్యాపార, వాణిజ్యాలపై నియంత్రణ వుండెను వీటిపై వివిద రూపాలలో పన్నును విధించేవారు.

## కుషాణులు

గ్రీకుల తరువాత భారతదేశ చరిత్ర మరియు సంస్కృతిపై ప్రభావం చేసినవారు కుషాణులు. బౌద్ధ మతానికి విశేష సేవలు అందించారు. మహాయాన మతం వీరికాలంలో మిక్కిలి ప్రాచూర్యాన్ని పొందినది. గాంధార శిల్పకళ కుషాణులు కాలంలో అభివృద్ధి చెందింది.

మౌర్యుల అనంతరం కనిపించే ప్రముఖ రాజు వంశం కుషాణులు. మధ్య ఆసియా నుండి భారత దేశానికి వలస వచ్చిన దేశదిమ్మరులైన యూచీ తెగకు చెందినవారు కుషాణులు. ఇదే సమయంలో శకులు, పార్థియన్‌లు వాయు వ్యభాగంలోనికి వచ్చి చేరిన విదేశీ గుంపులు. కుషాణులు శకులను, పార్ధియనులను ఓడించి గాంధార ప్రదేశంలో స్థిరపడ్డారు.


గాంధార శైలిలో బుద్దుడు

కుజలకడ్ ఫీసస్ ఈ రాజ వంశ స్థాపకుడు. వీమాకాడ్ ఫీసస్ మరియు కనిష్కుడు ఈ వంశంలో ప్రసిద్ధరాజులు. యుచిన్‌లు మూలతః గిరిజన తెగలకు చెందిన వారు. కుజలకాడ్ ఫిసస్ న్యాయకత్వంలో యూచీ గుంపులు ఏక మయ్యారు. ఇతడు హిందూ కుష్ కొండలు దాటి కాబుల్ మరియు కాశ్మీర్‌లోకి ప్రవేశించాడు. విమాకాడ్‌ఫీసస్ కాలంలో బంగారు నాణెలను ప్రవేశపెట్టారు. అప్పటి నుండి కుషాణులు బంగారు, మరియు రాగినాణ్యాలను ముద్రించారు.

విమకాడ్ ఫీసస్ తర్వాత వచ్చిన వాడే కనిష్కుడు. ఇతని పాలనలో కుషాణుల గొప్పతనం బాగా విస్తరించింది. ఇతడు సా.శ. 78లో రాజ్య పరిపాలన ప్రారంభించి నూతన శకారంభానికి నాంది పలికెను. దీనిని 'శకయుగం' అని పిలిచారు.

భారతదేశంలో కనిష్కుని పరిపాలన దక్షణాన సాంచినుంచి తూర్పున బనారస్ వరకు వ్యాపించినది. మధ్య ఆసియాతోపాటు ఇతని పరిపాలన విశాలమైన సామ్రాజ్యాన్ని కలిగివుండెను కనిష్కుని రాజధాని పురుషపురం (పెషావర్). ఇతనికాలంలో మరోక ముఖ్యమైన నగరం మథురా.'

కనిష్కుడు బౌద్ద మతానికిచ్చిన ప్రోత్సాహం వలన అది మరింత అభివృద్ధి చెందెను. అశ్వఘోషుడు, వసుమిత్రుడు, సంగ రక్షక మొదలైన బౌద్ధ విద్యాంసులు కనిష్కుని ఆస్థానంలోవుండేవారు. నాల్గవ బౌద్ధ సంగీత సమావేశాన్ని కాశ్మీరు నందు కనిష్కుని నాయకత్వంలో జరపబడినది. ఇతడు అశోకుని వలె బౌద్ధ ధర్మ ప్రచారానికై మధ్య ఆసియా, చైనా దేశాలకు బౌద్ధ బిక్షువులను పంపాడు. ఇతని కాలంలో కళ, వాస్తుశిల్పం కూడా ప్రోత్సాహం పొందింది.

@KTBS NOT TO BE REPUBLISHED

| బౌద్ధ మహా సభలు (సమావేశాలు) | | | |
|---|---|---|---|
| సమావేశం | రాజాశ్రీయం | స్థలం | అధ్యక్షత |
| ప్రథమ సమావేశం | అజాత శత్రువు | రాజగృహం | మహాకశ్యప |
| రెండవ సమావేశం | కాలాశోకుడు | వైశాలి | సభాకామి |
| మూడవ సమావేశం | అశోకుడు | పాటలిపుత్రం | మొగ్గలి పుత్త తిస్స |
| నాల్గవ సమావేశం | కనిష్కుడు | కుండల్వన | వసుమిత్ర |

# అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. చాణుక్యుడు __________ గా ప్రసిద్ధుడైయాడు.
2. మౌర్యుల రాజధాని __________
3. కుషాణుల రాజవంశ స్థాపకుడు __________
4. కనిష్కుని రాజ్యపరిపాలన కొత్తయుగాన్ని __________ అని పిలుస్తారు.

**II. సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

5. అశోకుని కాలంనాటి ప్రముఖ నగరాలను పేర్కొనండి.
6. అశోకుని పరిపాలన విదానాన్ని వివరిచండి.
7. కుషాణులు ఎవరి సంతతికి చెందినవారు?
8. కనిష్కుని సామ్రాజ్య విస్తరణ ఎంతవరకు వ్యాపించింది?

**III. కార్యాచరణాలు.**

1. గాంధార శిల్ప కళ గురించి అధిక విషయాన్ని సేకరించండి.
2. కనిష్కుని కాలంలో జరిగిన బౌద్ధ మహా సమావేశాన్ని గురించి మీ ఉపాధ్యాయులనుం డి ఎక్కువ వివరాలు పొందండి.

* * *

© KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 17
# గుప్తులు మరియు వర్ధనులు

Q9B5N9

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- గుప్త సామ్రాజ్య విస్తరణను భారతదేశ చిత్ర పటంలో గుర్తించడం.
- గుప్త వంశంలోని ప్రసిద్ధ రాజులు, సామ్రాజ్య విస్తరణ, అభివృద్ధి గురించి తెలుసుకోగలరు.
- గుప్త సామ్రాజ్య పరిపాలన, సాహిత్యం మరియు విజ్ఞాన సేవలను గురించి తెలుసుకోగలరు.
- వర్ధన సామ్రాజ్య విస్తరణ, సాహిత్యం మరియు విధ్యారంగానికి చేసిన సేవలను తెలుసుకోగలరు.

శతాబ్దాల రాజకీయ అనిశ్చిత తరువాత సా.శ. 4వ శతాబ్దంలో గుప్తుల సామ్రాజ్యం ఉదయించెను. సంస్కృత భాష మరియు దాని సాహిత్యం ఈ కాలంలోనే అధికంగా ప్రోత్సహించారు. మగధ ప్రదేశం వీరి మూల స్థానమైవుండెను. మొదటి చంద్రగుప్తుడు లిచ్ఛవియ అను యువరాణిని వివాహము చేసుకొని తన సామ్రాజ్య సామర్థ్యాన్ని పెంచుకొనెను. మొదటి చంద్రగుప్తుడు సా.శ. 320లో పట్టాభిషేకం అయినప్పటినుండి 'గుప్తుల శకం' ప్రారంభమైనదని చరిత్రకారుల అభిప్రాయం. ఇతడు రాజాధి రాజుగా ప్రసిద్ధి పొందాడు.




NOT TO BE REPUBLISHED @KTBS

చంద్రగుప్తుని తరువాత ఇతని కుమారుడు సముద్రగుప్తుడు సింహాసనాన్ని అధిష్టించాడు. హరిసేను రచించిన ప్రయోగ ప్రశస్తి ద్వారా అతని సాధనలు ప్రఖ్యాతి చెందెను. ఇది సంస్కృత భాషలోవుండి అశోకుని స్తంభం ఒకదాని మీద చెక్క బడినది. సముద్రగుప్తని సాధనలను వివరించెడె అలహాబాద్ శాసనాలను అశోకుని మెహరోలి స్తంభంమీద చెక్కడమైనది. వాటిని అతడు జైన ఆస్థాన కవియైన 'హరిసేన' సంస్కృత భాషలో రాశాడు. భారతదేశంలోని అనేక భాగాలు ఇతని కాలంలో గుప్తుల పరిపాలన ఆధీనంలోకి వచ్చెను. ఇతని అశ్వమేధయాగం మరియు వేదముల పునః అధ్యయన విధానాలకు ప్రాధాన్యత ఇచ్చిరి. చంద్రగుప్తుడు కేవలం క్షత్రియుడే కాక మహా కవి మరియు సంగీత ప్రియుడు. బంగారు నాణ్యాల పై వీణను పలకించు చిత్రాన్ని ముద్రించెను.



మెహరోలిలోని ఇనుప స్తంభం

### మీకిది తెలిసుండనీ

ఇది డిల్లీలోని కుతుబ్ మినార్ దగ్గర మెహరౌలిలోవున్న ఉక్కు స్తంభం. ఇది 23 అడుగల 8 అంగుళాల పొడవు, 6000 కిలోగ్రాం బరువుగలదు. ఇది ఆనాటి సాంకేతిక తంత్రజ్ఞానానికి సాక్షి. నేటికి ఇది తుప్పుపట్టలేదు. ఆకాలంలోనే భారతీయులు నాణ్యమైన ఇనుమును తయారు చేయు కళ తెలిసివున్నారు.

### మీకిది తెలిసుండనీ

**మేఘ దూతం :**

ఇది కాళిదాసు రచించిన ఖండ కావ్యం. ఇది అతని సుప్రసిద్ధ రచనలలో ఒకటి. కుబేర రాజు యక్షుని బాధ్యతలో రహితలోపానికి ఒక సంవత్సరం దేశ బహిష్కరణ చేసాడు. ఈ సందర్భంలో కైలాస పర్వత ప్రాంతంలోవున్న తన భార్యకు ప్రేమ సందేశాన్ని అందించుటకు యక్షుడు ఆ దారిన పోవుచున్న మేఘానికి ఆమెను కలిసేదారిలో కనపించు రమణీయ దృశ్యాలను యక్షుడు మేఘదూతంలో వివరించాడు. ఇది ఇప్పటికీ ప్రపంచ మంతటా పేరు గాంచిన కావ్యం. భారత దేశంలో అన్ని భాషలలోను ప్రపంచంలో ముఖ్యమైన భాషలలో దీనిని అనువాదం చేయబడినది. ఈ కావ్యంలో స్థళాల వర్ణన నేటికీ ప్రజారణ పొందుతున్నాయి.

NOT TO BE REPUBLISHED ©KTBS

**రెండవ చంద్రగుప్తుడు :**

సముద్ర గుప్తుని సామ్రాజ్యాన్ని రెండవ చంద్రగుప్తుడు విస్తరించి మరింత స్థాయికి చేర్చెను. శకులను ఓడించి పశ్చిమ సామ్రాజ్యాన్ని గుప్తుల సామ్రాజ్యంలో చేర్చాడు. అనేక రాజ వంశస్తులతో వివాహ సంబందాలను పెంచుకొని విక్రమాదిత్యుడు అను బిరుదును పొందెను. ఇతని కాలంలో యుద్ధం కంటే సాహిత్యానికి మరియు కళలకు చేసిన సేవ స్మరణీయ మైనది. సుప్రసిద్ధ సంస్కృత కవి మరియు నాటకకారులైన కాళిదాసు ఈ కాలానికి చెందినవారు. ఇతడు మేఘదూతం, మరియు ఋతు సంహారం అను ఖండకావ్యాలను, రఘువంశం మరియు కుమార సంభవం అను మహకావ్యాలను రచించారు. అభిజ్ఞాన శకుంతలం అతని గొప్ప నాటకాలలో ఒకటి.

శూద్రకుడు 'మృచ్చకటికం' మరియు విశాకదత్తుని 'ముద్రరాక్షసం' ఈ కాలం నాటి ఇతర రచనలు.

**అభిజ్ఞానశాకుంతలం:** ఇది కాళిదాసుని రచనలలో శ్రేష్టమైన నాటకం. శాకుంతల కథ మహభారతంలోవుంది. ఈ కథలో దుష్యంత మహరాజు వేటకు బయలు దేరి కణ్వాశ్రమానికి వస్తాడు. అక్కడ దుష్యంతుడు శకుంతలను చూసి ఇష్టపడి వారిద్దరు గాంధర్వ వివాహం చేసుకుంటారు. ఇదంతా కణ్వమహర్షి ఆశ్రమంలో లేనప్పుడు జరుగుతుంది. కొంతకాలం తరువాత దుష్యంతుడు శకుంతలను ఆశ్రమంలోనే వదలి రాజధానికి వెనుదిరుగుతాడు. దుర్వాసముని కణ్వాశ్రమానికి వచ్చినప్పుడు శకుంతల అతిథి సత్కారం చేయుటమరిచి దుష్యంతుని ధ్యానంలో ఉన్నదానిని చూసి 'ఎవరి జ్ఞాపకంతో మైమరిచివున్నావో అతడు నిన్ను మరిచిపోగాక' అని శపిస్తాడు. తను చేసినది అపచారమని తెలుసుకున్న శకుంతల, దుర్వాసముని కాళ్ళపైపడి మన్నించమంది. దుష్యంతుడు జ్ఞాపకార్థం, శకుంతలకు ఇచ్చిన వస్తువును చూచిన వెంటనే మరలా శకుంతల అతనికి జ్ఞప్తికి వచ్చునట్లు ముని శాప విమోచనాన్ని తెలిపాడు. ఆ వస్తువు దుష్యంతుడు శకుంతలకు ఇచ్చిన ఉంగరం. దుర్వాసుడు శపించిన విధవ ుగా దుష్యంతుడు శకుంతలను మరిచి పోయాడు కొంతకాలం తరువాత శకుంతల గర్భిణి అయినది. గర్భిణి అయిన శకుంతలను మరలా దుష్యంతుని వద్దకు చేర్చేందుకు కణ్వ మహర్షి శిష్యులు శకుంతలను దుష్యంతుని ఆస్థానానికి తీసికొనిపోతారు. దారిలో శకుంతలకు దుష్యంతుడు ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుటుంది. ఇపుడు దుష్యంతుడు ఆమెను గుర్తించుటకు వీలు కాలేదు. అవమానంతో శకుంతల ఎక్కడికో వెళ్ళిపోతుంది. కొన్ని రోజుల తరువాత చేప కడుపున ఉంగరం లభించి అది రాజుకు చేరగా, ఆ ఉంగరం రాజు శకుంతలకు వివాహ మాడిన జ్ఞాపకం చేస్తుంది. దుష్యంతుడు పశ్చతాపం చెంది కొన్ని రోజులకు దుష్యంతుడు దారిన వచ్చు చుండగా మారీషుని ఆశ్రయాన్ని దర్శించి అక్కడ సింహపు పిల్లలతో ఆడుకొను చిన్న బాలుడిను చూసి ఆ బాలుని వివరాలు తెలుసుకొని, బాలుని పేరు సర్వదమనుడని తెలుసుకొని సంతోషపడెను. ఈ విధముగా దుష్యంతుడు తన భార్య శకుంతలను కలుసుకొనెను. అభి జ్ఞాన శాకుంతలం ప్రపంచంలోనే అతిముఖ్యమైన నాటకాలలో ఒకటి. ఈ నాటకం ప్రపంచ వంతటా అపారమైన ప్రజలమన్నన పొందినది.

©KTES NOT TO BE REPUBLISHED

హూణుల నిరంతరం దాడి చేయడం వలన గుప్తుల సామ్రాజ్యం పతనమయ్యెను. గుప్తులు సుస్థిరమైన సైన్యాన్ని పొందివుండలేదు. సామంత రాజులు యుద్ధ సమయంలో సైనిక సహాయం చేయుచుండిరి. దీని వలన సామంత రాజులు వివిధ ఉన్నత అధికారులుగా చలామణి అయ్యారు. అధికారవర్గం ఇతరులైవుండటం వలన పరిపాలన వికేంద్రికరణ చెందెను. పురోహితులు అనేక ధాన ధర్మాలను పొందుచుండిరి. భూదానముగా అనేక గ్రామాలను వీరికి ఇచ్చుచుండిరి. వీరి వలన అనేక దేవాలయాలు అభివృద్ధి చెందెను మరియు ఆర్థిక, పరిపాలనలో మినహాయింపుతో పాటు అన్ని వ్యవహారాలు స్వాతంత్ర్యంగావుండెను. క్రమంగా ఈ ప్రాంత నివాసులు, రైతులు, చేతిపనివారు, జమీందారులు ఆధీనంలోకి వచ్చారు. ఈ విధముగా సమాజం సంకీర్ణ మార్గంలో సాగేది.

ఈ కాలంలో పాశ్చాత్యులతో గుప్తుల కున్న వ్యాపారం క్షీణించెను. దీని వలన ఆర్థిక వ్యవస్థ క్షీణించెను. సామ్రాజ్యం పై వున్న నిబంధనలు, అంతర్గత వ్యాపారాలు సహ క్షీణించెను.

వ్యాపారాలు గ్రామాలకే పరిమితమైయ్యాయి. క్షీణించిన వ్యాపారాలు వలన నగర కేంద్రాలు క్షీణితకు కారణమైయ్యను. ఈ సందర్భంలో పాటలీపుత్రం కేవలం ఒక గ్రామంగా మారినది.

భక్తి ఆధారంగా వివిధ మతాల గ్రంథాలైన ధర్మ శాస్త్రాలు మరియు పురాణాల సృష్టికాలం ఇది. వరాహమి హిర, భాస్కరుడు –1, ఆర్యభట్టు, చరక మరియు సుస్రుత ఈ కాలంలోగల ప్రముఖ శాస్త్రవేత్తలు. వరాహిమిహిర, భాస్కర మరియు ఆర్యభట్టు జ్యోతిష్యశాస్త్రం, ఖగోళశాస్త్రం మరియు గణిత శాస్త్రానికి అద్భుతమైన సేవలను అందించారు. చరక మరియు సుశ్రుతలు వైద్య అధ్యయనం చేశారు. చరక చరక సంహితను రచించాడు. సుశ్రుత శస్త్రచికిత్సను మొదలగు వాటి గురించి సుశ్రుత సంహితను రచించిరి.

**గుప్తులకాలం నాటి శాస్త్రవేత్తలు**

1. **ధన్వంతరి:** వైద్యశాస్త్ర అధ్యాయన రంగంలో ఇతడు ప్రసిద్ధ విద్యాంసుడు, ఆయుర్వేద శాస్త్రంలో నిపుణుడు. భారతదేశ వైద్యశాస్త్ర పితామహుడు. ఆయుర్వేధ నిఘంటవును వైద్య శాస్త్రానికి కానుకగాయిచ్చాడు.
2. **చరకుడు:** ఇతడు వైద్యశాస్త్రజ్ఞుడు. 'చరక సంహిత' అను గ్రంధాన్ని రచించి వైద్యరంగానికి మహత్తరమైన సేవలను అందించాడు.
3. **శుశ్రుతుడు:** ఇతడు వైద్యశాస్త్రాభివృద్ధికి విశేషంగా కృషి చేసాడు. ఇతడు ముఖ్యంగా శస్త్రచి కిత్సా వైద్యుడు. భారతీయ వారసత్వమైన శస్త్ర చికిత్స చేయు విధానం మొట్ట మొదటిగా తెలిపినవాడు శుశ్రుతుడు. ఆనాడు సైనికుల చికిత్సకోసంప్రత్యేక విభాగం వుండేదని తెలిపాడు. ఆధునిక కాలంలో జరిగే శస్త్రచికిత్సల కంటే శుశ్రుతుడు శస్త్ర చికిత్స చేయటంలో ప్రావీణ్యతను పొంది వైద్యరంగానికి మహత్తరమైన కానుకను ఇచ్చాడు.
4. **ఆర్యభట్ట:** ఇతడు ఖగోళ మరియు గణిత శాస్త్రాలలో ప్రఖ్యాత శాస్త్రవేత్త. వరామిహిరుని సమకాలీకులలో వచ్చిన ప్రముఖ శాస్త్రజ్ఞడు. ఇతడు ఖగోళ, గణిత రంగాలకు ఇచ్చిన కానుక మహత్తరమైనది. ఈ కారణం చేత ఉత్తమ శాస్త్రజ్ఞలకు భారత ప్రభుత్వం ఆర్వభట్ట ప్రసస్తినిచ్చి గౌరవిస్తుంది. భారతదేశం ప్రథమ ఉపగ్రహానికి అర్యభట్ట పేరు పెట్టినది సూర్యుడు మరియు భూమి ఒకే సరళరేఖపై వున్నప్పుడు వాటి మధ్యలో చంద్రుడు వచ్చినపుడు సూర్యగ్రహణం, సూర్యుడు మరియు చంద్రునికి మధ్యలో భూమి వచ్చినపుడు చంద్రగ్రహణం ఏర్పడుతుందని ఆర్యభట్ట స్పష్టంగా తెలియచేశాడు.
5. **వరావామిహిరుడు:** ఇతడు ప్రఖ్యాత ఖగోళ శాస్త్రజ్ఞడు. పంచ సిద్దాంతికా అను ఖగోళ శాస్త్ర గ్రంధాన్ని రచించాడు. బృహత్ సంహిత, బృహత్ జాతకం, లఘు జాతకం అనే గ్రంథాలను రచిం చాడు, ఇతడు ఖగోళ శాస్త్రం జ్యోతిష్యం, భూగోళం, వాతావరణం మొదలగు రంగాలలో పండితుడు.

## వర్ధనులు

రెండు శతాబ్దాల కాలం సామ్రాజ్యాన్ని పాలించిన గుప్తుల సామ్రాజ్యం సుమారు సా.శ. 6వ శతాబ్ధం నాటికి పతనావస్థకు చేరుకుంది. ఈ సంధర్భంలో అనేక చిన్న చిన్న స్వతంత్ర్య రాజ్యాలు వెలిశాయి. అలాంటి రాజ్యాలలో వర్ధునుల రాజ్యం ఒకటి. వీరు 6వ శతాబ్దంలో

NOT TO BE REPUBLISHED ©KTBS

స్థానేశ్వరం నుండి రాజ్యాన్ని పాలించారు. కొన్ని రాగిరేకుల శాసనాలు బాణుడు రచించిన 'హర్ష చరిత', మరియు చైనా యాంత్రికుడు హుయాన్ త్సాంగ్ రచించిన కావ్యాలు ఈ కాలం నాటి విషయాలని వెలుగులోకి తీసుకువచ్చాయి.

పుష్యభూతి వర్దన వంశస్థాపకుడు. ప్రభాకర వర్దనుడు, హర్షవర్దనుడు ఈ వంశంలో ప్రముఖ రాజులు. హర్ష వర్దనుడి తండ్రి ప్రభాకర వర్దనుడు, సోదరుడైన రాజవర్దనుడు మరణాంతరం హర్ష వర్దనుడు స్థానేశ్వరం రాజు అయ్యాడు. ఇతని సోదరి రాజశ్రీని కనోజ్ రాజుకిచ్చి వివాహం చేసెను.

బెంగాల్ దేశం రాజు శశాంకుడు కనోజ్ రాజును చంపిన అనంతరం హర్షవర్దనుడు కనోజ్‌ను వశపరుచుకున్నాడు. బెంగాల్ రాజుపై దండయాత్ర చేశాడు. బెంగాల్ మరియు మగధ ఇతని పరిపాలనలోకి వచ్చాయి. అయితే దక్షిణాన నర్మదానదిని దాటెందుకు సాధ్యం కాలేదు. చాళుక్యుల కన్నడ రాజు రెండవ పులికేశి హర్షవర్దనుని అతిక్రమణను అడ్డగించి వెనుతిరుగునట్లు చేశాడు. ఇతని సాధనలను, పులికేశి ఆస్తాన కవి రవి కీర్తి రచించిన ఒక రచన లో వివరణవుంది. అతని ఈ సాధన పులికేశి ఆస్థాన కవియైన రవికీర్తి రాసిన ఐహొళె శాసనంలో సూచించబడింది. పులికేశి తన చేతిలో పరాజయం పొందిన హర్షవర్ధనుని హర్ష (ఆనంతం)ను అది తగ్గించిందని (యాచించిందని) అత్యంత రమణీయంగా రవికీర్తి వ్యక్తపరచాడు.

రాజుగారి పాలనలో మంత్రి మండళి సహకరించేది మహాసంధి విగ్రహ (అనుసంధానాలు చేసేది), మహాబలాధి కృత (సర్వసైన్యధ్యక్షుడు), భోగపతి (రెవెన్యూ అధికారి) దూత మొదలగు వారి నుండి అధికార వర్గం కూడియుండేది. రాజ్యం ప్రాంతాలుగా విభజించి బడి ఉండేది. భూమి శిస్తు రాజ్యం ముఖ్యమైన ఆధాయంగా వుండేది సామంత రాజులు ఇతనికి కప్పాన్ని ఇచ్చేవారు. రాజువీరికి భూమిని కానుకగా ఇచ్చి దానికి ప్రతిగా సైన్య సహాయాన్ని పొందేవాడు. రాజు దుర్బలుడైనప్పుడు సామంతులు స్వతంత్రులయ్యారు.

భూమిని దానంగా ఇతర జన సమూహానికి, మత గురువులకు ఇచ్చేవారు. హర్షవర్దనుడు బౌద్ధ ధర్మానికి ప్రాముఖ్యతనిచ్చాడు. ఈ కాలంలో వ్యాప్తి చెందిన బౌద్ధ మతం వివరాలను హుయాన్‌త్యాంగ్ రచించిన గ్రంథం నుండి తెలుసుకోవచ్చు బౌద్ధుల నలంద విశ్వవిద్యాలయంలో అనేక కార్యకలాపాలతో కూడి వుండేది. దాని అభివృద్ధికి రాజ సహాయం వుండేది.

## నలంద విశ్వవిద్యాలయం

ఇదొక ప్రాచీన విశ్వవిద్యాలయం అని ప్రసిద్ధి పొందినది. బుద్దుడు నలందను దర్శించాడు. హర్షవర్దనుడు 25 మీటర్ల ఎత్తుగల బుద్దుని కంచు ప్రతిమను నలందకు కానుకగా ఇచ్చినట్లు చెప్పబడినది. కుమార గుప్తుడు ఇక్కడ లలిత కళాశాలకు కానుకలుయిచ్చాడు. ఇక్కడ నాగార్జునుడు ధర్మపాలుడు, ప్రసిద్ధ విధ్యాంసులు. బోధన చేసేవారు. చైనా యాత్రికుడు

NOT TO BE REPUBLISHED ©KTBS

హుయాన్ త్సాంగ్ ఇక్కడికి విచ్చేసి కొంతకాలంవుండి ఈ ప్రదేశాన్ని గురించి వివరంగా వర్ణించాడు. ఈ ప్రదేశంలో అనేక స్తూపాలు,చైత్యాలు, విహారాలు, వసతి గృహాలు, అక్కడక్కడ కూర్చొని విశ్రాంతి తీసుకొనెందుకు, మెట్లు, ప్రార్థనామందిరాలు, బోధనాగదుల ఇక్కడి వైభవాన్ని చాటే మరికొన్ని కట్టడాలు. గుప్తరాజులు మరియు హర్షవర్ధనుడు దీని సుప్రసిద్ధ పోషకులు. ఒక అగ్నిప్రమాదంలో అహుతికి బలియై నలందాలోగల అనేక గ్రంథాలు దహించిపోయాయి.



నలంద విశ్వవిద్యాలయం

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. గుప్తులు తన సామ్రాజ్యాన్ని __________ ప్రదేశంనుండి ప్రారంబించారు.
2. మొదటి చంద్ర గుప్తుడు __________ అనే బిరుదునుకలదు.
3. కాళిదాసుని ప్రసిద్ధ నాటకాలలో __________ ఒకటి.
4. విశాక దత్తుని గ్రంథం __________.
5. శూద్రకుడు రచించిన గ్రంథం __________.
6. వర్ధన వంశస్థాపకుడు __________.

**II. సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

7. రెండవ చంద్రగుప్తుని గురించి వివరించండి.
8. గుప్త సామ్రాజ్య పతనానికి కారణాలేవి?
9. గుప్తుల కాలంలో ప్రసిద్ధ శాస్త్రవిజ్ఞానులను పేర్కొనండి.
10. వర్ధనుల పరిపాలన ఏవిదముగా వుండేది?
11. నలంద విశ్వవిద్యాలయు గురించి రాయండి.

**III. కార్యాచరణాలు.**

1. కాలిదాసుని గ్రంథాల గురించి నమగ్రంగా తెలుసుకోండి.
2. గుప్తుల కాలం నాటి శాస్త్రవిజ్ఞానులను గురించి వివరంగా తెలుసుకొని చిత్రాలను సేకరించండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 18

# దక్షిణ భారతదేశ రాజవంశాలు: శాతవాహనులు, కదంబులు, గంగరాజులు

## (సా.శ.పూ 3వ శతాబ్ధంనుండి సా.శ. 13వ శతాబ్దం వరకు)

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- *దక్షిణ భారతదేశంలో శాతవాహన వంశం అభివృద్ధి, గౌతమీపుత్ర శాతకర్ణి సాధనలు, పరిపాలన, కళ మరియు వాస్తు శిల్ప రంగాలు.*
- *కర్నాటక రాష్ట్రంలో స్థాపించ బడిన మొదటి రాజవంశం అయిన కదంబులు.*
- *కదంబుల ప్రసిద్ధ రాజు మయూర వర్మ పరిపాలన, కళ, వాస్తు శిల్పం మరియు మతం మొదలగు సేవలు.*
- *గంగ వంశం స్థాపన, కళ, వాస్తుశిల్ప సాహిత్య రంగాలకు చేసిన సేవలు.*
- *కదంబ, గంగరాజుల సామ్రాజ్యం భారత భూపటంలో గుర్తించడం.*

వింధ్య పర్వతాలు ఉత్తర మరియు దక్షిణ భారత దేశాన్ని వేరు చేస్తాయి. వింధ్య పర్వతం దక్షిణ భాగంనుండి కన్యాకుమారి వరకు గల ప్రదేశాన్ని, దక్షిణ భారత దేశం లేదా దక్కన్ ప్రాంతం అని పిలుస్తారు. శాతవాహనులు, కదంబులు, గంగరాజులు, చాలుక్యులు, రాష్ట్రకూటులు మరియు పల్లవులు ఈ ప్రదేశాన్ని పాలించిన వారిలో ప్రముఖులు.

©KTBS NOT TO BE REPUBLISHED

## శాతవాహనులు (సా.శ.పూ. 230–సా.శ. 220)

శాతవాహనులు దఖ్ఖన్‌లో పాలించిన మొట్ట మొదటి రాజ వంశం. చంద్రగుప్త మౌర్యుని కాలంలో గోదావరి, కృష్ణా నదుల మధ్య నివసించి, సామంతులుగా కప్పకానుకలు చెల్లిస్తూ సా.శ.పూ. 220 కాలం నాటికి సీముఖుడు స్వతంత్రుడై శ్రీకాకుళంను రాజధానికి చేసుకున్నాడు.

### గౌతమీ పుత్ర శాతకర్ణి

శాతవాహనులలో ప్రముఖమైన రాజు గౌతమీ పుత్ర శాతకర్ణి, సామ్రాజ్యానికి అడ్డంకులైనా శకులను భారత దేశం సరిహద్దులనుండి తరిమి కొట్టడానికి సాహసం చేసాడు. ఇతనినుండే శాలి వాహన శకం ప్రారంభమైనదని నమ్మకం. కొంకణి, బీరార్, సౌరాష్ట్రం, మాళ్వ ప్రదేశాలే కాకుండా అనే నూతన ప్రదేశాలను తన రాజ్యంలో చేర్చుకొనెను. ఇతనికి 'త్రై సముద్ర తోయపీతవాహన' 'శాతవాహన కులయశ ప్రతిష్ఠాపనకర' అనే బిరుదులు ఉండేవి.

ఈ వంశంలో చివరి రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి, ఇతని కాలంలో నిరంతరం దాడుల వల్ల సామ్రాజ్యం పతన మైయ్యెను.

శాతవాహనుల కాలంలో రాజు రాజ్యానికి సర్వాధికారి. పరిపాలన సౌకర్యాలకోసం రాజ్యాన్ని జనపద అనే జిల్లాలుగా విభజించి, వాటికి అధికారులును నియమించారు. నగరం, గ్రామాల పాలనలను స్థానిక స్వపరిపాలనా సంస్థలు చూసుకొనిచుండెను.

సమాజంలో వర్ణబేదం ఉండేదికాదు. సమాజంలో స్త్రీకి ఉన్నతమైన స్థానంవుండేది. రైతు, గుమస్తా, వ్యాపారి, కంసాలి, మత్స్యకారులు, వడ్రంగి, సాలె, ఔషదం తయారు చేయువాడు మొదలగు వృత్తుల వారువుండేవారు. ఉద్యోగస్తులకు ఇవే తరువాత వాణిజ్య మరియు వ్యాపార సంఘాలుగా కార్య నిర్వహించేవి. విదేశీ వ్యాపారానికి ప్రోత్సాహన్నివ్వడమేకాక, నాసిక్, కల్యాణ్, బ్రోచ్, భట్కళ మొదలగునవి వ్యాపార కేంద్రాలుగావుండేవి.



కార్లెలోని చైత్యాలయం

వైదిక మతానికి చెందిన శాతవాహనులు ఇతర మతాలైన బౌద్ధ, జైన మతాలను ప్రోత్సహించిరి. పరమత సహనంతో కలిసి జీవించి చుండిరి.

కళలు, సాహిత్యం మరియు విద్యాభ్యాసానికి ప్రోత్సహించిరి. పండితులు మరియు సామాన్య ప్రజల భాషగావున్న ప్రాకృత భాషలో సాహిత్యం అభివృద్ధి చెందెను. హలుడు రచించిన గాదాసప్తశతి దీనికి మంచి ఉదాహరణ.

వీరికాలంలో అజంతా చిత్రకళ, అమరావతి చిత్రకళ ప్రారంభమయింది. రాజ భవనం దేవాలయం, విహర చైత్యాలు, కోటలు నిర్మించబడ్డాయి. కార్లెలో చైత్యాలయంను బనవాసిలో శ్రీమంత వ్యాపారుడైన భూతపాలనుడు నిర్మించెను. శాతవాహన కాలంలో కన్నడనాడు అభివృద్ధితో పాటు, సాహస వంతులు, ఉత్తమ పరిపాలకులై భారత సంస్కృతికి తమ తమ సేవలను సమర్పించి అభివృద్ధి చేశారు.

@KTBS NOT TO BE REPUBLISHED

## కదంబులు (సా.శ. 325 నుండి సా.శ. 540 వరకు)

కర్నాటక రాష్ట్రంలో స్థాపించబడిన మొట్టమొదటి రాజ వంశం కదంబవంశం. వీళ్ళరాజధాని బనవాసి. ప్రస్తుతం ఉత్తర కన్నడ జిల్లాలోవున్నది. మయూర వర్మ ఈ వంశ స్థాపకుడు మరియు శ్రేష్టుడు. పల్లవరాజు శివస్కంద వర్మ వలన అవమాన పరచినప్పుడు మయూర వర్మ తన వర్ణాన్ని త్యజించి క్షత్రియ వర్ణాన్ని స్వీకరించి మాయూర వర్మ అయ్యాడు. పల్లవులను ఓడించి కదంబ రాజ్యాన్ని స్థాపించినాడు. ఇతడు కన్నడిగుల స్వాభిమానానికి ప్రతీక.

కర్ణాటక మరియు భారతీయ సంస్కృతికి కదంబుల సేవ విశిష్టమైనది. కదంబల పాలనలో దాదాపు మూడు శతాబ్దాలకాలం రాజకీయ ఐక్యతగా ఉంది. పరిపాలనలో మాండలికులు, రాజ

పురోహితులు, మంత్రులు సేనాధిపతులు ప్రముఖ పాత్ర వహించిరి. పరిపాలనా అనుకూలం కొరకు ప్రాంతీయ అధికారులను ప్రాంతాన్ని చూసుకోవడానికి నియమించారు.

భూమి శిస్తు ప్రభుత్వానికి ప్రధాన ఆదాయం. వడ్రంగి, కంసాలి, కమ్మరి, సాలె, గాణిగ , కుమ్మరి మొదలైనవారు ఉండేవారు. ముఖ్య వృత్తులు వ్యవసాయం, వ్యాపారాలకు ఎక్కువ ప్రోత్సాహంవుండేది. పితృప్రధానమైన కుటుంబం మరియు అవిభక్త కుటుంబాలకు అధిక ప్రాధాన్మతవుండేది.

> చిత్రదుర్గ జిల్లా చంద్రవళ్ళి శాసనం ప్రకారం మయూర వర్మ చంద్రవళ్ళి చెరువుగట్టు ఎత్తును పెంచాడని తెలియచున్నది.

## కదంబుల సామ్రాజ్య భూపటం




NOT TO BE REPUBLISHED @KTBS

కదంబులు వైదిక మత అనుచరులైనప్పటికి జైన, బౌద్ధ మతాలను ప్రోత్సహించారు. హానగల్, పులిగెరె మొదలగు ప్రదేశాలలో జైన దేవాలయాలను విద్వాంసులకు దాన ధర్మాలిచ్చి, కర్నాటకలో జైన సంస్కృతి వ్యాప్తికి ప్రోత్సాహించారు.



మధు కేశ్వర దేవాలయం బనవాసి

కదంబుల కాలంలో బౌద్ధమతం రెండు ముఖ్య కేంద్రాలైన అజంత మరియు బనవాసి ఉన్నత స్థితిలో వుండేవి. దేవాలయాలు పండుగలు వ ఎరియు ఉత్సవాల కేంద్రాలుగావుండేవి. ప్రాకృతి, సంస్కృతి భాషలకు ప్రోత్సాహన్నిచ్చారు. మొదట ప్రాకృతం తరువాత సంస్కృతం రాజభాష అయింది. కన్నడం సామాన్య ప్రజా భాషగావుండేది. అత్యంత పురాతనమైన హల్మిడి శాసనం 5వ శతాబ్దంలో వాడుకలోవున్న కన్నడ భాషాస్వరూపాన్ని ఎత్తి చూపుతుంది. ఇదే కన్నడలో లభించిన మొదటి లిఖిత శాసనం.

మళవళ్ళి శాసనం ప్రాకృత భాషను పరిచయం చేస్తుంది. తాళగుంద శాసనం కర్నాటకలో దొరికిన మొదటి సంస్కృత శాసనం.

కర్నాటకలో వాస్తు శిల్ప కళలకు కదంబులుపునాది వేశారు. బనవాసిలో అనేక దేవాలయాలు మరియు వసతికేంద్రాలను నిర్మించారు. వీరికాలంలో ప్రాథమిక విద్య మరియు ఉన్నత శిక్షణ అభివృద్ధి చెంది శిక్షణా కేంద్రాలుగా అగ్రహారాలు, బ్రహ్మపురులు మరియు ఘటక స్థానాలు ఆ కాలంలో స్థాపించారు. ప్రముఖ అగ్రహారాలు తాళగుంద మరియు బెళగాంలో ఉండేవి. అగ్రహారాలు గురుకులాలుగా ఉండి వసతి శాలలుగాజరపబడేవి.

## గంగరాజులు (సా.శ. 350 నుండి సా.శ. 1004 వరకు)

గంగ రాజుల వంశం ఉన్నతికి, పతనానికి కర్నాటక చరిత్ర యొక్క ఆధిభాగంలో ఒక ముఖ్య అధ్యాయనం అయింది. గంగ వంశస్థాపకులు, తమను ఇక్ష్వాకు వంశానికి చెందిన వారని చెప్ప కునేవారు. కువలాల, తలకాడు మరియు మాన్యపురం (ఇప్పటి మణి, నెలమంగల, బెంగళూర్ గ్రామాంతర జిల్లా) నుండి సామ్రాజ్యాన్ని స్థాపించిరి.

దడిగ నుండి ప్రారంభమైన గంగవాడి రాజ్యం దాదాపు 27మంది రాజులచే పాలించబడింది. గంగ రాజులలో అగ్ర గణ్యుడు దుర్వినీతుడు. ఇతడు గొప్ప పరాక్రమంతుడు మరియు పండితుడు. ఈయన చాలా కాలం పరిపాలన సాగించి తన రాజ్యాన్ని బల పరుచు కొనడానికి పున్నాట ప్రాంతాన్ని ఆక్రమించాడు. ఇతడు నీటిపారుదల సౌకర్యంకోసం అనేక చెరువులను కట్టించినట్లు నల్లాళ తామ్ర పత్రాలు వలన తెలుస్తుంది. ఇతడు సాహిత్య ప్రేమికుడే కాకుండా స్వయంగా కన్నడ, సంస్కృత భాషలలో రచనలు చేసి సాహిత్యాన్ని ప్రోత్సహించాడు. గుణాఢ్యుని 'వడ్డకథ' గ్రంథాన్ని ప్రాకృతం నుంచి సంస్కృతానికి అనువదించాడు.

### గంగరాజుల సేవలు

రాజుకు సలహాలివ్వడానికి మంత్రి మండలి వుండేది. మంత్రులు వివిధ పాలనా శాఖల

©KTBS NOT TO BE REPUBLISHED

పర్యవేక్షణ చేసేవారు. గ్రామ పరిపాలనా వ్యవస్థ బాగావుండేది. గ్రామ సభ భూశిస్తు, న్యాయం, పారిశుద్ధం, రక్షణలను నిర్వహించేది. వ్యవసాయం ప్రధాన వృత్తి. నేతనేయడం, కమ్మరి పనులు మొదలగు వృత్తులుండేవి. ఇతర దేశాలతో వ్యాపార సంబందాన్ని పొందివుండేవారు.

గంగ రాజుల కాలంలో సమాజంలో అనేక తెగలుగా, జాతులుగా విభజించబడినప్పటికీ పరస్పర సంబంధాన్ని పొందివుండేవారు. పితృప్రదాన అవిభక్త కుటుంబ పద్ధతి సామాన్యంగా ఉండేది. సమాజంలో నిజాయితీ, ప్రభు భక్తి, శౌర్యం మరియు సహనం అను సామాజిక ప్రాథమిక విలువలు ప్రజలను ప్రభావితం చేశాయి.

మఠం, ఘటికా స్థాన, బ్రహ్మపురి, అగ్రహారాలు మరియు చైత్యాలయాలు విద్యా కేంద్రాలుగావుండేవి. తలకాడు, శ్రావణ బెళగోళ, బంకాపురం, మరియు పేరూరులు జ్ఞానార్జన కేంద్రాలుగా పేర్కొనడమైనది.

గంగరాజులు జైన మతాన్ని ఆచరించినందున జైన మతం అభివృద్ధి చెందినది. పూజ్యపాద, వజ్రనంది, అజిత సేన మొదలగు వారి వల్ల ఈ మతం పేరు గడించింది మరియు శ్రవణ బెళగోళలో 58 అడుగుల ఏక శిల గోమటేశ్వర విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేసి అత్యంత ప్రసిద్ధ కేంద్రంగా ఏర్పాటు చేసారు. 12 సంవత్సరాలకోసారి గోమటేశ్వరునికి మహమస్తాభిషేకం జరుగుతుంది. ఇది మీరు గమనిస్తున్నారు కదా?

**బాహుబలి – గోమటేశ్వరుడు**



శ్రావణ బెళగోళలోని గోమటేశ్వరుని విగ్రహం

శ్రావణ బెళగొళలోని గోమటేశ్వర విగ్రహం (బాహుబలి) పరిత్యాగ విరక్తి జీవితానికి చిహ్నం. నాల్గవ రాచమల్లుని మంత్రి చావుండరాముడు దీనిని నిర్మించాడు. 100 మంది సోదరులలో భరుతుడు పెద్దవాడు. బాహుబలి చిన్నవాడు. భరుతుడు పట్టాభిషేకం తరువాత ఒక చక్ర రత్నం దొరికింది. అన్ని రాజ్యాలను జయించి ఏక చక్రాదిపతి అయ్యాడు. ఇంతకు ముందే భరతుని సోదరులు ఆధిపత్యాన్ని అంగీకరించారు. అయితే బాహుబలి యుద్దానికి సిద్ధమయ్యారు. దృష్టి యుద్ధం, జలయుద్ధం, మల్లయుద్ధంలో భరతుడు ఓడిపోయాడు. మల్ల యుద్ధం చివరిలో భరతున్ని చక్రంవలె తిప్పి మరికొద్దిసేపటిలో విసిరేద్దాం అనే సమయంలో బాహుబలి మనస్సుకి విరక్తి కలిగింది. అన్నను కిందికి దింపి నమస్కారం చేసి నిర్వాణానికి పోయి, నిలబడే తపస్సు చేశాడు. అయినా మోక్షం కలుగనందున జ్యోతిష్యులు బాహుబలి తన అన్న సామ్రాజ్యంలో నిలబడి తపస్సు చేయడం వలన అతనికి నిర్యాణం కాదని తెలిపారు. అప్పుడు భరతుడే వచ్చి సామ్రాజ్యమంత కూడా బాహుబలిదని, దానిని పాలించువాడు నేనని తెలిపినప్పుడు మోక్షంలభిస్తుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

గంగరాజులు కళ, వాస్తు శిల్ప కళలను ప్రోత్సాహించారు. సుందరమైన దేవాలయాలను, చైత్యాలను కట్టించారు. మణ్ణెలోని కపిలేశ్వర దేవాలయం, తలకాడులోని పాతాళేశ్వర, మరుళేశ్వర, కోలారులోని కోలారమ్మ, బేగూరులోని నాగేశ్వర, శ్రవణ బెళగోళ గోమటేశ్వర మొదలగునవి గంగరాజుల సేవలు. గంగ రాజుల విశిష్ట సేవ అంటే ఎత్తైన మాన స్తంభాలు, బ్రహ్మమాన స్తంభాలు.



**తలకాడులోని పాతాళేశ్వర దేవాలయం**

© KTBS NOT TO BE REPUBLISHED

సాహిత్యాభిమానులైన గంగరాజులు సంస్కృతం, ప్రాకృతం మరియు కన్నడ భాషలను ప్రోత్సహించారు. అనేక గ్రంథాలు రచింప బడ్డాయి. ఇమ్మడి మాదవుడు 'దత్తక సూత్ర వృత్తి' అనే గ్రంథానికి వ్యాఖ్యానాన్ని రాశాడు. దుర్వినీతుడు 'శబ్దావతారం' అనే సంస్కృత గ్రంథాన్ని రచించాడు. గుణాఢ్యుడుని 'వడ్డకథ' అనేకావ్యాన్ని సంస్కృతానికి అనువాదం చేసాడు. శ్రీ పురుషుడు 'గజ శాస్త్రాన్ని' రెండవ శివ మాధవుడు 'గజాష్టకం' అనే కన్నడ గ్రంథాన్ని రచించాడు. కవి హేమ సేనుడు 'రాఘవ-పాండవీయం', వాదీబ సింహుడు 'గద్య చింతామణి' మరియు 'పాత్ర చూడామణి', నేమి చంద్రుడు ''ద్రవ్య సారసంగ్రహ'', చావుండరాయుడు ''చావుండ పురాణం'' అను గ్రంథాలను రచించి ప్రసిద్ధు లయ్యారు.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. సిముఖుడు ____________ ని రాజధానిగా చేసుకున్నాడు.

2. హాలుడు రచించిన గ్రంథం __________.

3. కన్నడంలో లభించిన మొదటి శాసనం __________

4. కదంబుల రాజధాని బనవాసి ఇప్పటి __________ జిల్లాలోవుంది.

5. గంగ రాజులలో ప్రసిద్ధ రాజు __________

6. చావుండ రాయుడు రచించిన గ్రంథం __________

**II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

7. శాతవాహనుల చివరి రాజెవరు? ఆ వంశం ఎలా పతనమైంది?

8. శాతవాహనుల శిల్పకళను గురించి రాయండి?

9. గంగరాజుల సమాజంలో ఏ ఏ ప్రాథమిక విలువల ప్రభావంవుండేది.

10. గంగ రాజుల కాలంలో గల నాలుగు గ్రంథాలను పేర్కొనండి?

**III. కార్యాచరణాలు.**

1. శాసనాలు చదివేటప్పుడు ఉపాధ్యాయులతో చర్చించండి.
2. మీకుక దగ్గరలోవున్న ఒక చారిత్రాత్మక దేవాలయాన్ని సందర్శించి వివరాలను సేకరించండి. తోటి విద్యార్థులతో పంచుకొండి.

**IV. కార్యయోజనాలు.**

1. శాసనాలు చదివే అభ్యాసాన్ని అలువాటు చేసుకోండి.
2. ఏదైన ఒక శాసనాన్ని చదివి, దాని గురించి విషయాన్ని సేకరించండి.
3. గంగరాజుల రాజధానులను సందర్శించి, వాటి గురించి వివరాలు సేకరించండి.

* * *

©KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 19

# బాదామి చాళుక్యులు మరియు కంచి పల్లవులు

T1X9M2

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- బాదామి చాళుక్యుల ప్రారంభం ప్రసిద్ధరాజు ఇమ్మడి పులికేశి కాలంలో సామ్రాజ్య విస్తరణ.
- ఆనాటి మతం, సామాజిక, సైన్యపద్ధతి, న్యాయ వ్యవస్థ.
- బాదామి చాళుక్యుల సామ్రాజ్య సరిహద్దులను భారతదేశ భూపటంలో గుర్తించడం.
- కంచి పల్లవుల సాహిత్యం, మతం, కళ, వాస్తుశిల్పం మరియు విద్యారంగాలకు చేసిన సేవలు.

## బాదామి చాళుక్యులు (సా.శ. 540 – సా.శ. 753)

@KTBS NOT TO BE REPUBLISHED

సా.శ. 6వ శతాబ్దంలో కర్నాటకలో మహపరాక్రమవంతులైన రాజులు పరిపాలించారు. వారే బాదామి చాళుక్యులు. కర్నాటకలో తన సర్వాధికారాన్ని స్థాపించి దాదాపు రెండు శతాబ్దాల కాలం నిర్విరామంగా, ఎంతో వైభవంగా రాజ్యాన్ని పరిపాలించారు. దక్షిణ భారత దేశ చరిత్రలో ప్రముఖ పాత్ర వహించిన చాళుక్య రాజ వంశం భారత దేశాన్ని పరిపాలించిన బలమైన రాజ వంశీయులలో ఒకటి.

చాళుక్యుల పరిపాలన 6వ శతాబ్దంనుండి ప్రారంభమై 8వ శతాబ్దం మధ్యభాగంలో అంతమైంది రాజ జయ సింహుడు ఈ వంశ స్థాపకుడు. ఈ రాజ వంశంలో అత్యంత బలశాలి మరియు పేరు ప్రతిష్టలు గల చక్రవర్తి ఇమ్మడి పులికేశి. ఇతడు గంగ, కదంబ, అళుప రాజులను జయించి తన చక్రాధిపత్యాన్ని విస్తరించాడు.

దక్షిణ భారత దేశంలో పల్లవుల కాలం మిక్కిలి వైభవంతో వుండేది. రాజ మహేంద్ర వర్మ పులికేశి సర్వాధికారాన్ని తిరస్కరించిన కారణంగా పులికేశి మహేంద్రవర్మను ఓడించాడు. ఉత్తర భారత దేశాన్ని పాలించు హర్షవర్ధునుని నర్మదా నదీ ఒడ్డున అడ్డగించి ఓడించి 'దక్షిణా పథేశ్వర' ''త్రిసాగరాలతో ఆవరించిన ప్రదేశాధిపతి'' అను బిరుదాంకితుడయ్యాడు.

ఇమ్మడి పులికేశి తన చక్రాధిపత్యం అన్నింటిని ఒకే కేంద్రంనుండి పాలించుటకు సాధ్యం కాలేదు. అందువలన తన తమ్ముడైన కుబ్జ విష్ణువర్ధునుని వేంగీదేశానికి, జయ సింహాన్ని గుజరాత్ ప్రాంతానికి అధికారులుగా నియమించెను. తరువాత కాలంలో ఇది వేంగీ చాళుక్యులు అనే పేరుతో సుమారు 5 శతాబ్దాల కాలం పరిపాలన చేశారు.

హ్యయాన్ త్సాంగ్ చాళుక్య రాజధానిని సందర్శించాడు. పులికేశిని మరియు చాళుక్య రాజ్యాన్ని గురించి వివరంగా వివరించాడు. రాజు న్యాయవాది మరియు కరుణామయుడుగా న ంండెను. సైన్యం క్రమ శిక్షణతో నుండెను. సైనికులు మరణానికి భయపడకుండా పోరాటం చేసే యోధులుగా యుండిరి. ప్రజలు సత్యప్రియులుగా వుండిరి. సంతోషంగా, ఆత్మాభిమానుగా, సంపన్నులుగా, గౌరవ ప్రియులుగా మరియు రాజువిధేయులుగా నుండిరి. రాజుమీద అత్యంత గౌరవం అలాగే రాజుకు కూడా ప్రజల మీద అపారమైన ప్రేమయుండెను అని రాసియున్నాడు.



చాళుక్యుల సామ్రాజ్యం చిత్రపటం

ఇమ్మడి పులికేశి ఆకాంక్షియైన చక్రవర్తి. విదేశీ రాజులతో కూడా స్నేహ సంబందాలను కలిగి వుండేవాడు. పర్షియన్ రాజైన రెండవ ఖుస్రుతో రాయభార సంబంధాలు కలిగి వుండేవారని అరబ్ చరిత్రాకారులు తెలియపరిచారు.

కొన్ని సంవత్సరాల తరువాత తన తండ్రిమైన మహేంద్ర వర్మకు సంభవించిన ఓటమికి పల్లవు రాజైన మొదట నరసింహ వర్మ చాళుక్యులపై కక్ష సాధించాడు. చాళుక్య రాజ్యాన్ని ఆక్రమించి వాతాపిని వశపరుచుకున్నాడు. చాళుక్యుల చివరి రాజు కీర్తి వర్మని కాలంలో రాష్ట్ర కూటులు ఈ సామ్రాజ్యాన్ని ఆక్రమించిరి.

**చాళుక్యుల సేవలు**

కన్నడ నాడు, భాష సంస్కృతులను అభివృద్ధి చెంది పోషించి, రక్షించి, మతం, సాహిత్యం, వాస్తు శిల్పకళలకు ఎనలేని సేవ చేసారు. వారి సైన్యాన్ని 'కర్నాట బల' అని పిలువబడేది. కర్నాటక చరిత్రలో బాదామి చాళుక్యుల పరిపాలన అత్యంత శ్రేష్టమైనది మరియు వైభవోపేతం అయిన ఒక యుగం. ఈ యుగంలో సైనిక రంగంతో పాటు కళ, సాహిత్య రంగాలు కూడా అభివృద్ధి చెందాయి.

సుమారు 200 సంవత్సరాల కాలం పరిపాలన చేశారు. రాజు ఉత్సాహంగా పరిపాలనలో పాల్గోను చుండెవాడు. రాజ్యాన్ని విషయ (జిల్లా) అని విభజించి విషయాధిపతి చూసుకొనేవాడు. గ్రామం పాలనా భాగంలో మిక్కిలి చిన్నది. గ్రామ ముఖ్యులు లెక్క పత్రాల తీరును చూసుకొనేవారు.

@KTBS NOT TO BE REPUBLISHED

చాళుక్యులు శైవ, వైష్ణవ, జైన మొదలగు అన్ని రకాల సంప్రదాయాలను ప్రోత్సహించారు. జైన దేవాలయాల నిర్మాణంకు వీరు పోత్సాహించిరి. బౌద్ధమత విహారాలు కూడా ప్రోత్సహించబడ్డాయి.

బాదామి చాళుక్యులు సాహిత్యానికి ప్రోత్సాహనిచ్చారు. కన్నడ మరియు సంస్కృత భాషలు భాగా అభివృద్ధి చెందాయి. కన్నడ భాషా వారి రాష్ట్ర భాషగావుండేది. ఈ కాలం నాటి కావ్యంలో త్రిపది శైలి అభివృద్ధి చెందింది. కన్నడంలో రచనలు లేకున్నప్పటకి అనేక శిలాశాసనాలు కన్నడ లిపిలో రాయబడ్డాయి. బాదామిలోని కప్ప అరభట్టుని శాసనం నందు ఒక పద్యం త్రిపది శైలిలో కనిపించింది.

కప్ప ఆరభట్టుని శాసనంలోని త్రిపది పద్యం



సాధుంగె – సాధు
మాధూర్యంగె మాధుర్యం
బాధిప్ప – కలిగె
కలియుగ విపరీతన్
మాదరినీతన్ పెరనల్ల ॥

మంచి వారికి మంచివాడు. మంచిగుణాలు ఉన్నవారికి మంచిగా వర్తించును. కష్టాలు కలిగించు దుష్టలకు దుష్టుడై కనిపించును ఇతడు అసమాన్యుడైన మాధువుడే అగును.

ఈ కాలంలో సంస్కృత పండితులు ఎవరనగా రవి కీర్తి, విజ్ఞాక మరియు అకళంక. ఇమ్మడి పులికేశి కోడలు విజ్జిక అను కవయిత్రి రాసిన 'కౌముదీ మహోత్సవం' శివభట్టారుకుని 'హర పార్వతీయం' ముఖమైన సంస్కృత నాటకాలు.

@KTBS
NOT TO BE REPUBLISHED



విరూపాక్ష దేవాలయం – పట్టద కల్లు

బాదామి చాళుక్యులు గొప్ప కట్టడ నిర్మాత మరియు కళా ప్రేమికలు. బాదామి, ఐహొళె, పట్టద కల్లులో అందమైన అత్యున్నతమైన దేవాలయాన్ని నిర్మించారు. వీరు 'చాళుక్య శైలి' లేదా 'వేసర శైలి' అను విశిష్ట శిల్ప కళా శైలిని భారతీయుల వాస్తు శిల్పంలో ప్రారంబించారు. బాదామిలో నుండు శిలయుందు చెక్కిన గుహాంతర దేవాలయాన్ని నిర్మించారు. వీరు కళాకారులకు శిల్ప కళాకారులకు ప్రోత్సాహన్నిచ్చారు.

చాళుక్య శైలిలోని అత్యుత్తమ దేవాలయాలు ఐహొళె మరియు పట్టదకల్లులో గలవు. దేవాలయ నిర్మాణ శైలి వాస్తుశిల్పం ఊయాలలో ఐహొళె కూడ ఒకటైంది.

దేవాలయ వాస్తు శిల్పం వికాసంలోని ప్రయోగాలను ఇచ్చట మనం చూడవచ్చు. ఈ శైలి పట్టదకల్లులో సంపూర్ణంగా వికాసం పొందినది. అదేవిధంగా అక్కడిలోకేశ్వర (విరుపాక్ష), త్రైలోకేశ్వర (మల్లికార్జున) మొదలగు ప్రసిద్ధ దేవాలయాల్ని చూడవచ్చు. బాదామి గుహలలో గల విష్ణు, వరహ, హరిహర అర్ధనారీశ్వరుల ఎత్తైన విగ్రహాలు చాళుక్యుల కళానైపుణ్య సాధనకు అత్యుత్తమ గుర్తులు. చిత్ర కళకు మంచి ప్రోత్సాహం ఇచ్చారు. వీరికాలం నాటి అజంతా శిల్ప చిత్రకళ ప్రపంచంలోనే పేరు పొందాయి.

## కంచి పల్లవులు (350 – 895)

పల్లవులు తమిళనాడులో మొట్టమొదటి రాజులు. దక్షిణ భారత దేశాన్ని పాలించిన ప్రఖ్యాత రాజ వంశాలలో వీరికి ప్రత్యేక స్థానం ఉంది. సా.శ. 4వ శతాబ్దం నుండి సా.శ. 9వ శతాబ్దం వరకు పరిపాలించారు. మొదటి వీరు శాతవాహనుల అధికారులై ఉండేవారు. శాతవాహనుల సామ్రాజ్యం పతన మైనప్పుడు పల్లవులు తమకు తామే ప్రాంతీయ రాజులుగా ప్రకటించుకున్నారు.

శివస్కంద వర్మ పల్లవుల మొదటి రాజు. పల్లవులు, కదంబుల మధ్య నిరంతరం వైర్యం వుండేది. తర్వాత చాళుక్య వంశం ఇమ్మడి పులికేశి పల్లవుల మహేంద్ర వర్మను ఓడించాడు. తరువాత వచ్చిన మొదటి నరసింహ వర్మ పల్లవ రాజులలో ప్రసిద్ధుడు. పరాక్రమ వంతుడు. తనకు చాళుక్యుల పై గల పగను తీర్చుకొని ఇమ్మడి పులికేశిని ఓడించాడు. దీనివలన ఇతడు 'మహమల్ల' 'వాతాపి కొండ' అను బిరుదులను పొందాడు. ఇతని పరిపాలనా కాలంలో హ్యుయాన్ త్యాంగ్ కాంచీపురాన్ని సందర్శించాడు. కంచి సమీపంలో సముద్రతీరాన నరసింహవర్మ ఒక నగరాన్ని నిర్మించి దానికి మహబలిపురం అని పేరు పెట్టాడు. అనేక ఏక శిల దేవాలయాలు ఇతని వలన నిర్మింపబడ్డాయి. అపరాజిత పల్లవుని పరిపాలనా కాలంలో పల్లవుల సామ్రాజ్యం చోళుల రాజైన ఆదిత్యునిచే అంతమొందింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

తమిళనాడులో పరిపాలను సుస్థిరత చేశారు. సాహిత్యం, మతం, కళ, వాస్తు శిల్పం చిత్రలేఖనం మరియు విద్య మొదలగు వాటిని ప్రోత్సాహించారు. వాతాపిలో చాళుక్యులు, కంచిలో పల్లవులు పాలించు కాలమే దక్షిణాన వీరయుగం. వీరి రాజ్యం దృడంగా, క్రమపద్ధతిగా ఉండి, మంత్రి మరియు ప్రాంతీయ అధికారులు ఉండేవారు. రాజ్యాన్ని మండలం, నాడు, గ్రామాలుగా విభజించారు. గ్రామ సభ గ్రామ సమస్యలను పరిష్కరించేది. గ్రామ భోజక అనే ఉద్యోగి సహాయంతో గ్రామ వ్యవహారాలను నిర్వహించేవి.

పల్లవులు సంస్కృతం మరియు తమిళ భాషలు రెండింటికి ప్రొతాహన్నిచ్చారు. కంచి సంస్కృత సాహిత్య కేంద్రగా ప్రసిద్ధి చెందింది. పల్లవుల ఆస్థానంలో ఉన్న కవులు భారవి (కిరాతార్జునీయం), దండి (దశకుమారచరిత్రం), రాజమహేంద్రవర్మ స్వతః 'మత్తవిలాసప్రహసనం' అనే సామాజిక నాటకాన్ని, 'భగవదుజ్జుకం' అనే గ్రంథాన్ని రచించాడు. పల్లవులు అన్నిమతాలను ప్రోత్సహించారు. మొదట పల్లవ రాజులు బౌద్ధ మతాభిమానులు. నలందా విశ్వవిద్యాలయ మహవిద్యాంసుడు ధర్మపాలుడు కంచిలో జన్మించాడు. మహేంద్ర వర్మ జైన మతాభిమాని అయినందున రాజ్యంలో అనేక జైనులుండేవారు.

*7వ శతాబ్ధంలో శైవ, వైష్ణవ భక్తి ఉద్యమాలు ఆరంభమయ్యాయి. నాయనార్లు 63మంది ప్రముఖులు శైవ మతాన్ని ప్రచారం చేసారు. 12మంది ఆళ్వార్లు వైష్ణవ మతాన్ని ప్రచారం చేసారు.*

© KTBS NOT TO BE REPUBLISHED

ఈ యుగంలో భక్తి ఉధ్యమాలు ఉదయించాయి. ఇది వైధిక మతం పునరుజ్జీవనానికి సహయపడింది. తమిళంలో శ్లోకాలు రచించబడ్డాయి. ఇదియే తమిళ సాహిత్యం నిధి అయ్యింది.



**మహాబలిపురంలోని పంచరథాలు**

పల్లవులు కళ మరియు వాస్తు శిల్పం ప్రేమికులుండేవారు. వీరు తమ రాజ్యంలో అనేక దేవాలయాలను నిర్మించారు. ఈ దేవాలయాలలో అత్యుత్తమ కళానైపుణ్యాన్ని చూడవచ్చు. పల్లవులు వాస్తుశిల్పాన్ని రాతిని తొలచి చేసిన దేవాలయాలు మరియు రాతిమీద చెక్కిన శిల్పాల దేవాలయాలు అని విభజించవచ్చు.

మహాబలిపురంలో రాతిని తొలిచి చేసిన అనేక దేవాలయాలను చూడవచ్చును. ఏక శిలలో అద్భుత విగ్రహాల్ని చెక్కారు. ఇవి మహాభారతం, భాగవత కథలను పొందివున్నాయి. ఇచట పంచరథాలు సుప్రసిద్ధ ఏకశిలా దేవాలయాలు. 'అర్జునుని తపస్సు' అనేరాతిలో చెక్కిన దృశ్యం అత్యుత్తమ కళాకృతి.

కంచిలోని కైలాసనాథ, ఏకాంబరనాథ, వైకుంఠ పెరమాళ్ళ దేవాలయాలు, మహాబలిపురం సముద్రతీర దేవాలయాలు ప్రాచీన భారతదేశ వాస్తు శిల్పానికి అత్యుత్తమ నిదర్శనాలయ్యాయి.

దేవాలయాలు మతపరమైన, కళానైపుణ్య కార్యకలాపాలకు కేంద్రాలయ్యాయి. దేవాలయ ప్రాంగణంలో సాయంకాలం గ్రామప్రజలు కలిసి అనేక విషయాల గురించి చర్చను నిర్వహించేవారు. విరామ సమయాల్లో ప్రజలు ఇక్కడ సభలు ఏర్పాటు చేసేవారు. పురాణపఠనం, లేదా నీతి, భక్తిగీతాలను పాడి ఆనందించేవారు. ఇలా దేవాలయాలు సామాజిక, విద్యాకేంద్రాలయ్యాయి.

పల్లవులు మంచి నౌకా బలాన్ని కలిగి ఉండేవారు. వర్తకులు మలయ, ఇండోనేషియా, ఇతర ఆగ్నేయ ఆసియా దేశాలతో భారతీయ వ్యాపార సంబంధాలను కలిగి ఉండేవారు. భారతీయ భాష, మత సంప్రదాయం, సంస్కృతులు ఆయాదేశాలలో ప్రభావం వుండటాన్ని గమనించవచ్చు.

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఇమ్మడి పులకేశిని ఓడించిన పల్లవుల రాజు __________
2. 'కర్నాటక' అను పేరు పెట్టినవారు __________
3. 'హరపార్వతీయం' అను సంస్కృత నాటకం రచయిత __________
4. 'వాతాపికొండ' అను బిరుదు పొందిన పల్లవరాజు __________
5. 'అర్జునుని తపస్సు' అను కళాకృతి __________ వద్ద కలదు

**II. కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

6. రెండవ పులకేశి సామ్రాజ్యాన్ని ఏ విధంగా విస్తరించాడు?
7. బాదామి చాళుక్యుల పరిపాలనా వ్యవస్థను గూర్చి తెలపండి.

©KTBS NOT TO BE REPUBLISHED

8. బాదామి చాళుక్యులు సాహిత్య ప్రేమికులు అనుటను ఉదాహరణలతో వివరించండి?

9. సంస్కృతం, తమిళ భాషలను పల్లవులు ఏ విధంగా ప్రోత్సాహించారు?

10. కళలు మరియు వాస్తుశిల్పానికి పల్లవులు సేవలను వివరించండి.

**III. కార్యాచరణాలు.**

1. కన్నడ భాషకు బాదామి చాళుక్యుల సేవను గుంపులలో చర్చించండి.

2. త్రిపదిని గురించి కన్నడ భాషా ఉపాధ్యాయులు మరియు కన్నడ పుస్తకాల ద్వారా ఎక్కువ సమాచారాన్ని సేకరించండి.

3. కాంచిపురం, మహాబలిపురం, ఈ ప్రదేశాలకు ఒక విద్యా విహారయాత్ర ఏర్పాటు చేయండి.

**IV. కార్యయోజనాలు.**

1. ఏదేని ఒక ప్రాంతీయ చారిత్రక ప్రదేశానికివెళ్ళి విషయాన్ని సేకరించండి.

2. బాదామి, ఐహొళె మరియు పట్టద కల్లులోగల ప్రముఖ దేవాలయాల చిత్రాలను గీచి, ఒక ఆల్బం తయారు చేయండి.

* * *

©KTBS
NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 20

# మాన్యఖేట రాష్ట్రకూటులు మరియు కళ్యాణ చాళుక్యులు

P7Z8F3

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- రాష్ట్రకూట వంశ స్థాపకుడు, దంతిదుర్గ, ప్రసిద్ధ రాజు అమోఘ వర్షుని సాధనలు తెలుసుకోవడం.
- ఆనాటి పరిపాలన, సాహిత్యం, వాస్తుశిల్పం మొదలగు రంగాలకు రాష్ట్రకూటులు చేసిన సేవలు గురించి తెలుసుకోవడం.
- కల్యాణ చాళుక్యుల అభివృద్ధి, పరిపాలన, సాహిత్యరంగానికి చేసిన సేవలు గురించి తెలుసుకోవడం.
- రాష్ట్రకూటల కాలం నాటి సామ్రాజ్య విస్తరణాన్ని భారతదేశం పటంలో గుర్తించడం.

## రాష్ట్రకూటులు (753 – 973)

రాష్ట్రకూటులు కన్నడిగులు. మొదట వీరు చాళుక్యుల సామంతరాజులు. అనంతరం స్వతంత్రులై దక్షిణ భారత దేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించి పేరుగడించారు. కన్నడ దేశ చరిత్రలో రాష్ట్రకూటుల యుగం ఒక గొప్ప యుగమైంది. కర్నాటక సామ్రాజ్య వైభవాన్ని తెచ్చిన కీర్తి ప్రతిష్టలు వీరికే చెల్లుతుంది. రాష్ట్రకూటుల సామ్రాజ్యం ఉత్తరాన నర్మదా నది నుంచి దక్షిణాన కావేరి నది దాకా విస్తరించింది. ఎల్లోరాలోని కైలాసనాథ దేవాలయం, కన్నడ మొదటి గ్రంథం కవిరాజమార్గం మొదలైనవన్ని వీరికి కీర్తిని తెచ్చాయి.

దంతిదుర్గుని నుంచి ప్రారంభమైన సామ్రాజ్యం కృష్ణ, రెండవగోవింద, ధ్రువ మూడవగోవింద, అమోఘవర్ష మొదలగు వారివల్ల ముందుకు సాగి ఉన్నత దశకు చేరింది. ప్రారంభంలో అమోఘవర్షుని పాలన అనేక ఒడిదుడుకులతో కూడి ఉండేది. అయితే యుద్ధాలు అంటే ఇష్టంలేని ఇతడు ప్రశాంత వాతావరణాన్ని కోరుకున్నాడు. గంగరాజులు, పల్లవులతో వైవాహిక సంబంధాలవల్ల వైరత్వాన్ని నివారించాడు. శాంత స్వభావుడైనందున ఉత్తర దేశంలోని కొన్ని సామ్రాజ్యాలను పోగట్టుకున్నాడు. పశ్చిమసముద్ర తీరాన గల ఓడరేవులు ప్రముఖ వాణిజ్య కేంద్రాలైనందున పర్షియా, అరేబియా దేశాలతో వ్యాపార సంబంధాలను కలిగి అపార సంపదను పొందాడు. అనేక యాత్రికులు, వర్తకులు, ఈ సందర్భంలో సామ్రాజ్యాన్ని చక్రవర్తులను సందర్శించారు. వారిలో ముఖ్యుడు అరబ్ యాత్రికుడు సులైమాన్. ఇతడు అమోఘవర్షుని గురించి 'ప్రపంచంలో నాలుగు చక్రవర్తులలో ఒకడై ఉండెను' అని అన్నాడు.

అమోఘవర్షుడు శూరుడు మరియు పరాక్రమవంతుడు, శాంతిప్రియుడు. అన్ని మతాలకు ప్రోత్సాహానిచ్చాడు. ఇతని తరువాత వచ్చిన రెండవకృష్ణ, మూడవ ఇంద్ర, మూడవ కృష్ణలు పరిపాలన చేశారు. రెండవకర్కుని కాలంలో పరిపాలన బలిహీనత వలన సామంతరాజైన కళ్యాణ చాళుక్యవంశానికి చెందిన రెండవ తైలవుడి సామ్రాజ్యం ప్రారంభంకు దారి తీసి రాష్ట్రకూటల సామ్రాజ్యం పతనమయింది.

© KTBS NOT TO BE REPUBLISHED

## రాష్ట్రకూటుల సేవలు



రాష్ట్రకూటుల సామ్రాజ్య భూపటం

రాష్ట్రకూటుల పరిపాలన రాజరిక వంశ సారం పర్యంగా కొనసాగింది. పరిపాలనలో రాజుకు సహాయ పడేందుకు ఒకమంత్రి మండలి ఉండేది. మంత్రి మండలిలో విదేశి వ్యవహారాలను చూసుకోవడానికి మహాసంధి విగ్రిహి అనే విదేశాంగ మంత్రి వుండేవాడు. పరిపాలనా సౌకర్యంకోసం సామ్రాజ్యాన్ని (మండలం) విషయ, నాడు గ్రామాలుగా విభజించారు.

గ్రామాధికారిని గ్రామపతి లేదా ప్రభుగావుండ అని పేర్కొన్నారు. గ్రామ సైన్యానికి ఇతడే ముఖ్యుడు, గ్రామ లెక్కాధికారి ఇతని సహాయకుడు. గ్రామసభలుండేవి, నాడలలో నాడుగావుండ అనే అధికారి ఉండేవాడు. ఇదే విధంగా విషయానికి విషయపతి, మరియు రాష్ట్రాల పై అధికారులు వుండేవారు. విషయపతి మరియు రాష్ట్రపతి జిల్లా లేదా విషయానికి మరియు రాష్ట్రానికి అధికారులుగా ఉండేవారు.

భూమిశిస్తు, వ్యాపారపన్ను, సరుకుపై సుంకుం, ఇల్లు, దుకాణం లపై సుంకం నదిని దాటించు వృత్తులపైన పన్ను మొదలగునవి రాజ్యానికి ప్రముఖ ఆధాయం. విదేశివ్యాపారంవల్ల రాజ్యానికి అపారమైన ధనం, పన్నుల ద్వారావచ్చేది.


నాడోజ పంపకవి

రాష్ట్రకూటుల కాలంలో రాజులు కన్నడ, సంస్కృతం, భాషల రెండింటికి ప్రోత్సాహాన్నిచ్చారు. సంస్కృతంలో మంచి గ్రంథాలు వెలువడ్డాయి. త్రివిక్రముడు 'నళచంపు' అనే సంస్కృత భాషలో ప్రథమంగా చంపూకావాన్ని రాసాడు. హలాయుదుడు 'కవిరహస్యం'ను రచించాడు. జిన సేన, గణితశాస్త్ర మహావీరాచార్య, వ్యాకరణ శాస్త్ర జ్ఞానమైన శకటాయనుడు, గుణ భద్రుడు, వీరసేనుడు మొదలైన వారు అమోఘవర్షుని ఆస్థానంలో ఉండేవారు. ఆది కవి పంప 'ఆదిపురాణం', 'విక్రమార్జున విజయం లను' కన్నడంలో రచించాడు, ఉభయకవి చక్రవర్తి పొన్న 'శాంతిపురాణం'ను రచించాడు. అమోఘ వర్షని ఆస్థానంలో నుండు శ్రీవిజయుడు కవిరాజ మార్గంను రచించాడు. ఇది కన్నడంలో ప్రఖ్యాతగాంచిన కావ్యం అయింది. దీని ద్వారా కన్నడ సాహిత్యం ప్రాచీన కాలంనుండి అభివృద్ధి చెందినదని గమనించవచ్చు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆదికవి పంప పేరుతో ఉన్న హంపి కన్నడ విశ్వవిద్యాలయం 'నాడోజ' అను బహుమతిని కర్నాటకలో ఉత్తమ సాధనకు అందజేస్తూ ఉన్నారు.

రాష్ట్రకూటుల కాలంనాటి మరొక గొప్ప గద్య గ్రంథం 'వడ్డారాధన'. శివకొట్టాచార్య దీని రచయిత. ఇది జైన మత కథల సంగ్రహం, ఇచ్చట కన్నడ దేశీయ పదాల ఉపయోగానికి ప్రాదాన్యతమివ్వడమైంది. సన్నివేశం, రచన, పాత్రసృష్టి, సంభాషణలతో జీవం పోసుకుంది, పంప పూర్వయుగం ఉత్తమ గ్రంథమై కన్నడ సాహిత్య చరిత్రలో చిరకాలంగా నిలిచియుండు కావ్యం అయ్యింది.

మఠాలు, అగ్రహారాలు, అప్పటి విద్యాకేంద్రాలుగా విరాజిల్లాయి. సంస్కృతం, వేదపఠనం, జ్యోతిష్య శాస్త్రం, తర్కశాస్త్రం, పురాణ పఠనం శిక్షణ ఇచ్చేవారు విజయపుర జిల్లా ఇండి తాలూకాలోని సాలోటగి వీరికాలంలో ప్రధాన విద్యాకేంద్రాలలో ఒకటిగావుండేది.

రాష్ట్రకూట రాజులు శివ, విష్ణు ఆరాధికులుగా ఉండేవారు. జైన మతం రాజాశ్రయాన్ని పొంది ప్రబల మతమై ఉండేది. అయినను అన్ని మతాలను ప్రోత్సహించారు. అనేక శివ, విష్ణు దేవాలయాలను నిర్మించారు.



కైలాసనాథ దేవాలయం – ఎల్లోర

@KTBS NOT TO BE REPUBLISHED

రాష్ట్రకూట రాజులు కళాపోషకులు. ఎల్లోరా, ఎలిఫెంటాలలో రాతిని తొలచి చేసిన దేవాలయాలు భారతీయుల శిల్పకళకు వీరు ఇచ్చిన గొప్ప కానుకలు. మొదటి కృష్ణుడు కట్టించిన ఎల్లోరా కైలాసనాథ మందిరం ఏకశిలతో నిర్మించిన అద్భుత నిర్మాణం. ఇది 100 అడుగుల ఎత్తు, 276 అడుగుల పొడవు, 154 అడుగుల వెడల్పు కలిగివుండి పెద్దరాతిని తొలచి నిర్మించారు. అక్కడే ప్రసిద్ధమైన దశావతార గుహాలయం ఉంది. ముంబాయి దగ్గర ఎలిఫెంటా గుహల్లోని శిల్పకళ రాష్ట్ర కూటుల కాలంనటి శిల్పకళా ప్రతిభకు తార్కాణం. అర్ధనారీశ్వరుడు, మహేశ మూర్తి (త్రిముఖ) విగ్రహాలను చాలా అందంగా చెక్కారు. రాయచురు జిల్లా శిరివారలో వీరి కాలంనాటి దేవాలయాలున్నాయి. పట్టద కల్లులో సుందరమైన జైన దేవాలయం ఉంది.

## కల్యాణ చాళుక్యులు (973 –1189)

కళ్యాణ చాళుక్యుల కాలం భారతదేశ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని పొందింది. వీరు సాహిత్యాన్ని, కళలను విద్యకు విశేషంగా పోషించారు. వీరి కాలంలో కన్నడ సంస్కృత భాషల అభివృద్ధికి ప్రోత్సాహానిచ్చి, అవకాశాల్ని కల్పించారు. ప్రసిద్ధ కన్నడ కవులు దుర్గసింహ, రన్న. నాగచంద్ర మొదలగు వారికి ఆశ్రయాన్ని కల్పించారు. వీరి కాలంలో వచన సాహిత్యం వెలుగులోనికి వచ్చింది, కల్యాణమనే కొత్త నగరాన్ని కట్టి రాజధానిగా చేసిన కీర్తి మొదటి సోమేశ్వరునకు చెందుతుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

రాష్ట్ర కూటుల కాలంలో సామంత రాజుగా ఉండిన రెండవ తైలపుడు రాష్ట్రకూట రాజైన రెండవ కర్కుని ఓడించి మాన్య ఖేటాన్ని వశపరుచుకుని కల్యాణ చాళుక్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. దాదాపు 24 సంవత్సరాల కాలం పరిపాలన చేశాడు. ఈ వంశం ప్రముఖ రాజులలో మొదటి సోమేశ్వరుడు అగ్రగణ్యుడు. కల్యాణం అను కొత్త నగరాన్ని కట్టించి రాజధానిగా చేసుకున్నారు. ఇదియే బీదర్ జిల్లాలోని బసవ కల్యాణం. ఇతను అనేక యుద్ధాలు చేసినప్పటికి తన సామ్రాజ్య విస్తరణను తగ్గకుండా కాపాడుకున్నాడు. చోళుల రాజాధిరాజును 'కొప్పం' దగ్గర ఓడించాడు.

1076లో మొదటి సోమేశ్వరుని కుమారుడుగు ఆరవ విక్రమాదిత్యుడు గొప్పరాజు. పరాక్రమవీరుడు, మంచి పరిపాలన దక్షుడు ఇతడు. సా.శ.1076నందు చాళుక్య విక్రమ శకాన్ని ప్రారంబించాడు. ఇతడు హొయసళుల విష్ణువర్ధనుని తిరుగుబాటును అణచి వేశాడు. శ్రీలంకా రాజైన విజయబాహుతో మంచి సంబంధాన్ని కల్గివుండేవాడు.

ఇతని కాలంలో ఉన్ని విజ్ఞానేశ్వరుడు (మితాక్షరి గ్రంథ రచయిత) ఈ భూమిపైన కళ్యాణం అంతటి నగరం క్రితం ఉండలేదు. భవిష్యత్తులో ఉండదు. విక్రమాదిత్యుడు వంటి రాజును కనలేదు, వినలేదు అని చెప్పాడు.

6వ విక్రమాదిత్యుడు మరియు మూడవ సోమేశ్వరుని తరువాత వచ్చిన రాజుల కాలంలో, అందులోనూనాల్గవసోమేశ్వరునికాలంలో రాజ్యంక్షీణించింది.కలచూరిబిజ్జలుడుకళ్యాణనగరాన్ని వశపరుచుకుని స్వతంత్రంగా పరిపాలించసాగాడు. ఈ కాలంలోనే వెలుగులోనికి వచ్చి సామాజిక, ధార్మిక విప్లవాన్ని కలుగజేసినవారు శ్రీ జగజ్యోతి బసవేశ్వరుడు. ఈ విప్లవం వలన బసవాది శివశరణర విలువలు సామాన్య ప్రజలకు చేరునట్లు అయ్యింది.

బసవేశ్వరుడు మృదు మదురమైన ఉపదేశం, కఠినమైన విమర్శ, కఠినమైన హెచ్చరిక అను మూడు ప్రకారాలలో ఉపదేశం చేశారు. శివుని గురించి ఎనలేని భక్తితో శరణ వేడుట ఒక్కటే ముక్తికి మార్గం అని బోధించాడు. ఇది కాకా 'కాయవే కైలాసం' **(పనేదైవం)** అని చాటి చెప్పాడు. అనుభవ మంటపాన్ని సా.శ.1162లో స్థాపించారు, ప్రజలు ప్రతినిత్యం మాట్లాడే వాడుక భాషలో, వచనాలను రచించి మనస్సులో నాటు పోయేటట్లు చేశాడు.


**విశ్వగురు బసవణ్ణ సాంస్కృతిక నాయకుడు**

సామాజిక-సాంస్కృతులకు వీరు అనన్య సేవలను గౌరవించి కర్నాటక ప్రభుత్వం 13.02.2024న విశ్వగురు బసవణ్ణగారి భావచిత్రాన్ని అనావరణం చేయుట ద్వారా వీరికి 'కర్నాటకద సాంస్కృతిక నాయక' అని ప్రకటించింది.

©KTBS NOT TO BE REPUBLISHED

**కళ్యాణ చాళుక్యుల సేవలు :**

కళ్యాణ చాళుక్యులు బాదామి చాళుక్యుల వలే ఎనలేని సేవచేశారు. రాచరికం వంశపారం పర్యమైంది. రాజ్యాన్ని ప్రాంతాలుగా (మండలాలుగా), చిన్న ప్రాంతాలుగా (చిన్నమండలాలుగా) (నాడులుగా) విభజించడమైంది. ఇవే కాక కంపణాలు (ప్రస్తుత హోబళి)వుండి గ్రామాల పరిపాలనకు సహాయపడేవి.


**నాణెములు**

భూమిశిస్తు ముఖ్య ఆదాయం. ఆదాయం ఇతర మార్గాలేవనగా పన్నులు, వృత్తిపన్ను, అమ్మకపు పన్ను, వసూలు చేశారు. 'కడిత వర్గడే' అనే అధికారి భూమి శిస్తు రికార్డులను నిర్వహించేవాడు, వ్యాపారం, పరిశ్రమల రక్షణకు వర్తక శ్రేణులు వుండేవి.

చాళుక్యుల కాలంలో సాహిత్యానికి ప్రోత్సాహం లభించేది. జైన విద్యాంసుల సహకారంతో కన్నడ సాహిత్యం అభివృద్ధి చెందింది. రన్న రచించిన 'గదాయుద్ధం' (సాహస భీమా విజయం), దుర్గ సింహుని 'పంచతంత్రం' బిల్హాణుని 'విక్రమాంకదేవ చరితం, నయసేనుని 'ధర్మామృత' మరియు విజ్ఞానేశ్వరుడు రచించిన న్యాయ శాస్త్ర గ్రంథం అయిన 'మితాక్షర' ముఖ్య మైన గ్రంథాలు. రాజు మూడవ సోమేశ్వరుడు రచించిన 'మానసోల్లాసం' అనేది సంస్కృత విజ్ఞాన సర్వస్వం. చాళుక్యుల కాలంలోని విశిష్ట సేవ వచన సాహిత్యం. బసవేశ్వరుడు, అక్కమహాదేవి, అల్లమ ప్రభు, మాచయ్య మొదలగువారు గొప్ప వచన సాహిత్య రచయితలు ఉండేవారు.

గద్యాణ, పణ, ద్రమ్మ, పోన్, సువర్ణ అను నాణేలను ముంద్రించేందుకు లక్కుండి, మరియు సూడి అనుచోట్ల టంకశాలలు స్థాపించారు.

సాహిత్యాభిమానులై చాళుక్యులు కళాకారులుగా వుండేవారు. కళాక్షేత్రంలో చేసిన సేవలు అపారం. లక్కుండి కాశీ విశ్వేశ్వరం, ఇటగిలోగల మహదేవ దేవాలయం, కురువత్తి మల్లిఖార్జున మందిరం, గదగ్‌లో త్రికోటేశ్వర మొదలైన ప్రసిద్ధ దేవాలయాలు వీరి కాలంనాటివి. ఈ వంశరాజులు వందల సంఖ్యలో దేవాలయాలను నిర్మించి కన్నడ నాడును కళలు ప్రదేశంగా పరివర్తించడంలో అమూల్యమైన సేవలందించారు.

వీరి కాలంలో సంగీత నృత్యాలు అభివృద్ధి చెందాయి, సంగీతనాట్యం కలాపాలకు కళా కారులను నియమించారు. మహారాణి చంద్రలేఖ కూడా అనేక సంగీత విద్వాంసులు, నాట్య కత్తెలకు ఆశ్రయాన్ని ఇచ్చారు. ఆనాటి సంగీతం, నృత్యం కళ, ఆభరణాలు మొదలైన విషయాలను గురించి వివరాలను 'మానసోల్లాసం', మరియు రెండవ జగదేక మల్లుని 'సంగీత చూడామణి' గ్రంథాలలో పొందుపరచారు.



కాశీ విశ్వేశ్వరుని దేవాలయం, లక్కుండి

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. రాష్ట్రకూటుల సామ్రాజ్య స్థాపకుడు ________
2. రాష్ట్రకూటుల పతనానికి కారణమైన కళ్యాణ చాలుక్యులరాజు ________
3. 'కవిరహస్యం' గ్రంథాన్ని రచించినవారు ________
4. పొన్న రచించిన ప్రసిద్ధ కావ్యం ________
5. కళ్యాణ చాళుక్యుల ప్రసిద్ధరాజు ________
6. 'సామాజిక విప్లవ హరికారుడు' అని పిలువ బడినవారు ________

**II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

7. రాష్ట్రకూటుల పాలనా వ్యవస్థ ఎలావుండేది.
8. రాష్ట్రకూటుల విద్యావ్యవస్థ గురించి రాయండి?
9. ఎల్లోరా కైలాసనాథ దేవాలయం గురించి రాయండి?
10. కళ్యాణ చాళుక్యులు సాహిత్యానికి ఏవిధమైన ప్రోత్సాహాన్నిచ్చారు?

**III. కార్యాచరణాలు.**

1. రాష్ట్రకూట కాలంనాటి దేవాలయాలను సందర్శించిన నివేదిక తయారి చేయండి.
2. కళలు మరియు వాస్తుశిల్పానికి కల్యాణ చాళుక్యులు చేసిన సేవల గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

**IV. కార్య ప్రణాళికలు.**

1. విద్యార్థులను నాలుగు గుంపులుగా చేసి ఎల్లోరా కైలాసనాథ దేవాలయం గురించి చర్చించి ఒక నివేదికను తయారు చేయండి.
2. మాన్యఖేట చిత్రాలను సంగ్రహించండి.
3. బసవేశ్వరుని జీవిత చరిత్ర గురించి ఒక వ్యాసాన్ని తయారు చేయండి.

* * *

NOT TO BE REPUBLISHED @KTBS

# అధ్యాయం – 21

# చోళులు మరియు ద్వార సముద్ర హోయ్సళులు

M7A7Y6

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- చోళుల సామ్రాజ్య విస్తరణ, వారు వివిధ రంగాలకు చేసిన సేవలు.
- హోయ్సళ సామ్రాజ్య స్థాపన, మతం, సాహిత్యం, కళ, వాస్తుశిల్ప రంగాలకు చేసిన సేవలు.

## చోళులు (సా.శ. 850 – సా.శ.1279)

చోళులు తమిళనాడులో పల్లవ సామ్రాజ్య పతానానంతరం దక్షణాన సా.శ.9వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దం వరకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలోని అనేక ప్రాంతాల మీద పట్టు సాదించి భారతీయ సంస్కృతిని విదేశాల్లో వ్యాప్తి చెందడానికి కారకులయ్యారు, వీరు అనేక అద్భుతమైన దేవాలయాలను నిర్మించారు. వీరు నిర్మించిన ఆలయాలన్నింటిలోను తంజావూరిలోని 'బృహదీశ్వరాలయం' అత్యున్నతమైంది. తమిళ సాహిత్యాన్ని పోషించి, ప్రోత్సాహానిచ్చి ప్రసిద్దులయ్యారు.

@KTBS NOT TO BE REPUBLISHED



బృహదీశ్వర దేవాలయం

చోళులు పల్లవులకు సామంతరాజులుగావుండి, తరువాత స్వతంత్రులయ్యారు. సంగం సాహిత్యం ప్రకారం కరికాళచోళుడు చోళ సామ్రాజ్య మూల స్థాపకుడు. విజాయాలయ చోళుడు రాజ్యాన్ని పునరుజ్జీవనం చేసి తంజావూరును రాజధానిగా చేసుకున్నాడు.

చోళులలో అగ్రగణ్యుడు మొదటి రాజ రాజ చోళుడు శూరుడు, శ్రేష్టయోధుడు మరియు పరిపాలనాక్షుడు చోళరాజ్య శిల్పిగా దాని పునాదిని భద్రంచేసి, తన రాజ్యాన్ని విస్తరించాడు. ఇతడు అనేకఘణవిజయాలనుసాధించి,చోళరాజ్యాన్నిమహాసామ్రాజ్యంగావిస్తరింపజేసాడుచేర,పాండ్య, గంగ, రాజులను ఓడించాడు. నావిక సైన్యాన్ని కట్టి నౌకాదళంతో శ్రీలంకను వశపరుచుకున్నాడు. మలేషియా, సింగపూర్‌లో నేటికి తమిళుల ప్రాబల్యాన్ని గమనించవచ్చు. అంతేగాక వారు రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కార్యకలాపాలలో ముందు ఉండటాన్ని మీరు గమనించవచ్చును. ఈ మూలంగా సాగరోత్తర వాణిజ్య వ్యవహారాలను ప్రారంభించి ఇప్పటికి కొన సాగుతుంది. ఇతడు నిర్మించిన తంజావూరి బృహదీశ్వర దేవాలయం అత్యంత ప్రసిద్ధమైంది. మూడవ చోళ రాజేంద్రుని కాలంలో చోళ సామ్రాజ్యం క్షీణించడం వల్ల, పాండ్యులు అధికారం చేపట్టారు.

**చోళుల సేవలు**

చోళులు ఉత్తమ పరిపాలనా దక్షులుగా పేరు తెచ్చుకున్నారు. వారు బలమైన సైన్యాన్ని ఏర్పరచుకున్న సమర్థులైన రాజులు. పరిపాలన సౌలభ్యం కోసం చోళులు రాజ్యాన్ని మండలం, కొట్టం, నాడు, కుర్రం లేదా గ్రామ సముదాయం మరియు తార–కుర్రం అని విభజించారు. ప్రతి గ్రామంలోని 'ఉర్' అను గ్రామపెద్దల సభ ఉండేది.

చోళుల పరిపాలన ముఖ్య లక్షణం ఏమనగా గ్రామ స్వపరిపాలన. ప్రతిగ్రామం స్వయం సంవృద్ధియై, స్వయంపాలనాధికారం వున్న గణరాజ్యాంగావుండేది. తార–కుర్రం ఒక పల్లె. ప్రతి కుర్రంనకు 'మహాసభ' అనే గ్రామసభ వుండేది. దీనిని 'పెరుంగిరి' అని, దాని సభ్యులను 'పెరుమక్కళ్' అని పిలిచేవారు. సభ్యులను ఎన్నికల ద్వారా ఎన్నుకొనేవారు. సంస్కృత పండితులు, ధన వంతులు మాత్రం ఈ ఎన్నికలకు అర్హులైవుండిరి.

భూ ఆదాయంలో ఆరులో ఒకవంతుగా భూమిశిస్తు వసూలు చేసేవారు. నీటి పారుదల వనరులను కల్పించారు. అనేక చెరువులను త్రవ్వించారు. బెంగళూరు సమీపం లోని బెళ్లందూరు చెరువు వీరు నిర్మించిన చెరువు. గంగైకొండ చోళపురంలో ఒక విశాల సరోవరాన్ని నిర్మించారు.

చోళులుశైవులుగావుండివీరుఅనేకశివాలయాలనుకట్టించారు.తంజావూర్‌లోనిబృహదీశ్వర మందిరం 500 అడు గుల పొడవు 250 అడుగుల వెడల్పుగల విశాలమైన ప్రాకారం కలిగివుంది. దాని శిఖరం 200 అడుగుల ఎత్తు. రాజేంద్రుడు కట్టించిన చోళేశ్వర (గంగైకొండ చోళపురం) చెన్నపట్టణం దగ్గర అప్రమేయ, బెంగుళూర్ దగ్గరగల బేగూరు చోళేశ్వర, బిన్న మంగళ ముకేశ్వర, కర్ణాటకలోని వీరి దేవాలయాలు. దేవాలయాలు ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలుగా పనిచేశాయి. వీరి కాలంలో శివ, గణపతి, విష్ణు, దుర్గా, కార్తికేయ మూర్తులు ప్రసిద్ధమైనవి.

© KTBS NOT TO BE REPUBLISHED

చోళులు విద్యను ప్రోత్సహించేందుకు అనేక అగ్రహారాలను స్థాపించారు. ఉత్తర మేరూరు అగ్రహారం దీనిలో ప్రసిద్ధమైంది. దేవాలయాలు విద్యాకేంద్రాలుగావుండేవి. ఇవి మత కార్యకలాపాలకు కేంద్రం. తమిళ సాహిత్యం సర్వతోముఖాభివృద్ధి చెందిన కాలం ఇది. కంబ రచించిన రామాయణం, సెక్కిలర్ రచించిన పెరియ పురాణం, తిరుక్కాదేవుని జీవక చింతామని మొదలైనవి ముఖ్యమైనవి.

## ద్వార సముద్ర హొయ్సళులు : (సా.శ. 984 – సా.శ. 1346)

చాళుక్యుల పతానానంతరం కర్నాటకలో స్థిరపడినవారు హొయ్సళులు. చిక్క మగళూరు జిల్లా మూడిగెరె తాలుక సొసెవూరు గ్రామందగ్గర (ఇప్పటి అంగడి) ఈ రాజవంశ మూలపురుషుడైన సళడు జైన మునియైన సుదత్త ముని ఆదేశం మేరకు పులిని చంపి హొయసళ అనిపించుకొని ఈ వంశం స్థాపకుడు అయ్యాడు. వీరు సాహిత్యం. విద్య, శిల్పకళ, వాస్తు శిల్పం, నీటి పారుదలకుఎక్కువ సేవ చేశారు.



హొయ్సళుల చిహ్నం



రామానుజాచార్యులు

నృపకామ, ఎరయంగ, బల్లాలుడు అనంతరం విష్ణువర్ధనుడు అధికారానికి వచ్చారు. విష్ణువర్ధనుడు హొయసళ వంశస్తులలో శ్రేష్టుడు. ఇతడు చోళులనుంచి గంగవాడిని జయించి తలకాడుకొండ అనే బిరుదును ధరించాడు. ఈ విజయం జ్ఞాపకార్థం తలకాడులో కీర్తి నారాయణ దేవాలయాన్ని, బేళూరులో చెన్న కేశవ (విజయ నారాయణ) దేవాలయాలను కట్టించాడు. రాజ్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నించి, చాళుక్యుల 6వ విక్రమాదిత్యునితో పోరాడి ఓడిపోయాడు.

రామానుజాచార్యులు తమ విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని, చోళరాజ్యంలో ప్రచారం చేసేందుకు వీలుకాక బిట్టిదేవుని (విష్ణువర్ధనుని) ఆశ్రయం పొంది, స్దావరం ఏర్పరుచుకుని కర్నాటక ఆధ్యాంతం ప్రచారం గావించాడు. మూడవ బల్లాలుని కాలంలో ఈ రాజ్యం క్షీణించింది. ఇదే సమయంలో విజయ నగర సామ్రాజ్యం అధికారానికి వచ్చింది. హొయసళుల రాజ్యాన్ని విజయనగర సామ్రాజ్య స్థాపకులు వశపరుచుకున్నారు.

©KTBS NOT TO BE REPUBLISHED

**హొయ్సళుల సేవలు**

హొయ్సళుల ప్రాంతాల పాలనా వ్యవస్థను అమలు పరిచారు. పరిపాలనను యువరాజు, రాణి మరియు రాజకుటుంబం వారు ప్రాంతాల పాలనను చేశారు. నాడు మరియు విషయాల పరిపాలనను అధికారులు నిర్వహించేవారు. పల్లెలలో గౌడ, శానుభోగ, తలారి, మొదలైన ప్రభుత్వ అధికారులు వుండేవారు.

వ్యవసాయాభివృద్ధికి హొయ్సళుల శాంతిసాగర, బళ్లాళరాయసముద్ర, విష్ణు సముద్ర మొదలైన వందలాది చెరువులను నిర్మించడంద్వారా నీటిపారుదల వ్యవస్థ కల్పించుట ద్వారా వ్యవసాయానికి ప్రాముఖ్యతనిచ్చారు. పట్టణాల్లో వర్తక వృత్తిపనివారు శ్రేణులుగా ఉండేవారు, భూమిశిస్తు రాజ్యానికి ముఖ్య ఆదాయం. సమాజ వైశిష్టత అనగా రాజుకు 'గరుడలు' అనే అంగరక్షక దళం ఉండేది. రాజు మరణించినచో రక్షక దళం ప్రాణత్యాగం చేసేది.

హొయ్సళుల కాలంలో జైన, బౌద్ధ, శైవ, వైష్ణవ, వీరశైవ, శ్రీ వైష్ణవ మతాలు ప్రసిద్ధిగావుండేవి.

**సర్వమతాల సమన్వయభావనను బేలూరు దేవాలయంలో గల ఈ క్రింది పద్యం చాటుచున్నది.**

యంశైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి
వేదాంతినో బౌద్ధా బుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం వో విదధాతు వాంఛితఫలం శ్రీ కేశవేశస్సదా ||

ಯಂ ಶೈವಾಸ್ಸಮುಪಾಸತೇ ಶಿವ ಇತಿ ಬ್ರಹ್ಮೇತಿ ವೇದಾಂತಿನೋ
ಬೌದ್ಧಾ ಬುದ್ಧ ಇತಿ ಪ್ರಮಾಣಪಟವಃ ಕರ್ತೇತಿ ನೈಯಾಯಿಕಾಃ
ಅರ್ಹಶ್ಚೇತಿ ಹ ಜೈನಶಾಸನಮತಿಃ ಕರ್ಮೇತಿ ಮೀಮಾಂಸಕಾಃ
ಸೋಽಯಂ ವೋ ವಿದಧಾತು ವಾಂಛಿತಫಲಂ ಶ್ರೀ ಕೇಶವೇಶಸ್ಸದಾ ||

ಶೈವರು ಶಿವನೆಂದು, ವೇದಾಂತಿಗಳು ಬ್ರಹ್ಮವೆಂದು, ಬೌದ್ಧರು ಬುದ್ಧನೆಂದು, ಪ್ರಮಾಣದಲ್ಲಿ ಸಮರ್ಥರಾದ ನೈಯಾಯಿಕರು ಕರ್ತೃವೆಂದು, ಜೈನರು ಅರ್ಹನೆಂದು, ಮೀಮಾಂಸಕರು ಕರ್ಮವೆಂದು ಯಾವನನ್ನು ಉಪಾಸನೆ ಮಾಡುವರೋ ಅವನೇ ಆದ—ಈ ಶ್ರೀ ಕೇಶವನೆಂಬ ಈಶನು ನಿಮಗೆ ಇಷ್ಟಾರ್ಥವನ್ನು ಪಾಲಿಸಲಿ.

మఠాలు, ఘటికా స్థానం, బ్రహ్మపురి, అగ్రహారాల దేవాలయాలు, విద్యాకేంద్రాలుగా ఉండేవి. మేలుకోట, సాలగామే, అరసీకెరె మొదలగునవి ఆ నాటి ముఖ్య విద్యాకేంద్రాలు. ఈ కేంద్రాలలో వేద, వేదశాస్త్రాలు, కన్నడ, సంస్కృత భాషలను అధ్యయనం చేసేవారు.

©KTBS NOT TO BE REPUBLISHED

కన్నడ సాహిత్యం విపులంగా అభివృద్ధి చెందింది. రుద్రభట్టు 'జగన్నాత విజయంను', కవి చక్రవర్తి జన్న 'యశోధర చరిత్రను', హరి హరుడు 'గిరిజా కళ్యాణం', అనే చంపుకావ్యాన్ని కన్నడంలో, రాఘవాంకుడు 'హరిచ్చంద్ర కావ్యాన్ని' మరియు కేశిరాజు 'శబ్ద మణి దర్పణం' అనే గ్రంథాన్ని రచించారు, వీరి కాలంలో సంస్కృత భాషలో కూడా రామానుజా చార్యుల శ్రీభాష్యం, పరాశరభట్టు శ్రీగుణరత్నకోశంలాంటి అనేక గ్రంథాలు రచించబడ్డాయి.

హొయ్సళుల శిల్పకళ ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. మృధువైన బలపరాతితో అనేక దేవాలయాలను నిర్మించారు. ఎత్తైనవేదికపై నిర్మించిన దేవాలయాలలో నక్షత్రాకారపు అధిష్టానం, ఉపపీఠం (జగతి), గోడచిత్రాల అలంకరణ, శిఖరం మరియు స్తంభాలు మరియు అనే ఐదు లక్షణాలను చూడవచ్చు.



**చెన్నకేశవ దేవాలయం, బేలూరు**

NOT TO BE REPUBLISHED

బేలూరులోని చెన్న కేశవ ఆలయ స్తంభాల పీఠంలో సుందరమైన శిలా బాలికల (మదనికలు) దీని విగ్రహాలున్నాయి. హళేబీడులోని హొయసలేశ్వర దేవాలయాన్ని దండనాయకుడు కేతమల్లుడు నిర్మించాడు. సోమనాథపురంలో కేశవ దేవాలయాన్ని సోమ దండనాయకుడు కట్టించిన దేవాలయం ప్రసిద్ధి చెందింది. అరసికెరె, గోవిందన హళ్ళి, దొడ్డ గద్దవళ్ళి, భద్రావతి మొదలైన ప్రాంతాలలో అనేక దేవాలయాలు, వసతులను నిర్మించారు, వీటిని మిక్కిలి సున్నితంగా చెక్కారు. వాస్తుశిల్పంలో చెరపరాని ముద్ర పడింది హొయ్సళుల కాలంలో దాసోజ, చావణ, జక్కణ, డంకణ, మొదలగువారు ప్రఖ్యాత శిల్పకారులను పేర్కొనవచ్చు.



**శిలాబాలిక (మదనిక)**

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. చోళుల రాజధాని ________
2. చోళుల కాలంలో ఉన్న ప్రతి గ్రామాల ప్రజా ప్రతినిధుల సభను ________ అని పిలిచారు.
3. అత్యంత ప్రసిద్ధి చెందిన చోళుల విద్యాకేంద్రం లేదా అగ్రహారం ________
4. చోళులు నిర్మించిన బెంగళూరు దగ్గర ఉన్న బేగూరు దేవాలయం ________
5. హొయసళుల కాలంలోని అంగరక్షక దళం ________
6. రాఘవాంకుడు రచించిన కావ్యం ________

**II. సంక్షిప్తంగా జవాబులు వ్రాయండి.**

7. చోళ సామ్రాజ్య శిల్పి ఎవరు?
8. చోళుల పరిపాలనలోగల ప్రముఖ లక్షణాలను తెలపండి?
9. హొయ్సళుల సాహిత్యాన్ని ఏ విధంగా ప్రోత్సాహనిచ్చారో తెలపండి?

**III. కార్యాచరణాలు.**

1. హొయ్సలుల కాలపు దేవాలయాల చిత్రాలను సేకరించి, నివేదిక తయారుచేయండి.
2. బేలూరు శిలాబాలికల గురించి మీ ఉపాధ్యాయులు సహాయంతో ఎక్కువ వివరాలు తెలుసుకోండి.

**IV. కార్యయోజనాలు.**

1. బేలూరు-హాళేబీడు స్థలాలను సందర్శించి అక్కడ గల విశేషాలను ప్రణాళికను తయారు చేయండి.
2. హొయ్సళుల శిల్ప కళలను గురించి వివరంగా చదవండి.

* * *

© KTBS NOT TO BE REPUBLISHED

రాజనీతి శాస్త్రం

## అధ్యాయం – 22

# ప్రజా ప్రభుత్వం

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- ప్రజాప్రభుత్వం అర్థం తెలుసుకోవడం.
- ప్రజా ప్రభుత్వ విధాలను గుర్తించి, వీటి మధ్య వ్యత్యాసాలను అర్థం చేసుకొనుట.
- ప్రజాప్రభుత్వ లక్షణలు, విజయవంత మగుటకు గల అంశాలు మరియు ప్రజాప్రభుత్వ అనుకూలాలు మరియు అనానుకూలాల అంశాలను గుర్తించడం.
- భారత దేశంలో అమలులోవున్న సార్వత్రిక ఓటు పద్ధతి, ఎన్నికల వ్యవస్థ గురించి తెలుసుకోవడం.
- ప్రజాప్రభుత్వ వ్యవస్థలోని రాజకీయ పక్షాల కర్తవ్యాలు (విధులు) మరియు బాధ్యతలను తెలుసుకోవడం.
- ప్రజా ప్రభుత్వంలో సమూహ మాధ్యమాల జవాబ్దారిని విశ్లేషించడం.
- సమాచార హక్కు చట్టం *2005* గురించి తెలుసుకోవడం.

NOT TO BE REPUBLISHED @KTBS


అబ్రహాం లింకన్

ప్రజా ప్రభుత్వం అనేది అత్యంత పురాతన ప్రభుత్వాల్లో ఒకటి. ప్రాచీన భారత దేశంలోను ప్రజాప్రభుత్వ ఆనవాళ్ళు మనం చూడవచ్చు. ఉదాహరణకు వేదకాలపు సభా మరియు సమితి. ప్రజా ప్రభుత్వ మాదిరి ప్రభుత్వ స్థాపనకు అనేక విప్లవాలు, తిరుగుబాట్లు ప్రపంచంలో వేరు వేరు ప్రదేశాలలో జరిగినట్లు సాక్షాలున్నాయి. 'డెమాక్రసి' అను పదం గ్రీకు భాషలోని 'డెమోస్ మరియు క్రేషియా' అవు పదాలనుండి వచ్చింది. డెమోస్ అనగా ప్రజలు, క్రేషియాలనగా అధికారం. ప్రజలతో నడిపే అధికారమే ప్రజాప్రభుత్వం. ప్రజాప్రభుత్వంలో ఎన్నికలు మహత్తర పాత్ర వహిస్తాయి. ప్రజలు తమదే అయిన ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోవడంలో ఎన్నికలు అవకాశాన్ని కల్గిస్తాయి. ఎన్నికలు ఒకవ్యక్తి ఒక ఓటు అనే తత్వం మీద పని చేస్తాయి. ప్రభుత్వం ప్రజల నుంచి ఏర్పడి ప్రజల అభిప్రాయాలు తీసుకొనే ప్రభుత్వాలై ఉంటాయి. అమెరికా మాజీ అధక్షులైన అబ్రహాంలింకన్ ప్రజాస్వామ్య

ప్రభుత్వంను ''ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు'' అని పేర్కొన్నాడు. ప్రజాస్వామ ప్రభుత్వంలో ప్రజలే పరమాధికారాన్ని పొందివుంటారు.

**ప్రజాప్రభుత్వ నిర్వచనాలు :**

**1) లార్డ్ బ్రైజ్ :** ''రాజ్య పాలనాధికారం చట్ట బద్ధంగా ఏ ఒక వర్గం లేదా వర్గాల చేతిలో అంతర్లీనంగా లేకుండా సమస్త సముదాయపు సభ్యులలోగల ప్రభుత్వ విధానమే ప్రజాప్రభుత్వం''.

**2) హర్మన్ ఫైనర్ :** ''ప్రజాప్రభుత్వం కేవలం ఒక తత్వశాస్త్రం మరియు ప్రభుత్వ రకం కాకుండా అదొక జీవన విధానం''.

**ప్రజా ప్రభుత్వ విధాలు:** ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రజాస్వామ్యం అనే రెండు రకాలువున్నాయి.

**ప్రత్యక్ష ప్రజాస్వామం (Direct Democracy):** ఈ రకమైన ప్రభుత్వాలలో ప్రజలు తమదే అయిన ప్రభుత్వాన్ని ఎన్నికల ద్వారా ఎన్నుకొని, వారి అభివృద్ధికి కావలసిన నియమాలను, చట్టాలను రూపొందించు కుంటారు. ప్రత్యక్ష్య ప్రజాస్వామ్య ప్రభుత్వాలను సాధారణంగా జనసంఖ్య మరియు విస్తీర్ణంలో నియమిత వ్యాప్తిని పొందియున్న దేశాలు అనుసరిస్తాయి. ఇలాంటి ప్రభుత్వాలు ప్రాచీన గ్రీకు మరియు ప్రస్తుత స్విట్జర్ల్యాండ్ దేశాలలో అమలులలోవున్నాయి. ప్రత్యక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజాభిప్రాయ మరియు నేతృత్వ ఆధారం మీద ఆధార పడియుంటుంది. ఈ రకమైన ప్రభుత్వం భారతదేశంలాంటి భౌగోళిక మరియు జనసంఖ్య ఎక్కువగావున్న ప్రదేశాలలో అలవరచుకోవడం అసాధ్యమవుతుంది.

NOT TO BE REPUBLISHED

**పరోక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వం (Indirect Democracy):** ఈ రకమైన పరోక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, భారతదేశం, అమెరికా సంయుక్త దేశాలలో అత్యంత సూక్తమైనవి. పరోక్ష ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమ ప్రతినిధులను సార్వత్రిక ఎన్నికలలో ఎన్నుకొని శాసన సభలకు పంపిస్తారు. ఎన్నికైన ఈ ప్రజా ప్రతినిధులు శాసనాలను మరియు చట్టాలను తయారుచేసి పరిపాలను నిర్వహిస్తారు. ఈ దృష్టితో ప్రజా స్వామ్య ప్రభుత్వంను కాలకాలానికి ఎన్నుకొని ప్రజపతినిధుల ప్రభుత్వం అని వ్యాఖ్యానించబడింది. ఈ విధంగా ఎన్నుకోబడిన ప్రతినిధులు తమ దేశ నాయకున్ని ఎన్నుకొంటారు.

**ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్షణాలు:**

1. ప్రజాస్వామ ప్రభుత్వం ప్రజలమన్నను పొంది, ఇది ప్రజల ప్రభుత్వమైంది.
2. ఇది ప్రాతినిత్య ప్రభుత్వం, ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొంటారు, ప్రతినిదులు ప్రజల పరంగా చట్టాలను తయారు చేస్తారు.

3. ఇది సార్వత్రిక ఎన్నిక విధానాన్ని కల్గివుంది.

4. ఇక్కడ ఎన్నికలు నిగదిత కాలంలో నిష్పక్షపాతంగా జరుగుతాయి.

5. ప్రజలు ఏ తారతమ్యం లేకుండా స్వతంత్రంగా మరియు వారి హక్కులను అనుభవిస్తారు. అందువలన ప్రజాప్రభుత్వంలో వైయక్తిక అభివృద్ధికి అవకాశంవుంది.

6. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు జనులకు స్పందించే ప్రభుత్వాలు.

7. ప్రభుత్వం ప్రజల ఆశలకు స్పందించకుంటే, అలాంటి ప్రభుత్వాన్ని శాంతియుత మరియు రాజ్యాంగ పరంగా ప్రభుత్వాన్ని మార్పు చేసే అధికారం ప్రజలకువుంటుంది.

8. ప్రజా ప్రభుత్వం రాజ్యాంగం దృష్ట్యా ప్రజలందరూ సమానులే అనే న్యాయధర్మాన్ని అనుసరించి ప్రభుత్వ అధికారులు రాజ్యాంగానికి లోబడి పనిచేయాల్సి ఉంటుంది.

9. రాజకీయ పార్టీల ఉనికి ప్రజా ప్రభుత్వానికి మరోక లక్షణం, ప్రజలు తమదే అయిన పార్టీని ఎన్నుకోవడానికి ప్రజా స్వామ్యంలో అవకాశంవుంటుంది.

10. ప్రజాప్రభుత్వం ప్రతి ఒక వ్యక్తి ఔన్నత్యాన్ని చాటుతుంది.

11. సమానత్వం మరియు స్వాతంత్ర్యం అనేది ప్రజాస్వామ్యం యొక్క ప్రముఖ తత్వాలు. జాతి, ధర్మ, లింగ మరియు స్థాయి మొదలైన వాటిని ఆధారం చేసుకొని ప్రజల మధ్య తారతమ్యం చేయడానికి వీలులేదు.

12. ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదే, ప్రభుత్వం ప్రజలనుంచి అధికారం ఇవ్వబడుతుంది, ఈ ఉద్దేశ్యం ప్రకారం నిర్ణీత కాలానికి ఎన్నికలు జరుగుతాయి. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరుగుతాయి.

13. ప్రజాస్వామ్యం సుభిక్ష ప్రభుత్వమై ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా తోడ్పడుతుంది.

14. ప్రజాప్రభుత్వం వ్యక్తి పూజకు వ్యతిరేకమైనది.

**ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి గల అంశాలు:**

1. ప్రజాస్వామ్యంను రక్షించే మనోభావం ప్రజలకువుండాలి.

2. ప్రజలు ఎప్పుడు జాగ్రత్తగా వుండాలి.

3. ప్రజాస్వామ విజయం ఎప్పుడు శాంతియుత పరిపాలన, ప్రజలకు సహాయం చేసే గుణం మరియు తీసుకొనె తత్వం పాలకులదైవుండాలి.

NOT TO BE REPUBLISHED ©KTBS

4. ప్రజాస్వామ్య విజయం ఉత్తమ నాయకత్వాన్ని కల్గివుంటుంది. నాయకుడైనవాడు సామాన్య ప్రజల సమస్యలను అర్థంచేసుకోవాలి, వాటికి పరిహారాన్నివ్వాలి, సేవా మనోభావన, దేశభక్తి మరియు త్యాగం చేసే గుణం కల్గివుండాలి.

5. ప్రతి పక్షం ప్రస్తుత ప్రభుత్వ కార్య వైఖరిని ఎప్పుడు గమనిస్తూవుండాలి వారి సర్వాధికార ధోరణులను నియంత్రిస్తూవుండాలి.

6. విద్యావంతులు మరియు ప్రజ్ఞావంత ఓటర్లు ప్రజాస్వామ్య విజయానికి కారణమవుతారు.

7. ప్రజాస్వామ్య విజయం ప్రజల మీద ఆధారపడి ఉంటుంది. ప్రజలు తప్పని సరిగా ఓటు వేయాలి మరియు ప్రజలు అవినీతి అక్రమాలకు పాల్పడకూడదు. ప్రజలు తమ సమస్యలకు స్పందించే సరైన మరియు అవినీతి లేని నాయకులను ఎన్నుకోవాలి.

8. స్వతంత్ర నిర్భయ, నిష్పక్షపాత పత్రికా మాధ్యమాలు ప్రజాస్వామ్య విజయానికి ప్రముఖ కారణాలు అగును.

9. ఉత్తమ సంఘటిత పరిణామకారి మరియు జవాబ్దారి కలిగియున్న స్థానిక సంస్థలు ప్రజాస్వామ్య విజయానికి కారణమవుతాయి.

**ప్రజాస్వామ్య లక్షణాలు :**

ప్రపంచంలో అనేక దేశాలు, ప్రజాస్వామ్య మాదిరి ప్రభుత్వాలను బహు అనూకూలంగా వుంటాయని స్వీకరించి అమలు చేస్తున్నాయి. ప్రజాస్వామ్య లక్షణాలు అనుకూలాలు ఈ విధం గా ఉన్నాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

1. ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజల హక్కు మరియు స్వాతంత్ర్యమును న్యాయలయంలో రక్షిస్తుంది.

2. ప్రజాస్వామ్య ప్రభుత్వం సమాన తత్వం మీద ఆధారపడింది.

3. ప్రజాప్రభుత్వంలో ప్రజలు నిర్ణయాలు తీసుకోవడంలో స్వయంగా పాల్గొని చట్టాలను రచించుకొనే అధికారం వుంటుంది.

4. ప్రజలు తమ ప్రతినిధి మరియు ప్రభుత్వంను ఎన్నుకొనే అవకాశం కల్పిస్తుంది.

5. ప్రజా ప్రభుత్వంలో నిర్ణయాలు, తీర్పులు ప్రజల అభిప్రాయాలు, చర్చలు ద్వారా నిర్ధారించ బడుతుంది.

6. ప్రతిపక్షము అధికార పార్టీ దురుపయోగాలను పరీక్షించి అడ్డుకొనె అవకాశమువుంటుంది.

7. వ్యక్తి యొక్క వ్యక్తిత్వ వికాసమునకు ప్రాథమిక హక్కులు అవకాశాల్ని కల్పిస్తాయి.

8. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా శాంతియుతంగా ప్రభుత్వాలను మార్చివేయటానికి అవకాశం ఉండటంవల్ల విప్లవాలకు అవకాశంవుండదు.

9. ప్రజా ప్రభుత్వం జాతీయత, దేశభక్తి, ప్రజలగౌరవాన్ని అభివృద్ధి చేసి, దేశ ఐక్యతకు శ్రమ పడుతుంది.

**ప్రజాస్వామ ప్రభుత్వ ప్రతికూలతలు :**

ప్రజా ప్రభుత్వం కొన్ని ప్రతికూలతలు కల్గివుంది ఆ అనుకులాలు కింది విధంగావున్నాయి.

1. గౌరవయుత, విద్యా అర్హత, నిర్వహణ నైపుణ్యం ఉత్తమ నాయకత్వ లక్షణాలు. సామాజిక, ఆర్థిక, రాజకీయ జ్ఞానం కొరత లేదా తెలియకపోవుట మరియు స్వార్థ రాజకీయ నాయకులనుంచి ప్రజాప్రభుత్వం దుర్బలమవుతుంది.
2. అధికారానికి రాజకీయ పార్టీల మధ్య పోటి పక్షపాత మరియు అవినీతికి పాల్పడటానకి అవకాశంవుంది.
3. దేశం కోసం కన్నా పార్టీ ముఖ్యమని పరిగణింపబడుతుంది.
4. పార్టీ నుంచి పార్టీకి మారడంవల్ల అస్థిర ప్రభుత్వాలు ఏర్పడతాయి.
5. ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థలో జాతీయ అంశాలు, మత అంశాలు, డబ్బు ప్రభావం మరియు ప్రదర్శనలు ఎన్నికలలో స్వతంత్రంగా ఉపయోగించుట ద్వారా ప్రభుత్వాలు దుర్బలమవుతాయి.
6. ప్రజాప్రభుత్వంలో చట్టాలు తయారు చేయడం దీర్ఘ ప్రక్రియతో కూడివుంటుంది.
7. ఎన్నికలు నడపడం అధిక డబ్బుతో కూడుకొన్న ప్రక్రియ, ఎన్నికలు జరపడానికి ఎక్కువ కాలావకాశంతో కూడుకున్నది.
8. అత్యధిక మెజార్టీ పొందిన అధికార పార్టీ సర్వాధికారాన్ని పొంది ప్రతి పక్ష, ఇతర అల్ప సంఖ్యాక పార్టీల అభిప్రాయాలను గౌరవించడం జరగదు.
9. అవిధ్యావంతులు లేదా నిరక్షరాస్యులు అధికారులనుంచి శోషణకు గురి అయ్యే అవకాశంవుంటుంది.
10. సమాజద్రోహి సంఘటనలు తమ డబ్బును ఉపయోగించి ప్రభుత్వాల మీద అధికారాన్ని చలాయిస్తారు.

**సార్వత్రిక వయోజన ఓటు పద్ధతి:**

భారతదేశ ప్రతినిధి ప్రజా ప్రభుత్వ వ్యవస్థను పొంది, ఎన్నికలు మహత్తర పాత్ర పోషిస్తాయి. ప్రజలు ఎన్నికలలో ఓటు వేయు హక్కును పొందియున్నారు. భారత దేశంలో ఓటు హక్కు 18 సంవత్సరాల పైనవున్న, జాతి, మత, విద్యార్హత, వర్ణ, మతం, భాష, లింగ భేదం లేకుండా అందరికి అవకాశం కల్పించబడింది.

NOT TO BE REPUBLISHED @KTBS

భారతదేశంలో సా.శ. 1989కు ముందు ఓటు వేయడానికి కనిష్ట వయస్సు 21 సంవత్సరాలు వుండేది, 61 రాజ్యాంగ సవరణ ప్రకారం 1989నుంచి కనిష్టఓటు వయస్సును 21 సంవత్సరాలనుంచి 18 సంవత్సరాలకు తగ్గించబడింది.

ఉత్తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రజ్ఞావంతుని ఓటు మీద ఆధార పడియుంటుమది. ప్రజ్ఞావంతుడు ఓటువేసేటప్పుడు జాతి, మత, వర్ణ, డబ్బు, ప్రభావం ఉండకుండా తను అభ్యర్థిని ఎన్నుకొనునప్పుడు జాగ్రత్తగా వుండాలి. ఓటు హక్కుదారుడు ఉత్తమగుణం మరియు సామర్థ్యంను పొందియున్న అభ్యర్థులను ఎన్నుకోవాలి, అలాగే ఎన్నుకొనేటప్పుడు ఈ క్రింది అంశాలను గుర్తు పెట్టుకోవాలి.

1. అభ్యర్థి సమాజసేవ చేసే ఆసక్తి వున్న వ్యక్తి మరియు ఉత్తమ దయాగుణం కల్గివుండాలి.
2. అభ్యర్థికి ప్రజల మీద మంచి అభిప్రాయం కల్గివుండి, అతడు ప్రజలకు స్పంధించే విధంగా ఉండాలి.
3. అభ్యర్థి విద్యావంతుడు అయివుండాలి. క్రమ శిక్షణ, ప్రామాణికత, సేవా మనోభావన మరియు నిబద్ధత కల్గివుండాలి.
4. అభ్యర్థి నిస్వార్థపరడైవుండాలి. సేవా మరియు గుణగణాలలో ఇతరులకు మాదరిగా వుండాలి, అవినీతికి దూరంగా వుండాలి.
5. న్యాయస్థానం దృష్టిలో అభ్యర్థి నిర్దోషిఅయి ఉండాలి మరియు అపరాధి కార్య కలాపాలలో వారు / ఆమె పాల్గోన కూడదు.
6. అభ్యర్థి సమాజద్రోహ మరియు దేశ ద్రోహ కార్యాకలాపాలకు, దూరంగావుండాలి.

**ఎన్నికలు:**

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అతి ముఖ్య పాత్ర పోషిస్తాయి. నిర్ణీత కాలానికి ఎన్నికలు జరుగుతూవుంటాయి. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకొక సారి జరుగుతాయి. ఇతర దేశాలలో వేరు వేరు కాలావధికి జరుగుతాయి. ఐదు సంవత్సరాల కొకసారి జరిగే ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలని, ఖాలి వుండే స్థానాలకు అవధికి ముందే నడిచే ఎన్నికలను మధ్యంతర ఎన్నికలని పిలుస్తారు. భారత ప్రభుత్వము ఎన్నికల కమీషన్ (ECI- Election Commission of India) నియమించింది, దీని ప్రధాన కార్యాలయం డిల్లిలోవుంది. ఈ ఎన్నికల సంఘంలో ప్రస్తుతం ఒక ప్రధాన ఎన్నికల అధికారి మరియు ఇద్దరు ఎన్నికల అధికారులు రాష్ట్రపతినుండి ఎన్నుకొని కార్యకలాపాలు నిర్వహిస్తారు. ఎన్నికల సంఘంలో ఎంతమంది అధికారులు వుండాలో అనే దానిని పార్లమెంట్ నిర్ణయిస్తుంది. రాష్ట్రంలో రాష్ట్రఎన్నికల సంఘలువున్నాయి. ఇవి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. డెమోక్రసి అనే పదం ________ మరియు ________ పదాలనుండి వచ్చింది.
2. భారత దేశంలో ఓటు వేయడానికి కనిష్ట వయస్సు ________ సంవత్సరాలు.
3. ప్రతి ఐదు సంవత్సారాల కొకసారి ఎన్నికలు నిర్వహిస్తే అలాంటి ఎన్నికలను ________ అని పిలుస్తారు.
4. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే సంస్థ ________ .

**II. క్రింది వాటికి క్లుప్తంగా సమాధానాలు వ్రాయండి.**

5. ప్రజాస్వామ్య ప్రభుత్వ అనుకూలాలు ఏవి?
6. ప్రత్యక్ష ప్రజాప్రభుత్వం మరియు పరోక్ష ప్రజాప్రభుత్వాల మధ్యగల వ్యత్యాసాలు తెల్పండి.
7. సార్వత్రిక వయోజన ఓటు విధానం అనగానేమి?
8. ప్రజాస్వామ్య ప్రభుత్వం విజయవంతమవడానికి గల అంశాలను పట్టి చేయండి?
9. ప్రజాస్వామ్యంలో సమర్ధ ప్రతిపక్ష పార్టీ ఆవశ్యకం అవసరం ఎందుకు?
10. ప్రజా ప్రభుత్వల యొక్క లక్షణాలు రాయండి.
11. ప్రజా ప్రభుత్వంలో నిర్ణీతకాలానికి ఎన్నికలు ఎందుకు ఆవశ్యకం?
12. ప్రజా ప్రభుత్వ విజయం ఓటుదారుని మీద ఆధారపడి ఉంటుంది, చర్చించండి.

**III. కార్యాచరణాలు.**

1. ప్రజాప్రభుత్వం ఒక ఉత్తమ ప్రభుత్వ విధానం చర్చించండి.
2. ఉత్తమ నాయకత్వం వలన ప్రజాప్రభుత్వం విజయవంతమవుతుంది ఉపన్యాసం ఏర్పాటు చేసి చర్చించండి.

**IV. కార్యయోజనాలు.**

1. మీ ఉపాధ్యాయుల సహాయంతో స్వట్జర్లాండులో అమలులోవున్న ప్రత్యక్ష ప్రజా ప్రభుత్వం గురించి ఒక ప్రణాళిక వరదిని తయారు చేయండి.
2. అవీనితి నిర్మూలనలో సర్వజనుల పాత్రగురించి చర్చంచండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

## అధ్యాయం – 23

# స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలు

Q4V4U9

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- స్థానిక స్వపరిపాలన ప్రభుత్వ నిర్మాణ నేపథ్యం గురించి తెలుసుకుంటారు.
- స్థానిక స్వపరిపాలన ప్రభుత్వ ఉద్దేశం, మరియు విధులను గురించి నేర్చుకుంటారు.
- వివిధ స్థానిక సంస్థల నిర్మాణం, పరిపాలన, బాధ్యతలు మరియు కర్తవ్యాలు గురించి తెలుసుకోగలరు.

© KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల పరికల్పన చాలా పురాతనమైనది. అనేక మంది రాజులు స్థానిక స్వయం పరిపాలన నిర్మాణంకు వాటి పెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వబడిన విషయాలు చరిత్ర ఆధారంగా తెలియుచున్నది. స్థానిక స్వయం పరిపాలన ప్రభుత్వాల మధ్య సంబంధాలను కల్పించుటతో పాటు స్థానికులు తమ సమస్యలను తామే తెలుపుటకు అవకాశం కల్పిస్తుంది. స్థానిక ప్రభుత్వాలు స్థానిక సమస్యలను ప్రజల సహకారంతో పరిహారించుకొనుటకు సహాయపడుతుంది. పరిపాలనయందు స్థానిక ప్రజలు పాల్గొనుట ప్రజాప్రభుత్వంలాంటి సంస్థలు పునాదుల నుంచి భద్రపరుస్తుంది. ప్రజలు స్థానికపాలన మండలిలో తమ ప్రతినిధులను ఎన్నుకొని అధికారమును చేపట్టే హక్కును పొంది ఉంటారు. ఇట్టి స్థానిక పాలనను అందించు మండలములను స్థానిక స్వపరిపాలన అని పిలుస్తారు. మండలాలు అధికార వికేంద్రికరణకు మూలములైనవి. భారతదేశంలో సా.శ. 1919 మరియు సా.శ. 1935లో బ్రిటిష్‌ప్రభుత్వం అమలు పరిచిన చట్టాలు స్థానిక స్వపరిపాలనకు ఎక్కువ అధికారాలను కల్పించినవి. భారతదేశాన్ని జాతిపిత గాంధీజీగారు కలలుగన్న గ్రామరాజ్యం లేదా గ్రామస్వరాజ్యంగా నెరవేరడానికి భారతదేశంలో స్వాతంత్ర్యానంతర రోజుల్లో చాలా సమితులు, సంఘాలను రచించి కొన్ని చట్టములను అమలు పరించింది.

గ్రామ పంచాయితీలను స్థాపించుటకు మరియు వాటిని పరిణామకారిగా, వాటి సక్రియ నిర్వహణకు సరియైన అధికారం, సిబ్బందిని సమకూర్చునట్లు సూచింపబడింది. రాజ్యాగం రాష్ట్రాలకు స్పష్టమైన మార్గ సూచనలను ఇస్తుంది. రాజ్యాంగం 73,74 సవరణ 1993లో అమలులోనికి వచ్చి పంచాయితిరాజ్ వ్యవస్థ చరిత్రలో ఒక మైలురాయి అనిపించుకోంది.

కర్నాటక రాష్ట్రంలో స్వాతంత్ర్యపు పూర్వమే అనేక స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలు ఉండేవని తెలుస్తుంది. మన స్వాతంత్ర్యానంతరం దేశం కొన్ని సమితులను రచించి వాటి సలహాలను పొంది

చట్టాలను ఏర్పరచింది. మన రాష్ట్రప్రభుత్వం సా.శ. 1983 పంచాయితిరాజ్ చట్టమును పరిచయంగావించి సా.శ. 1985 నుండి ఈ చట్టాన్ని అమల్లోనికి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం జిల్లా స్థాయిలో జిల్లాపంచాయితి, తాలుకా స్థాయిలో తాలుకా పంచాయితిలు, గ్రామస్థాయిలో గ్రామ పంచాయితీయలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఏర్పాటు చేయాలని సూచింపబడింది. సా.శ. 1983 చట్టంను ఇంకా బలోపేతం చేయడానికి సా.శ. 1993లో పంచాయితి చట్టానికి సవరణలు చేయబడింది. గ్రామ పంచాయతి, తాలూకా పంచాయతి మరియు జిల్లా పంచాయతీలు పంచాయత్ రాజ్ సంస్థలు ఉన్నాయి. 73వ రాజ్యాంగ సవరణ చట్టం పంచాయతిరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధమైన హోదా కల్పించింది.

**స్థానిక ప్రభుత్వ ఉద్దేశాలు :**

- స్థానిక సమస్యలను పరిహరించుకొనుటకు స్థానికులను ఉపయోగించుకోవటం.
- జన సామాన్యులకు పాలనా జ్ఞానాన్ని అందించడం.
- అధికారాన్ని వికేంద్రికరణ ద్వారా పాలనకు ఎక్కువ పరిణామకారియగునట్లు చేయుట.
- క్రింది స్థాయినుండి ప్రజలకు న్యాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచి వారికి తర్ఫీదునివ్వడం.

**స్థానిక ప్రభుత్వ విధులు:** స్థానిక స్వయం పరిపాలనలాంటి జిల్లా పంచాయతీలు, తాలుకా పంచాయతి, గ్రామపంచాయితీల కార్యక్రమాలు, వేరు వేరుగావుంటాయి అనేక విధులను కల్గివుంటాయి. వాటిలో ప్రముఖమైనవి ఏమనగా.

- పంచాయతి ఆస్తులను రక్షించి కాపాడుకోవడం.
- స్థానిక సంస్థల వార్షిక బడ్జెట్ జాబితా తయారు చేయడం.
- ఆరోగ్యం, మరియు కుటుంబ సంక్షేమ ప్రణాళికలు అమలుపరచడం.
- రోడ్ల నిర్వహణ, విద్యుద్దీకరణ, గృహ నిర్మాణాలు, త్రాగునీరు, సరఫరా మొదలైన అభివృద్ధి పనులకు ప్రణాళికలను రూపొందించి అమలుపరచడం.
- ప్రాథమిక, ఉన్నత విద్యాకార్యక్రమాలను ప్రోత్సహించడం మరియు అనధికార విద్యను ప్రోత్సాహించాడు.
- చుట్టు ప్రక్కల పరిశుభ్రతను చేపట్టి పారిశుద్ధం కాపాడటం.
- అన్ని రకాల కాలుష్యాలను అరికట్టి ఉత్తమ ఆరోగ్యకర సౌకర్యములను ఇవ్వడం.
- అవసరమైన వ్యక్తులకు ఆహారధాన్యములు, కిరోసిన్ మొదలైన వాటిని సరఫరా చేయడం.

©KTBS NOT TO BE REPUBLISHED

- జనన మరణ లెక్కలను ప్రామాణికంగా నమోదుచేయడం.
- వ్యవసాయం, పశుపాలన, ఖాది చేతివృత్తుల ఉద్యోగాలను ప్రోత్సహించడం.
- మట్టి, నీరు మరియు అడవుల సంరక్షణ కార్యాలను చేపట్టడం.
- రైతులకు సహాయం చేయుటకై వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను ఏర్పరచడం.
- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, గిరిజన మహిళలు, దివ్యాంగులు మరియు బాలల సంరక్షణ ప్రణాళికలు రూపొందించి అమలు పరచడం.
- గ్రంథాలయములు వీధి దీపాలు మరియు మార్కెట్ సదుపాయములను సమకూర్చటం.
- శుల్కము, జరియాన మరియు పన్నులను సేకరించడం.
- ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను స్వేచ్ఛగా గుర్తించి ఎంపిక చేయడం.

**ఆదాయ వనరులు:** స్థానిక స్వయం సంస్థలు అనేక రకములైన ప్రణాళికలను అమలు పరుచుటకు ఆదాయం లేదా పెట్టుబడి చాలా అవసరం. ఈ సంస్థల ఆదాయ మూలములు ఏమనగా:

NOT TO BE REPUBLISHED
@KTBS

- నీరు, ఆరోగ్యం, విధ్య, గ్రంథాలయం మొదలగు వాటి కోసం వసూలు చేయబడిన పన్నుల మొత్తం.
- కట్టముల నిర్మాణం, ఖాళీ స్థలములపై విధించేపన్ను, వాణిజ్య సంస్థలపై విధించు పన్ను అతిథిగృహములనుండి సేకరించు పన్ను వినోద మందిరాల పై వేసే పన్ను మరియు ప్రకటనలపై విధించేపన్నులు.
- ప్రవాస మందిరములునుండి సేకరించిన పన్ను.
- పంచాయితి ఆస్తులనుండి సేకరించు అద్దె మొదలైనవి.
- కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన ధన సహాయం లేదా అనుదానం.

**స్థానిక ప్రభుత్వ సంస్థల నిర్మాణం (Composition of Local Self Governing Bodies')**:

**గ్రామసభలు:** గ్రామ సభ ఒక గ్రామంలేదా గ్రామ మండలి అని పరిగణించబడింది. దీని ఎన్నికలు అవసరంలేదు, గ్రామలో 18 సంవత్సరముల కంటే ఎక్కువ వయస్సుగల స్త్రీ, పురుషులు సభ్యులుగా



గ్రామసభ

గ్రామసభలయందు పాల్గొనవచ్చు. వీరి తోపాటు గ్రామ పంచాయితి సభ్యులు గ్రామపంచాయితి అధ్యక్షుడు ఈ గ్రామ సభకు అధ్యక్షత వహించి సభ నడవడిక గలను వివిధ ప్రణాళికలను రూపొందించాలి. గ్రామసభలు ప్రతి ఆరునెలల కొకసారి సభ చేరవలసి ఉంటుంది. సభయందు సభ్యులు తమగ్రామ సమస్యలను గూర్చి చర్చించి, వాటిపరిష్కరణకు, ఇంతవరకు అనుసరించిన చర్యల పలితము, తరువాత చేపట్టబోయే కార్య క్రమాలను చర్చిస్తారు. సలహాలిచ్చుటకు అవకాశముంది. ప్రభుత్వ విధానాలకు అర్హులైన వ్యక్తులను గుర్తించే భాధ్యత ఈ సభకువుంటుంది.

**గ్రామ పంచాయతి :** గ్రామ పంచాయతీలు జనాభా ఆధారంగా రచింపబడతాయి. 5000 వేలనుండి 7000 జనాభాగల ఒక గ్రామాన్ని లేదా రెండు మూడు గ్రామాలు చేరి గ్రామ పంచాయితి నిర్మాణం అవుతుంది. ఉత్తర కన్నడ, దక్షణ కన్నడ, తీరప్రాంతములందు కేవలం 2000 జనాభా గల గ్రామములు గ్రామ పంచాయితీని అవకాశాన్ని కల్పించబడింది. గ్రామపంచాయితి సభ్యులు తమ పరిమితులకు అనుగుణంగా తమప్రాంత మండళి ఓటర్లచే ఎన్నుకోబడతారు. ప్రతి 400 జనాభాకు ఒక సభ్యునిగా ఎన్నుకొంటారు. ఈ గ్రామ పంచాయితీలలో షెడ్యుల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గం, మహిళా రిజర్వేషన్ స్థానాలు కేటాయించబడతాయి. గ్రామ పంచాయితి పరిపాలనావధి పదవీకాలం మొదటి సభప్రారంభం నుండి ఐదు సంవత్సరములవరకు వుంటుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

| |
|---|
| కర్నాటక పంచాయత్ రాజ్ చట్టం సా.శ. 1993ను 2000సం పంచాయితి రాజ్ చట్టం రెండవ సవరణ ప్రకారం ప్రతి పంచాయితి సభ్యులు తప్పని సరిగా తమ ఇండ్లయందు మరుగు దొడ్డి సదుపాయాన్ని పొంది ఉండాలి, ఒక వేళ లేనిచో ఎన్నికైన ఒక సంవత్సరం లోపల నిర్మించుకోవాలి. |

గ్రామ పంచాయితీలు కనీసం రెండు నెలలకొక సారి సమావేశం కావాలి. సభయందు కనీసం $\frac{1}{3}$ వంతు సభ్యులు సభలో పాల్గొన్నపుడు మాత్రమే తీసుకోబడిన నిర్ణయాలకు అనుమతి కావాలి. గ్రామపంచాయితిసభ్యులందరూ ఒకటిగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను 30 నెలల కాలపరిమితికి ఎన్నుకొంటారు.ఎన్నుకొన్న అధ్యక్షుడు గ్రామ పంచాయితీ సభల అధ్యక్షత వహించాలి. అధ్యక్షుడు గైర్హాజరైతే ఉపాధ్యాక్షుడు సభాకార్య క్రమాలను నిర్వహించాలి. అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానములకు రిజర్వేషన్ నియమం అన్వయింపబడియుంటుంది. గ్రామ పంచాయితీల మెరుగైన పాలన కొరకు స్థాయి సమితులను ఏర్పరచుకోవచ్చు.

గ్రామపంచాయితి కార్యకలాపాలకోసం దీర్ఘకాల కార్యదర్శి అనే అధికారి నియమింపబడి వుండును. ఇటీవల కర్నాటకలో లోకసేవా ఆయోగం ద్వారా పంచాయితీ అభివృద్ధి అధికారి (PDO-Panchayath Development Officer) ని రాష్ట్రప్రభుత్వం నియమించింది.

## కర్నాటక పంచాయత్‌రాజ్ చిత్రం

కర్నాటక ప్రభుత్వం

↓

గ్రామీణాభివృద్ధి మరియు పంచాయత్‌రాజ్

↓

జిల్లా పంచాయతి (31)

↓

తాలూకా పంచాయతి (239)

↓

గ్రామ పంచాయతి (5954)

↓

అధ్యక్షుడు ↓ సభ్యుడు } గ్రామ పంచాయత్ సభ్యుల నుండి ఎన్నుకోబడుతారు

↓

సభ్యుడు } ఓటర్లనుండి ఎన్నుకోబడుతాడు

↓

పంచాయతి అభివృద్ధి అధికారి (PDO) ↓ గ్రామ పంచాయతి కార్యదర్శి గ్రేడ్ - I / గ్రేడ్ - II } రాష్ట్ర ప్రభుత్వం నుండి నియామకం అవుతారు

@KTBS NOT TO BE REPUBLISHED

> జిల్లా పంచాయతి, తాలూకా పంచాయతి మరియు గ్రామ పంచాయతల సంఖ్యను 2023-24వ సంవత్సన కర్నాటక ఆర్థిక సమీక్షలోగల వివరాలాధారంగా పై చిత్రంలో ఇవ్వబడింది.

**తాలూకా పంచాయితీలు :** పంచాయత్‌రాజ్ సంస్థల మధ్యమ దశ సంస్థే తాలూకా పంచాయతి. 1993నాటి పంచాయితి రాజ్ చట్టం తాలూకాలలో తాలూకా

పంచాయితీలను ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించింది. తాలూకా పంచాయితి అర్హులైన ఓటర్లచే ప్రత్యక్ష ఎన్నికల మూలంగా ఎన్నుకోబడిన సభ్యులను ఎన్నుకుంటుంది. తాలూకా పంచాయితి సభ్యుల సంఖ్య వారి వారి తాలూకా జనాభా పై ఆధార పడివుంటుంది ప్రతి 10,000 ఓటర్లకు ఒక వ్యక్తి తాలూకా పంచాయితి సభ్యునిగా ఎన్నుకోబడును. అదేవిధంగా సభ్యుల షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు వెనుకబడిన వర్గం, మహిళ రిజర్వేషన్ కూడా అమలు జరుపవలసియుండును. దీనితో పాటు తాలూకా వ్యాప్తికి సంబంధించిన గ్రామ పంచాయితీల $\frac{1}{5}$ వంతు అధక్షులు తాలూకా పంచాయితి సభ్యులుగా సేవ చేయు అవకాశముంది. వీరిని లాటరీ పద్ధతిద్వారా ఎన్నిక చేయబడును మరియు వారి అధికారావధి ఒక ఏడాదికి పరిమితమై ఉంటుంది. వారి ఎంపిక పర్యానుక్రమం (Rotation Basis) అను గురంగా జరుగుతుంది. వీరి పదవీకాలం ఒక సంవత్సరం. తాలూకా పంచాయితీ సభ్యుల కాల పరిమితి 5 సంవత్సరములు. అవకాశం వచ్చునప్పుడు రాజీనామ చేసి లేదా ప్రభుత్వమే వారిని రద్దు చేసే అవకాశముంది. విధానసభ, విధాన పరిషత్, లోకసభ సభ్యులు తమ తమ క్షేత్రములలో తాలూకా పంచాయితి సభలయందు పాల్గొను అవకాశముంది.

తాలూకా పంచాయితీ సభలు కనీసం రెండు నెలలకొక సారి సభ చేరవలసి ఉంటుంది. విశేష సందర్భములందు అత్యవసర ముఖ్య సభలను ఏర్పాటు చేయాలి. తాలుకా పంచాయితి అధ్యక్షులు అన్ని సభల అధ్యక్షుతను వహిస్తారు. వారు గైర్హాజరైనపుడు ఉపాధ్యక్షుడు ఆ బాధ్యతలను వహిస్తాడు. తాలుకా పంచాయితీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను తాలుకా పంచాయితి సభ్యులు 20 నెలల అవధికి వారిని ఎన్నుకొంటారు. తాలుక పంచాయితి పాలన ఎక్కువ సమర్ధవంత మగుటకోసం స్థాయి సమితులను రచించుకొను అవకాశముంది, ప్రభుత్వ పాలనా భాధ్యతలను సక్రియంగా నెరవేర్చుటకు కార్య నిర్వాహక అధికారిని (EO-Executive Officer) నియమించును. తాలూకా పంచాయితీలు, స్థానిక సంస్థల కార్యములతో పాటు కొన్ని కార్యక్రములను అనుసరించ వలసి ఉండును అవి ఏవనగా.

- గ్రామ పంచాయితీలు వార్షిక ప్రణాళిక, ప్రస్తావనలను సేకరించి జిల్లా పంచాయితీలకు సమర్పించ వలసివుంటుంది.
- రాష్ట్రప్రభుత్వం లేక జిల్లా పంచాయితీల గురించి అన్ని సంక్షేమ కార్యక్రమాలను లేదా ప్రణాళికలను కార్యరూపానికి తీసికొను రావలసివుంటుంది.

**జిల్లా పంచాయితీలు:** జిల్లా పరిపాలన యంత్రాంగాన్ని నిర్వహించుటకు ప్రతి జిల్లాలో జిల్లా పంచాయితీలను స్థాపించబడతాయి. జిల్లా పాలనను ఇంతకు ముందు జిల్లా మండలాలు లేదా సమితులు అని పిలువబడుతుండేవి. జిల్లా పంచాయితి సభ్యులు నేరుగా లేదా

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రత్యక్షంగా ఆ జిల్లా ప్రజలచే ఎన్నుకో బడతారు. జనాభాలెక్కల ప్రకారం జిల్లాలలోని ప్రతినిదుల సంఖ్యలో వేరువేరు జిల్లాలకు వేరువేరుగావుంటుంది. దక్షణ కన్నడ జిల్లాలోని 30,000 జనాభాకు ఒక ప్రతినిధి (సభ్యుడు) ఉంటె కొడుగునందు 18000 జనాభాకు ఒక సభ్యుడు మరియు ఇతర జిల్లాలకు ప్రతి 40,000 జనాభాకు ఒక సభ్యుడు ఎన్నుకోబడును. అట్లు ఎన్నుకోబడ్డ జిల్లాపంచాయితీ సభ్యులతో పాటు ఆయా జిల్లాల తాలుకా పంచాయితి అధ్యక్షులు, విధానసభ, విధానపరిషత్ శాసన సభ్యులు, ఆయా జిల్లా లోకసభ సభ్యులు, వీరందరూ జిల్లా పంచాయితీ సభ్యులని పిలుపించుకొందురు. వీరదరికి సభలో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకొనే అవకాశముంది. జిల్లా పంచాయితీ లందు నియమానుసారంగా షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన వర్గం, మహిళా రిజర్వేషన్ పద్దతి అమలులో ఉంటుంది. జిల్లా పంచాయితి సభ్యుల అధికార అవధి ఐదు సంవత్సరాలు.

జిల్లా పంచాయితి అధ్యక్ష, ఉపాధ్యక్షుల అధికార వ్యవధి 30నెలలు కొరకు ఎన్నుకోబడతారు, అట్లు ఎన్నుకోబడిని సభ్యున్ని జిల్లా అధ్యక్షుడని పిలుస్తారు. అన్ని జిల్లా పంచాయితీలు కనీసం రెండు నెలల కొకసారి సభలను ఏర్పాటుచేయాలి. ఈ సభ అధ్యక్ష భాధ్యతలను అధ్యక్షుడు చేపడతాడు, అతని గైర్హాజరిలో ఉపాధ్యక్షుడు అధ్యక్ష బాధ్యతలను చేపడతాడు. ప్రకృతి వికోపాలు సంభవించినపుడు పరిహారంగా ఒక లక్షరూ పాయలను సహాయధనంగా విడుదల చేయు అధికారము జిల్లా పంచాయితి అధ్యక్షునకు ఉంటుంది. జిల్లా పంచాయితి సమర్ధవంతంగా పని చేయుటకు ఐదు స్థాయి సమితులను రచింపబడి ఉంటుంది. జిల్లాధికారి పదవికి  సరిసమానమైన బృందపు భారతీయ పరిపాలనా సేవ (IAS-Indian Administrative Service) అధికారిని జిల్లా పంచాయితీ ముఖ్య కార్యదర్శిగా (CEO-Chief Executive Officer)గా రాష్ట్రప్రభుత్వం నియమి పబడి ఉండును. ఈ అధికారి జిల్లా పంచాయితీ సభలముందు పాల్గొని పరిపాలన బాధ్యతలను గమనించి చర్చల ద్వారా మంచి పరిపాలనను నిర్వహించను. ఇతనికి ఓటు హక్కు వినియోగించు అధికారముండదు. జిల్లా పంచాయతీ కార్యనిర్వహణ అధికారాన్ని వీరు కలిగివుంటారు.

జిల్లా పంచాయితి అనగా జిల్లా పాలనా వ్యవస్థ అని అర్ధం. అభివృద్ధికి సంబందించిన కార్యములు, జనపరమైన ప్రణాళికలు కార్యరూపమునకు తెచ్చుటకు అవసరమైన అధికారములు ఈ జిల్లా పంచాయితీల ద్వారా జరుగును. వీటితోపాటు జిల్లా పంచాయితీ క్రింది విధులను నిర్వహించను.

- ప్రభుత్వ పథకాలు–పనులను విజయవంతంగా నెరవేర్చుటకు జిల్లా పంచాయితీ, తాలూకా పంచాయితీల మధ్య పరస్పర నమ్మకం, విశ్వాసం మరియు సహకార వాతావరణంను సృష్టించడం.

NOT TO BE REPUBLISHED ©KTBS

- పథకాలు అభివృద్ధి పనులను సంక్రమంగా నెరవేరుటకు జిల్లాలోని అన్ని విభాగాలతో జతగా ఏర్పడి సమన్వయంగా ఉండటం చాలా అవసరం.
- జిల్లాలోని సహకార సంఘాలు, సహకార బ్యాంకులు ఇతర సహకార సంస్థలను స్థాపించి వాటిని సక్రమంగా పని చేయునట్లు ప్రోత్సహిస్తు వాటికి నైతిక బలాన్ని అందించాలి.
- రాష్ట్ర ప్రభుత్వము మార్గదర్శమునంలో చేపట్టిన పనులను కార్యరూపమునకు తీసుకొనిరావడం.

**రాష్ట్ర ఎన్నికల సంఘం :** రాజ్యాంగంలోని 73వ సవరణ చట్టం ద్వారా మరియు రాజ్యాంగం లో పొందుపరచిన 243K విధి ప్రకారం పంచాయతిరాజ్ సంస్థలకు ఎన్నికలు జరపడానికి మరియు 74వ సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలో పొందుపరచిన 243ZA విధి ప్రకారం పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నిపలు జరపడానికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా రాష్ట్ర ఎన్నికల సంఘాలు స్థాపించబడ్డాయి. ఆవిధంగా స్థాపించబడిన కర్నాటక రాష్ట్ర ఎన్నికల సంఘం కర్నాటకలో పంచాయత్‌రాజ్ సంస్థలైన జిల్లా పంచాయతి, తాలూకా పంచాయతి, గ్రామ పంచాయతి మరియు పట్టణ పంచాయతి, పురసభ, నగరసభ మరియు మహానగర పాలికల ఎన్నికలను జరుపుతుంది.

NOT TO BE REPUBLISHED ©KTBS

**నగర స్థానిక సంస్థలు:** రాష్ట్రంలో చాలా నగరాలు, పట్టణాలు కలవు. వీటిని నగర ప్రాంతాలూ గుర్తించబడ్డాయి. ఈ నగర ప్రాంతాలలో ప్రజలు విద్యా, ఆరోగ్యం, రవాణా, త్రాగునీరు పరిశుభ్రత (మరుగుదొడ్లు), వినోదంలాంటి ఉత్తమ సదుపాయాలను పొందటతో పాటు అనేక సమస్యలను కల్గివుంటారు. ఈ నగర ప్రజల సమస్యలకు పరిష్కారంను కల్పించేందుకు నగర స్థానిక సంస్థలు లేదా నగర స్థానిక స్వయం ప్రభుత్వాలను స్థాపించింది.

**నగర స్థానిక సంస్థలు మూడు విధములు అవి ఏవనగా:**

1. నగరపాలిక (మహానగరపాలికె) – ప్రముఖ నగరములు
2. నగరసభలు లేదా పురపాలక సభలు – నగర పట్టణములు
3. దండు ప్రదేశ భాగాలు – రక్షణ సంస్థ ఆధీనంలోగల ప్రాంతాలు

జనాభా, ఆదాయం, సామాజిక స్థితిగతులు ఆధారంగా రాష్ట్రప్రభుత్వం ప్రాంతములను నగర, పట్టణములని నిర్ధారించు అధికారము పొందింది. నగర స్థానిక స్వపరిపాలన సంస్థల కార్యములు చాలారకాలుగావున్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఏమనగా.

- ఆధాయం, ఖర్చులకు సంబంధించిన పట్టికలను తయారుచేయటం, ఇది మండలి ఆమోదాన్ని పొందడం.

- నగరం, పట్టణం సంపూర్ణ పాలనా బాద్యతలను చేపట్టుట.
- ఉత్తమ నగర కార్యక్రమాలను తయారు చేసి వాటిని కార్యరూపమునకు తీసుకొనిరావటం.
- ఉత్తమ రహదారి వ్యవస్థ, రోడ్లు, నీటి సరఫరా, విద్య, విధ్యుశ్చక్తి, మార్కెట్ వ్యవస్థ, ఆరోగ్యం ఇతర సౌకర్యములను చక్కగా తీర్చిదిద్ద వలసివుంటుంది.
- నగరములందు మురుగునీటి కాలువ వ్యవస్థ మరియు చెత్త వేయు వస్తువుల విషయమందు తగు జాగ్రత్తలు కల్పించి పరిశుభ్రతను కాపాడ వలసివుంటుంది.
- భవనములు, కట్టడములకు అనుమతినిచ్చి నగరసభ కట్టడాల ఆస్థిని కాపాడుకోవలసివుంటుంది.
- జనన మరణ లెక్కలను తయారు చేయడం.
- ఆటమైదాములు, వినోదాలు మరియు ఉద్యాన వనములను నిర్మించి వాటిని కాపాడు కోవడం.
- నగరంలో మురికి నీటి ప్రాంతములందు నివసిస్తున్న ప్రజలకు తగిన వసతులు కల్పించి వారి జీవన స్థాయిని మెరుగు పరిచే ప్రయత్నమును చేయడం.
- బాలల కేంద్రములను, బాల్యాపరాధ గృహములు, బిక్షుకుల ప్రాంతములు, అనాథాశ్రమములు మొదలైన వాటికి తగిన సహాయ కేంద్రాలను స్థాపించడం.
- ఈత కొలనులు, ఆటల మైదానం, సంగ్రహాలయములు, బస్‌స్టాండ్, గ్రంథాలయము, పశువైద్యశాల, సినిమా మందిరాలు, మార్కెట్ ప్రాంతములు, స్మశానం మొదలగు వాటి నిర్మాణం మరియు నిర్వహణ.
- వర్షపు నీటివలన భూమి కోతకు గురికాకుండా నియంత్రన కార్యక్రమాలను చేయవలసివుంటుంది.
- సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం.
- నగరాలలో వెనుకబడిన వర్గం, బలహీన వర్గం వారిని పైకి తెచ్చుటకు ప్రయత్నించడం.
- నగరంలేదా పట్టణ స్వచ్చతనుకాపాడటం, సస్య శ్యామలంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవటం.

**ఆదాయ వనరులు:** నగర ప్రాంతముల అభివృద్ధి వారి ప్రగతి మరియు వివిధ ప్రణాళికల కార్యరూపమునకు తీసుకొని వచ్చుటకు ఆధాయ మూల రాబడి ఎంతైన అవసరంవుంది,

© KTBS NOT TO BE REPUBLISHED

నగర సభల ఆదాయ మూలాలు ముఖ్యంగా కట్టడ నిర్మాణాలపన్నులు, ఖాళీ ప్రదేశములపై విధించు పన్ను, అంగడి మరియు వ్యాపారంపై విధించే పన్నులు, నీటిపన్ను పన్ను మొదలైన వాటితో పాటు నగరసభల ఆధీనంలోగల కట్టడ, నిర్మాణముల అద్దె, మార్కెట్ నందుగల భవనాల బాడిగ కొన్ని ఆఫీసుల నుండి వచ్చే బాడిగ, నీటిపన్ను, అమ్మకపు పన్ను మొదలైనవి. రాష్ట్రప్రభుత్వం సహాయ ధనం నుండి నగర సభలు అనేక ప్రజాపరమైన కార్యములు చేబడుతుంది.

### నగరస్థానిక సంస్థల నిర్మాణం (పురపాలక సంఘాలు)

**పురపాలక సంఘాలు:** నగర ప్రాంతం జనాభా ఆధారంగా పట్టణ మరియు నగర ప్రాంతములని వర్గీకరించబడింది, 20వేలనుండి 50వేల జన సంఖ్యలోపల గల ప్రాంతములను పట్టణమని పరిగణింపబడుతుంది. 50వేలనుండి 3 లక్షలలోపుగల ప్రదేశములను నగరములని వర్గీకరింపబడింది. పట్టణములలోపాలన నడిచే సభలకు పట్టణ సభలు (పురపాలక సంఘాలు) అని, నగర ప్రాంత మండలములను నగర సభలని పిలువబడుతుంది. పట్టణ మరియు నగర సభల ప్రతినిధులు (సభ్యులు) ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోబడిన సభ్యులు లేదా కౌన్సిలర్లు (Councillor) అని పిలువబడుతుంది. ఈ సభ్యుల సంఖ్య నగరలేదా పట్టణంలోని జనసంఖ్య ఆధారంగా నిర్ణయిస్తుంది. సాధారణంగా పురసభలలో 23 నుండి 27 సభ్యులుంటారు. నగర సభలకు 31నుండి 37 సభ్యులుంటారు. వీరితో పాటు ప్రభుత్వం ఐదు మంది సభ్యలను పురసభ మరియు నగరసభలకు నామ నిర్దేశకులుగా నియమింప బడుదురు. వీరికి సభల చర్చయందు పాల్గొనవచ్చునేగాని ఎన్నికలయందు ఓటు హక్కు వినియోగించుటకు వీలులేదు. స్థానిక విధాన సభ, విధాన పరిషత్ సభ్యులు మరియు లోకసభ సభ్యులు సభలయందు పాల్గొ నుటతో పాటు ఓటు హక్కును కూడా వినియోగించు కొనవచ్చు పట్టణ స్థానిక సంస్థలందు (పురపాలక సంఘము) కూడా నియమానుసారంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యుల్డ్ తెగలు వెనుకబడిన వర్గం, మహిళ వర్గపు రిజర్వేషన్ కలదు. స్థానిక సంస్థల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆ సంస్థల ప్రముఖులు. వీరిని ఆ సంస్థల సభ్యులు ఎన్నుకొందురు. అధ్యక్షుడు సభల అధ్యక్ష బాధ్యతలు చేపట్టును. అధక్షుడు గైర్హాజరయితే ఉపాధ్యాక్షుడు ఈ జవాబ్దారిని నిర్వహిస్తాడు. నగరసంస్థల అధికార అవధికూడా ఐదు సంవత్సరాలు. కొన్ని విశేష సందర్భములలో అధికార అవధిని పొడగించు హక్కు రాష్ట్ర ప్రభుత్వంకు గలదు. స్థానిక సంస్థల సమర్ధపాలన నిర్వహణకొరకు నాలుగు స్థాయిసమితులను రచింపబడినవి. రాష్ట్ర ప్రభుత్వం నుండి నియమింపబడిన అధికారి ముఖ్య అధికారి లేక పరిపాలనాధికారిగా స్థానిక సంస్థల అన్ని కార్యకలపాలను నిర్వహించుకోవలసివుంటుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

## మహానగర సంస్థలు (పాలికెలు)

1976 కర్నాటక నగర సభ చట్ట ప్రకారం మహా నగర పాలికేలను స్థాపించబడింది, 2 లక్షలకంటే అధిక జనాభా మరియు ఒక కోటి కంటే ఎక్కువ ఆధాయంగల నగర సభలను మహానగర పాలికేలని రచింపబడినవి. నగరపాలక సభ్యులు ఎన్నికల ద్వారా ఎన్నుకోబడుతారు, నగర పాలిక సభ్యులను పాలికె సభ్యులు (Corporator) అని పిలుస్తారు. ఈ పాలికె సభ్యుల సంఖ్య జనాభా ఆధారంగా సాధారణంగా 30నుండి 100 వరకు సభ్యులుంటారు. ఈ సభ్యుల సంఖ్యను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.

> కర్నాటకలో ఇప్పుడు మొత్తం 10 మహానగర పాలికెలు మరియు ఒక బృహత్ మహానగర పాలికే చేరి మొత్తం 11 మహా పాలికెలు గలవు. బెంగళూరు మహానగర పాలికెను బృహత్ బెంగళూరు మహానగర పాలిక (BBMP) అని పిలువబడుతుంది. బృహత్ బెంగళూరు మహానగర పాలికెలో 225 మంది సభ్యులున్నారు.

నగరాన్ని చిన్న చిన్న ఎన్నికల విభాగాలుగా విభజింపబడి లేఔట్ లేదా వార్డు అని పిలువబడుచున్నవి. ప్రతివార్డు నుండి ఒక సభ్యుడు నగర పాలికెకు ఎన్నుకోబడును. ఈ సభ్యులు ప్రత్యక్షంగా ఎన్నికలద్వారా ఎన్నుకోబడుతారు. మహానగర పాలికె కూడా నియమాను సారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గం, మరియు మహిళా రిజర్వేషన్ పద్ధతిని అనుసరింపబడేది. ఎన్నుకోబడ్డ సభ్యులతో పాటు రాష్ట్రప్రభుత్వం నగర ప్రణాళిక, విద్య, ఆరోగ్యం, స్థానిక పాలనకొరకు పరిణితిలొందిన ఐదు మందిని సభ్యులను ప్రభుత్వంచే నియమింపబడుదురు. ప్రభుత్వంచే నియమితులైన సభ్యులకు ఓటుహక్కు వినియోగించు అధికారముపుండదు. అయితే సభలలో కార్యకలాపములలో పాల్గొనవచ్చు, మహానగరపాలికె వ్యాప్తికి లోబడు నగరాన్ని భాగశః లేక సంపూర్ణంగా నిర్వహించే ఆ పాలికె సభ్యుల వ్యాప్తికి సంబందించిన శాసన సభ్యులు, లోకసభ సభ్యులకు సభలో పాల్గొనడం మరియు ఓటు హక్కును వినియోగించుటకు హక్కుగలదు. ఈ పాలకె అధికార అవధి ఐదు సంవత్సరాలు, విశేష సందర్బములందు రాష్ట్రప్రభుత్వం గరిష్టంగా ఒక సంవత్సరం పాటు అవధిని పొడగింపవచ్చు.

మేయర్, ఉపమేయర్ నగరపాలికె నాయకులని పిలిపించుకోబడుతారు, వీరు పాలికే సభ్యులచే ఎన్నుకోబడతారు. వీరి అధికార అవధి ఒక సంవత్సరం, మేయరు పాలిక సభల అధ్యక్షతను వహించి సభ తీసుకొనే తీర్మానాలను కార్యరూపమునకు తెచ్చుటకు అనేక చర్యలను అనుసరించును ఈ మేయర్ పాలిక కార్య నిర్వహణమును నియంత్రిస్తూ సమర్ధ పాలనను అందిచుట కొరకు స్థాయి సమితులను రచించును. మేయర్‌ను నగరపు ప్రథమ పౌరుడు అని పిలుస్తారు.

> కర్నాటక మునిసిపల్ కార్పోరేషన్ నగర పాలికె చట్టం 1976ను 2011లో సవరణను తెచ్చి అమలు పరచడమైంది ఈ సవరణ చట్టం బెంగళూరు నగర పాలికేతో పాటు కర్నాటక రాష్ట్రంలోని అన్ని నగర పాలికెలకు అన్వయించ బడుతుంది. ఈ సవరణ మహానగర పాలికెల కార్యాచరణాలో సముదాయం పాల్గొనునట్లు అవకాశం కల్పిస్తుంది.

NOT TO BE REPUBLISHED © KTBS

మహానగర పాలికె కార్యనిర్వహణను మహానగరపాలికే కమీషనర్ చూచుకొనును. సామాన్యంగా భారతీయ పరిపాలనా సేవ (I.A.S-Indian Administrative Service) అధికారి ఈ భాధ్యతను వహిస్తాడు. ఇతని అధికార అవధి 3 సంవత్సరాలు. వీరిని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. నగర పాలికె కమీషనర్ అన్ని కార్య కలాపాలలో పాల్గొని అవసరమైన సమాచారాన్ని కల్పిస్తాడు. కమీషనర్ మేయరకు సహకరించి నగరపాలికె నిర్ణయాలను కార్యరూపం దాల్చుటకు సంపూర్ణంగా సహకరిస్తాడు.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను పూరించండి.**

1. ప్రస్తుతం అమలులోవున్న కర్నాటక పంచాయితి రాజ్ చట్టం అమలులోకి సంవత్సరం ________________
2. గ్రామంలో వున్న ఓటు హక్కుదారులందరూ పాల్గొనే గ్రామ మండలిని ________________ అని పిలుస్తారు.
3. తాలూకా పంచాయితీలకు గ్రామ పంచాయితి అధ్యక్షున్ని ఎంపిక చేయుటకు ________________ విధానాన్ని అనుసరిస్తారు.
4. జిల్లా పంచాయితి రోజువారి పని చూచుకోవడానికి నియమించబడిన అధికారిని ________________ అని పిలుస్తారు.
5. బెంగళూరుతో పాటు కర్నాటకలోవున్న మొత్తం నగర పాలికేల సంఖ్య ________________ ఉన్నాయి.

**II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు వ్రాయండి.**

6. స్థానిక స్వయం పరిపాలన ఉద్దేశాలు వ్రాయండి.
7. మీప్రాంత స్థానిక మండలి ఏవిధంగా నిర్మించబడింది. మీ స్థానిక సంస్థల విధులను తెలపండి?
8. మీ స్థానిక సంస్థల ఆధాయ మూలాలు ఏమి?
9. స్థానిక సంస్థలలో ఓటు వేయడానికి హక్కువున్న మరియు ఓటుహక్కులేని సభ్యుల జాబితా వేయండి?

@KTBS NOT TO BE REPUBLISHED

10. స్థానిక సంస్థలలో స్థాయి సమితులను రచించుకోవడానికి గల ఆవశ్యకతను తెలపండి.

11. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించబడిన సభ్యుల పట్టి చేయండి.

12. ఒక ప్రదేశమును పట్టణ మరియు నగరమని వర్గీకరించడానికి ఉన్నజనసంఖ్య ప్రమాణం ఎంత?

13. కర్నాటకలోవున్న పంచాయితి రాజ్ మూడు సంస్థలను పేర్కొనండి.

**III. కార్యాచరణలు.**

1. మీ స్థానిక సంస్థల అధ్యక్షున్ని పాఠశాలకు ఆహ్వానించి మీప్రదేశం సమస్యలను, వాటి నివారణకు తీసుకొన్న ప్రణాళికలను గురించి(వారితో) చర్చించండి.

2. మీరు మీ స్థానిక సంస్థల సభ్యుడైతే, అక్కడవున్న సమస్యల పరిహారానికి తీసుకొనెడి చర్యలేవి.

3. ఏదైనా గ్రామ పంచాయతి యొక్క గ్రామ సభలో పాల్గొని నివేదిక తయారు చేయండి.

**IV. కార్య యోజనాలు.**

1. ప్రాచీన భారత దేశంలోవున్న స్థానిక సంస్థల పనితీరు గురించి అధ్యయనం చేసి వాటిగురించి తెలుసుకొండి.

2. నీవు నివసించే ప్రదేశంలో ఏయే సమస్యలువున్నాయో పరిశీలించి, అక్కడగల ఏ ఏ సమస్యలకు ఆవశ్యకతా ఇవ్వాలో అనేదాని గురించి సమాచారం సేకరించడు.

3. స్థానిక సంస్థల ఐదు లేక ఆరుమంది సభ్యులను సందర్శించి, వారు ఎన్నుకోబడిన వార్డులలోగల ప్రదేశాల అభివృద్ధికి చేపట్టిన విధానాల గురించి సమాచారాన్ని సేకరించి ఒక నివేదికను తయారు చేయండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 24

# నిత్య జీవితంలో సమాజశాస్త్రం

V9Y1G3

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- నిత్యజీవితంలో సామాజిక సంపర్కం.
- సామాజిక జీవనంలో వ్యక్తి పాత్ర మరియు ప్రజ్ఞ.
- సామాజిక వ్యవహారంలో ఆంగిక (శారీరక కదలిక) ప్రాముఖ్యత.

NOT TO BE REPUBLISHED ©KTBS

## నిత్య జీవనం

కొందరు మహిళలు గురించి మాట్లాడేటప్పుడు ఆడవాళ్ళకు ఎక్కువ తెలియదు అని అప్పుడప్పుడు ఉపయోగిస్తూ ఉంటారు. ఇలా మాట్లాడటం వలన మహిళలను కించపరచడం మరియు మగవారి కన్నా తక్కువుగా అంచనావేయడమనేది మనం చూస్తూవుంటాము. అయితే ఇది మహిళల గురించి పూర్వ జ్ఞానం లేక సామాన్యంగా మాట్లాడే మాటలు–వాస్తవంగా ఇది వైజ్ఞానిక సత్యం కాదు, ఆలోచన విధానంలో ఆడ–మగ అనే తేడావుండదు.

పై ఉదాహరణ నుంచి మనకు అర్ధమయ్యేది ఏమనగా సామాన్య జ్ఞానము అనేక సార్లు మన నిత్య జీవతంలో ఉపయోగపడినా కూడా, కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి విఫలమవుతాము. అలాంటి సందర్భాలలో మనకు సమాజ శాస్త్రము ఉపయోగపడుతుంది. మహిళలు గురించి అధ్యయనం చేసి వారు కూడా పురుషులతో సమానంగా,శక్తిశాలులుసమానులుఅనేదివైజ్ఞానికంగానిరూపించడంజరిగింది.పైవిషయాలనుంచి మనకు తెలుసుకోనేదేమిటంటే, సమాజశాస్త్రము మనకు సమాజము గురించి, మన దిన నిత్య జీవనం గురించి జ్ఞానాన్ని అందిస్తుంది. ఏవిషయాన్నైన పూర్వ జ్ఞానం లేకుండా అధ్యయనం చేయడానికి ఉపయోగ పడుతుంది.

## వ్యక్తి, శరీర భాష మరియు సంభాషణ

మన దిననిత్య జీవితంలో అనేక మంది మధ్యలో జీవిస్తుంటాము. ఈ సామాజిక సాంగత్యాన్ని సామాజిక అంతర్క్రియ అని పిలుస్తారు. సమాజంలో వ్యక్తుల మధ్య తిరుగుతు ఇద్దరు కన్నా ఎక్కువ వ్యక్తులు ప్రతిదినము భాష, సంకేతాల ద్వారా పరస్పరం మాట్లాడి ఒకరు మరొకరను చూసి నేర్చుకోవడం వారి ఆలోచన మీద పరిణామం చూపుతుంది.

సంవహనం చేయకుండా మన దిన నిత్య జీవితంలో ముందుకు పోవడానికి సాధ్యంకాదు. మనం ఏ భాషలో మట్లాడుతున్నామనేది ఎక్కడ నివశిస్తున్నామో అనే దానిపై ఆధారపడివుంటుంది. దానికి అనుగుణంగా మనము మన భాషను అలవాటు చేసుకొంటాం. లేకుంటే మన జీవన విధానము కష్టమవుతుంది. కొన్ని సార్లు మనము మన కోరికలు తీర్చుకోవడానికి మనము విభిన్న మార్గాలను అనుసరిస్తాము. భాష రాకపోతే సంభాషణ చేయడం అసాధ్యం. అలాంటి సందర్భాలలో భాష ద్వారా లేదా ముఖ కవళికల ద్వారా మన భావనల్ని వ్యక్త పరచడం జరుగుతుంది.

**పాత్ర యొక్క భావం (పాత్ర ప్రజ్ఞ)**

మీరు ఆస్పత్రికి పోయినపుడు వైద్యులను మరియు నర్సులను గమనించవచ్చు. వైద్యులు రోగిని పరిక్షించి దానికి తగిన ఔషదాలు మరియు చికిత్సను సూచిస్తారు. వారి సూచనకు అనుగుణంగా నర్సులు ఔషధం ఇచ్చి రోగి బాగోగులు చూసుకొంటారు. అదే విధంగా తరగతిలో ఉపాధ్యాయుడు వచ్చిన తరువాత మిమ్మల్ని కొన్ని ప్రశ్నలను అడుగుతారు. ప్రశ్నలను అడిగి మీరు చదువుకొని వచ్చారో లేదో అని పరిక్షిస్తాడు. తరువాత మీరు మీకు అర్థం కాని విషయాలను ఉపాధ్యాయులను అడిగి జవాబులు తెలుసుకొంటారు.

అయితే ఆస్పత్రికి పోయి వైద్యులను సంప్రదించి పాఠశాల గురించి ప్రశ్నలు అడగరు. అదే విధంగా ఉపాధ్యాయున్ని రోగం గురించి మందులగురించి అడగరు. మనమ ఎందుకు ఈ విధంగా చేస్తాము? వైద్యుల నుంచి ఆరోగ్య పరిక్షను, ఉపాధ్యాయు నుంచి పాఠం నేర్చుకోవడం, నర్సుల నుంచి భాగోగులులను కోరుకుంటాము - ఇక్కడ మనము ఏవిధమైన పొరపాటు చేసుకోము. ప్రతి ఒక వ్యక్తి తనకు ఇచ్చిన పాత్రను నిర్వహించడాన్ని పాత్ర ప్రజ్ఞ అని పిలుస్తారు. మనము కుటుంబంలో కూడా అన్నయ్య-తమ్ముడు-తండ్రి-తల్లి, తాత-అన్నయ్య ఈ విధంగా అనేక పాత్రలు పోషిస్తారు. వ్యక్తి తన వయస్సుతో, కాలంతోపాటు ఇలాంటి అనేక పాత్రలు ఒక్కడే నిర్వహిస్తాడు.

© KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. మన భావాలను ________________ ద్వారా వ్యక్తపరుస్తారు.
2. సమాజశాస్త్రం ఏ విషయాన్నైన ________________ లేకుండా అధ్యయనం చేయడానికి వీలుంటుంది.
3. సామాజిక సాంగత్యాన్ని ________________ అని పిలుస్తారు.

**II. క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**

4. దిన నిత్యజీవతంలో సమాజాలను అర్ధం చేసుకోవడానికి సమాజ శాస్త్రం ఏవిధంగా ఉపయోగపడుతుంది?

5. భాష యొక్క మహత్వానికి ఉదాహరణలివ్వండి?

6. పాత్ర ప్రజ్ఞ అనగానేమి?

**III. క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలివ్వండి?**

7. భాష మరియు సమాజానికి మధ్యగల సంబంధాన్ని వివరించండి.

8. పాత్ర ప్రజ్ఞను ఉదాహరణలతో వివరించండి?

**IV. కార్యాచరణం.**

1. మీరు ఇంతవరకు మీ సోదరుడు/సోదరిగా నిర్వహించిన పాత్ర గురించి వ్యాసం రాయండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 25

# సమాజంలోని వివిధ రకాలు

F1R6X3

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలును తెలుసుకుంటారు.**

- సమాజంలోని వివిధ రకాలను తెలుసుకోవడం.
- వివిధ సమాజ రకాల గుణలక్షణాలను తెలుసుకోవడం.

మనము అన్ని ప్రదేశాలలో ఒకే రకమైన సమాజాన్ని చూడలేం. జన జీవనం, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, ఉద్యోగం మొదలైన అంశాలు ప్రదేశంనుంచి ప్రదేశానికి వేర్వేరుగా ఉంటాయి. ఉదాహరణకు గ్రామీణ ప్రదేశాల వేష-భూషణాలు, నిత్యకృత్యాలు, జీవన విధానాలు మహానగరాల ప్రజల జీవన విధానాలు భిన్నంగా ఉండుటను మనం గమనించవచ్చు. గ్రామాలలో కనబడు చిత్రం సబర్బన్ పట్టణాలలో కనబడవు, నగరాలలో కనబడెడి భవనాలు గ్రామాలలో ఉండవు. అనగా వర్గీకరించడానికి సాధ్యం. ప్రజల ప్రధాన ఉద్యోగం మరియు కార్యాచరణాల ఆధారంగా చేయదగిన వర్గీకరణ కిందివిధంగా ఉంటుంది.

1. వేటాడుట మరియు ఆహార సేకరణ సమాజం
2. పశుపోషణ సమాజం
3. వ్యవసాయ సమాజం
4. పారిశ్రామిక సమాజం

@KTBS NOT TO BE REPUBLISHED

**1. వేటాడుట మరియు ఆహార సేకరణ సమాజం:**

ఇది మానవ సమాజంలో అత్యంత ప్రాచీన మరియు సరళమైన సమాజం. ఈ సమాజం చాలాచిన్నది, చాలా తక్కువ మంది జనం కూడివుంటారు, వీరు సంచారజీవనాన్ని కొనసాగిస్తారు. వీరు ఉపయోగించే ఆయుధాలు – రాయినుంచి తయారు చేసినవి, ఈటెలు, చాకులాంటివి. ఈ సమాజంలోని ప్రజలు తమ అడవి జంతువులను వేటాడుతారు, అదే విధంగా ప్రకృతిలో సహజంగా పండిన పళ్ళు, బీజాలు, దుంపలు-గెణసు-కూరగాయలను సంగ్రహిస్తారు. ఆస్తి సంపాదన వీరిమనస్సులో ఉండేదికాదు, పంచుకొని బతకడం వీరిజీవన విధానము.

**ఈ సమాజం యొక్క లక్షణాలు:**

1. ఈ సమాజము చాలాచిన్నది, అక్కడక్కడ వెదజల్లిన మానవ సమూహాలను కల్గివుంటాయి. వీరు మొత్తం 49-50 మందికన్నా ఎక్కువ ఉండరు.

2. ఈ సమాజము ఎప్పుడు సంచరిస్తూ ఉండటం వల్ల ఒక ప్రదేశంలో ఆహార కొరత ఏర్పడినపుడు, వేరే ప్రదేశానికి వెతుక్కుంటూ పోతూవుంటారు.

3. వీరికి ఆస్తిని సంపాదించే కోరికవుండదు, ఆస్తి సంపాదన అనేది వీరి కలలో కూడావుండదు, లభించిన ఆహారాన్ని ఇతరులతో పంచుకుంటారు.

4. సముదాయం పూర్తిగా బందుత్వ సంబంధాల మీద ఆధారపడివుంటుంది. వ్యక్తిగత ఆస్తి వుండదు. ఈ సమాజంలో కుటుంబం మరియు బంధువులు మాత్రం పరస్పర సంబంధం కల్గివుంటారు.

5. ఇక్కడ రాజకీయ సంస్థలు లేనందువల్ల పరిపాలన చేసేవారుగాని చేయించు కొనువారు అనే వర్గాలేవివుండవు

**2. పశు పోషణ సమాజం:**

తమ జీవనాధారంకు పశువులను పెంచి పోషించే సమాజమే పశుపోషణ సమాజం. ఇక్కడ ప్రజలు తమ జీవనాధార అవసరాలను పశుపోషణ, వేటాడటం, ఆహార సంగ్రహణల ద్వారా సంగ్రహించుకొంటారు. ఆఫ్రికా మరియు ఆసియాలోని కొన్ని ప్రదేశాలలో ఇప్పటికే పశుపోషణ సమాజంవుండటాన్ని గమనించవచ్చు.

1. ఈ సమాజము పరిమాణంలో పెద్దదై ఒక్కొసారి వందల సంఖ్యలో మరియు వేల సంఖ్యలోవుంటుంది. ఉదా: బఖ్తియరి సముదాయము ఇప్పటికి 5000 నుంచి 150,000 మంది కల్గివుంటారు.

2. ఈ సమాజము సామాన్యంగా గడ్డి పెరిగే ప్రదేశాలలో, కొండ, గుట్ట ప్రాంతాలలో చూడవచ్చు. ఈ తరహా ప్రదేశాలలో పశుపోషణ చేయడానికి అనూకూలంగా వుంటుంది. అందువలన వీరి ముఖ్య వృత్తి వ్యవసాయం.

3. ఈ సమాజంలో ఎవరు ఎక్కువ పశువులను కల్గివుంటారో వారు మిగతా వారికన్నా ఎక్కువ శ్రీమంతులు. ఎక్కువ ప్రభావశాలియై ఇతరులకు నాయకునిగావుంటారు.

**3. వ్యవసాయ సమాజం :**

వ్యవసాయమును అవలంబించి బ్రతికే సమాజాన్ని వ్యవసాయ సమాజము అని అంటారు. వ్యవసాయానికి జంతువులను మరియు నాగలిని ఉపయోగిస్తారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**ఈ సమాజ గుణ లక్షణాలు :**

1. సుమారు క్రీ.పూ 3000లో నాగలి కనిపెట్టిన తరువాత "వ్యవసాయ విప్లవము ప్రారంభమయింది. దీనినుంచి ఆహార ఉత్పత్తి ఎక్కువుగా జరిగింది. ఈ నాగలి లాగడానికి జంతువులను ఉపయోగించడం వలన ఆహార ఉత్పత్తి ఇంకా ఎక్కువ జరిగింది.

2. వ్యవసాయ సమాజంలో వ్యవసాయ ప్రధాన వృత్తి. దీనివలన ప్రజలంతా ఒక చోట నివాసం ఏర్పాటు చేసుకొన్నారు. దీనివలన గ్రామాలు పుట్టుకొచ్చాయి.

3. గ్రామాలలో ఎక్కువ ఆహార ఉత్పత్తి జరగడం వలన ప్రజలందరు రోజంతా పనిచేయవలసిన అవసరం లేకుండా పోయింది. దీంతో ప్రజలు వేరే పనులలో నిమగ్నమయ్యారు. దీంతో వివిధ కౌశల్యాలు పుటుకొచ్చాయి.

**4. పారిశ్రామిక సమాజము:**

విజ్ఞాన మరియు తంత్ర జ్ఞానమును ఉపయోగించి వస్తువులను తయారు చేయు పరిశ్రమలను అవలంబించి బ్రతికే సమాజమును పారిశ్రామిక సమాజము అంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**ఈ సమాజ గుణ లక్షణాలు:**

1. కొత్త కొత్త పరిశోధనలు సామాజిక పరివర్తన జరుగుటలో ఉపయోగపడ్డాయి. ఆవిరి యంత్రం, అంతరిక దహనయంత్రం, విధ్యుత్‌శక్తి అణుశక్తి మొదలైనవి సమాజ అభివృద్ధికి ఆర్థికంగా ముందుకు పోవడానికి సహాయ పడ్డాయి.

2. నగరాలలో పరిశ్రమలు స్థాపించడంవల్ల, ఉద్యోగం వెతుకుంటూ ప్రజలంతా నగరాలకు వలస రావడం వలన జనాభా ఎక్కువైంది.

3. పరిశ్రమలు నడపడానికి శ్రమ విభజన చాలా ముఖ్యం. శ్రమ విభజన అనగా నైపుణ్యం ఆధారంగాపనినివిభజించడం.పారిశ్రామికసమాజంలోప్రతిభాగంలోనుశ్రమవిభజనఅనేది మనం చూడవచ్చు.

4. దృక్కోణం నుండి ఈ వర్గీకరణను మానవ సమాజ దశలుగా ఇవ్వడం కూడా సాధ్యమే.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. వేటాడే సమాజ సభ్యులు వేటాడటానికి ______________ ఆయుధాలను ఉపయోగిస్తారు.
2. వ్యవసాయ సమాజంలో దున్నటానికి ______________ ను ఉపయోగిస్తారు.
3. నైపుణ్యం గల పనిని పంచడాన్ని ______________ అని పిలుస్తారు.

**II. క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.**

4. పశు పోషణ సమాజం అనగానేమి?
5. వ్యవసాయ సమాజం అనగానేమి?
6. పారిశ్రామిక సమాజం అనగానేమి?
7. సమాజంలోని వివిధరకాలను రాయండి.

**III. క్రింది ప్రశ్నలకు నాలుగు ఐదు వాక్యాల్లో రాయండి.**

8. వేటాడుట మరియు ఆహార సంగ్రహణ సమాజ జీవనశైలి వివరించండి.
9. పశు పోషణ సమాజము లక్షణాలు రాయండి.
10. వ్యవసాయ సమాజ లక్షణాలను వివరించండి.
11. పారిశ్రామిక సమాజ లక్షణాలను తెలపండి.

**IV. కార్యాచరణాలు**

1. నగర జీవనం మరియు గ్రామీణ జీవనం గురించి ఉపాధ్యాయులతో చర్చించి, పోల్చి మరియు వ్యత్యాసాలను పట్టి చేయండి.
2. ఆదర్శ సమాజం పరికల్పన గురించి గుంపులో చర్చించండి.

* * *

©KTBS NOT TO BE REPUBLISHED

# భూగోళ శాస్త్రం

## అధ్యాయం – 26

## జలావరణం

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- వివిధ జలరాసుల పరిచయం చేసుకోవడం.
- సముద్రంలోపల గల భూ స్వరూపాలు తెలుసుకోవడం.
- సముద్ర ప్రవాలు మరియు వాటి విధానాలు అదే విధంగా సముద్ర సంరక్షణ గురించి తెలుసుకోవడం.
- భారతదేశ పటంలో మహా సముద్రం, సముద్ర ఖాతం, ఖారి అఖాతం, జలసంధుల గురించి తెలుసుకోవడం.

**నీరు:** సముద్ర జీవులు మరియు తీర ప్రాంతాల వాతావరణం యొక్క వనరు.

NOT TO BE REPUBLISHED @KTBS

### నీటివనరుల పంపకం

భూగోళాన్ని సామాన్యంగా 'నీలిగ్రహం' లేదా 'జలావృతగ్రహం' అని పిలుస్తారు. ఎందుకంటే భూమి 70.78% శాతం అనగా 361 మి.చ. కి.మీ బాగం జలావృతమైంది, ఫసిఫిక్ మహా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం మరియు అర్కిటిక్ మహాసముద్రాలు ప్రపంచంలోని ప్రధాన నీటివనరులు.




**మహా సముద్రం (Ocean) :** ఇవి భూఖండాలను ఆవరించి మరియు విస్తరించిన లోతైన విశాలమైన జలరాసులు ఉదా: భారత దేశంలోని దక్షిణంలోగల హిందూమహా సముద్రం.

**సముద్రం (Sea):** ఇవి భూఖండాలలోనికి చొచ్చుకొని వచ్చిన మహాసముద్ర భాగాలై,

మహాసముద్రాలతో పోలిస్తే వీటి విస్తీర్ణం తక్కువ ఉదా: అరేబియా సముద్రం, ఎర్ర సముద్రం మొదలైనవి.

**సింధూశాఖ (Gulf):** భూభాగంలోనికి చొచ్చుకొని వచ్చిన మహాసముద్రం లేదా సముద్ర భాగం. ఇవి సముద్రాల కంటె చిన్నదిగా, పరిమాణం, ఆకారం, వైశాల్యం మరియు లోతు మొదలైనవి ఒక దానితో మరొకటి ఉదా: మన్నార్ సింధూశాఖ, పర్షియన్ సింధూ శాఖ మొదలగునవి.

**అఖాతం (Bay):** పాక్షికంగా భూభాగంచే ఆవరింపబడి అర్ధ వృత్తాకరంలోవున్న ఒక అఖాతంకు మరొక అఖాతానికి, వైశాల్యం, ఆకారం వేరు వేరుగా ఉంటాయి. ఉదా: బంగాళఖాతం, బిస్కే (Biscay) అఖాతం, ఫండి (Fundy) అఖాతం, హడ్సన్ అఖాతం మొదలైనవి.

**జలసంధి (Strait):** రెండు విశాలమైన సముద్రాలను కలుపుతూ రెండు బాగాల మధ్య ఇరుకైన జలభాగాన్ని జలసంధి అంటారు. ఉదా: పాక్ జలసంధి, జీబ్రాల్టర్ జలసంధి బేరింగ్ జలసంధి.

**భూసంధి (Isthmus):** దీనిని 'భూకంఠం' అని కూడా అంటారు. (ఇది జలసంధి వివరణకు విరుద్ధంగా ఉంటుంది. రెండు విశాలమైన భూభాగాలను కలిపే చిన్న ఇరుకైన భూ భాగం. భూసంధులు సముద్ర కాలువలను నిర్మించుటకు అతి ముఖ్యమైన ప్రదేశాలుగావున్నాయి ఉదా: ఆసియా మరియు ఆఫ్రికా ఖండాల మధ్యగల సూయజ్ భూ కాలువ, దక్షిణ అమెరికా ఉత్తర అమెరికా ఖండాలను కలిపే పనామా భూ కాలువ.

### మహా సముద్ర గర్భ భూస్వరూపాలు (Relief obtue ocean floor)

భూభాగంపై వున్నట్లే సముద్రం అడుగున కూడా అనేక రకాల భూ స్వరూపాలు ఉన్నాయి, సముద్రాల గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే ముఖ్యంగా మహాసముద్రాల అడుగు భాగం భూ స్వరూపాల అధ్యయనం. వాటి లక్షణాలను బట్టి సముద్రగర్భ భూ స్వరూపాలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా: ఖండతీరపు అంచు, ఖండతీరపువాలు, అగాధ సముద్ర మైదానాలు మరియు మహా సముద్ర అగాధాలు.




మహాసముద్ర గర్భ ప్రదేశాలు

@KTBS NOT TO BE REPUBLISHED

1. **ఖండతీరపు అంచు (Continental Shelf):** మహాసముద్రం లేదా సముద్రపు అంచునగల ఎక్కువ లోతులేని భాగాన్ని 'ఖండతీరపు అంచు' అంటారు. దీనికి ఒక ప్రక్కన సముద్ర తీరం ఉంటే మరొక ప్రక్కన ఖండతీరపువాలు వుంటుంది. దీని సరాసరి లోతు 100 ప్యాథంలు (Fatnoms) (1 ప్యాథం = 6 అడుగులు =1.8 మీటర్లు). ఇక్కడ తీరంనుంచి సముద్రం వైపుకు వెళ్ళిన కొద్ది లోతు పెరుగుతుంది. ఖండతీరపు ప్రదేశం చేపలవేట, మత్స్య పరిశ్రమ, నౌకాయానం మరియు చమురు ఉత్పత్తికి ప్రాముఖ్యత వహించింది.

2. **ఖండతీరపు వాలు (Continental Slope):** ఇది సముద్ర భూగర్భ స్వరూపాలలో రెండవ భాగమై, ఇరుకైన ఏటవాలుతో కూడివుంది. ఇది ఖండావరణ ప్రదేశం మరియు లోతైన మైదానాల మధ్య వ్యాపించింది. ఇందులో జలాం తర్గామిలోయల (Submarine Canyons) ఉన్నాయి.

3. **లోతైనా సముద్ర మైదానం (Deep Sea Plain):** సముద్రం అడుగున ఉన్న విస్తారమైన మైదాన ప్రాంతాన్ని 'లోతైనా సముద్ర' లేదా 'అబిసల్‌మైదానం' అనికూడా అంటారు. సముద్ర భూస్వరూపంలో ఇదే అతి విశాలమైనది. ఇక్కడే సముద్ర పర్వతాలు (Sea mounts) మరియు పర్వతాకారంలోవున్న 'గుయట్స్' (guyots) ఉంటాయి.

4. **మహా సముద్ర అఖాధాలు (Ocean Deeps and Trenches):** సముద్ర లోతైన ప్రదేశాలను మహాసముద్ర అగాధాలు అని అంటారు. ఇవి మహాసముద్రంలోని అతిలోతైన ప్రాంతాలు. పిలిప్పైన్స్ ద్వీపాలు మరియు మరియాన దగ్గర ఉన్న ట్రెంచ్ 'చాలెంజర్ అగాధం' ఫసిఫిక్ మహా సముద్రంలో సుమారు 10929 మీ.లోతు ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత లోతైన అగాధం. ఫసిపిక్ మహాసముద్రపు టోంగా కందకం, కురిల్ అగాధం మొదలైనవి మహాసముద్ర అఖాతాలు.

**మహాసముద్ర (సముద్ర) జలాల ఉష్ణోగ్రత మరియు లవణీయత : (Temperature and Salinity of Ocean Water) :**

**ఉష్ణోగ్రత:** సముద్రము లేక మహాసముద్ర జాలాల ఉష్ణోగ్రత వివిధ అక్షాంశాల మధ్య వివిధలోతులలో వేరు వేరుగా ఉంటుంది. భూమధ్యరేఖా సముద్ర జలం, ఆర్కిటిక్ మరియు అంటార్కిటిక్ శీతల వలయం సముద్ర జలం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రత కలిగివుంటుంది. అలాగే సముద్రంలోతుకు వెళ్ళినకొద్ది నీటి ఉష్ణోగ్రత తగ్గుతుంది. సూర్యకిరణాలు సముద్ర జలాలలో 200 మీటర్లలోతువరకు మాత్రమే వెళ్లగలగటం దీనికి కారణం. ఈ ప్రదేశంలోనే అనేక రకాల జీవజాలంవుంటుంది.

NOT TO BE REPUBLISHED @KTBS

**లవణీయత:** సముద్రం లేదా మహాసముద్ర జలాలలో కరిగివున్న లవణాంశాల ప్రమాణాన్ని లవణీయత అంటారు. నీటిలో లవణాంశం ఎక్కువ ఉన్నందువల్లనే సముద్రాలు, మహాసముద్రాల జలాలు ఉప్పుగా ఉంటాయి. మహాసముద్రం నీటి లవణీయత సుమారు 35/000ppt (అంటే 1000 భాగాలలో 35 భాగాలు అని అర్థం) సముద్రము నీరు ఆవిరి అయిపోయి నీటిలోని లవణాలు అక్కడే మిగిలిపోవడంవల్ల సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది. లవణీయత ఉష్ణవలయ ప్రాంతాలలో ఎక్కువగావుండి, ధ్రువ ప్రదేశం మరియు భూమధ్యరేఖా ప్రదేశాలలో తక్కువగా ఉంటుంది. భూమధ్యరేఖా ప్రాంతంలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంవల్ల అధిక భాష్పీభవనం మరియు అధిక వర్షం వల్ల లవణీయత తక్కువ ప్రమాణంలో వుంటుంది.

**మహాసముద్రం మరియు సముద్రము నీరు ఎందుకు ఉప్పుగావుంటుంది?**

భూభాగం నుంచి ప్రవహించే సముద్రం లేదా మహాసముద్రంలో కలిసే నీరు అనేకరకాల లవణాలను కరిగించి ద్రావణ రూపంలో తనతోపాటు తీసుకువస్తుంది. సమూద్రము లేదా మహాసముద్రంలోని నీరు ఉష్ణోగ్రతవల్ల ఆవిరై వాతావరణంలోకి చేరుతుంది. కాని నీటిలోని లవణాలు మాత్రం సముద్రంలోనే మిగిలిపోతాయి. ఈ ప్రక్రియ సుధీర్ఘ కాలం (సంవత్సరాల) నుంచి జరుగుతూవుంది. అందువల్ల సముద్రాలలో లవణాలు సంగ్రహించడంవల్ల మహాసముద్రం మరియు సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**ప్రపంచంలో ఎక్కువ లవణీయత గల కొన్ని జలభాగాలు:**

1. టర్కీలోని వ్యాన్ సరోవరం (టర్కి) – 330/000ppt
2. మృత సముద్రం (జోర్డాన్ మరియు ఇజ్రాయిల్ మధ్య ఉంది) – 300/000ppt
3. భారతదేశంలోని సాంబార్ సరోవరం – 265/000ppt
4. ఎర్రసముద్రం (ఆసియా, ఆఫ్రికా) – 240/000ppt

(ఉదాహరణకు : 330/000 – ppt - Parts Per Thousand)

**మహాసముద్ర ప్రవాహాలు (Ocean Currents):** సముద్రము నీరు మూడు ప ుఖ్య రకాల చలనాలను కలిగివుంది. నిశ్చితమైన దిక్కుకు నిరంతరంగా ప్రవహించే సముద్రపు 'నీటిని సముద్ర ప్రవాహం' అంటారు. వీటిలో రెండు రకాలు ఉన్నాయి.

**ఉష్ణప్రవాహాలు (Warm Currents):** ఇవి భూమధ్యరేఖ ప్రాంతంలో ప్రారంభమై దృవ ప్రాంతాలవైపు ప్రవహిస్తాయి.

**శీతల ప్రవాహాలు (Cold Currents):** ఇవి దృవ ప్రదేశాలలో ప్రారంభమై భూమధ్య రేఖ వలయం వైపుకు ప్రవహిస్తాయి.

సాగర ప్రవాహాలపై ప్రభావం చూపే అంశాలేవనగా భూభ్రమణం, ఉష్ణోగ్రత, పవనాలు, లవణీయత మరియు భూభాగాల మూలం మొదలైనవి.

**పసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు:**

**1. ఉత్తర పసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణప్రవాహాలు**

ఉత్తర భూమధ్యరేఖ ప్రవాహం

క్యురొషివో ప్రవాహం

**శీతల ప్రవాహాలు**

ఒయాశివో ప్రవాహం

క్యాలిఫోర్నియా ప్రవాహం

**2. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణప్రవాహాలు**

దక్షిణ భూమధ్యరేఖా ప్రవాహం

తూర్పు ఆస్ట్రేలియన్ ప్రవాహం

**శీతల ప్రవాహాలు**

పెరూ లేదా హంబోల్ట్ ప్రవాహం

పశ్చిమ పవనాల ప్రవాహం

@KTBS NOT TO BE REPUBLISHED

**అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు:**

**ఉత్తర అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు**

**ఉష్ణప్రవాహాలు**

ఉత్తర భూమధ్య రేఖ ప్రవాహం

గల్ఫ్ స్ట్రీం ప్రవాహం

ఉత్తర అట్లాంటిక్ ప్రవాహం

**శీతల ప్రవాహాలు**

లాబ్రడార్ ప్రవాహం

నార్వేజియన్ ప్రవాహం

క్యానరి ప్రవాహం

## దక్షిణ అట్లాంటిక్ మహాసముద్ర ప్రవాహాలు

| ఉష్ణప్రవాహాలు | శీతల ప్రవాహాలు |
|---|---|
| దక్షిణ భూమధ్య రేఖ ప్రవాహం | ఫాక్ ల్యాండ్ ప్రవాహం |
| బ్రెజిల్ ప్రవాహము | బెంగ్వులా ప్రవాహం |

**హిందూ మహాసముద్ర ప్రవాహాలు:** ఉత్తర హిందూ మహాసముద్ర ప్రవాహాలు ఋతువులకు అనుగుణంగా తమ దిక్కును మార్చుకుంటాయి. ఈ మార్పు ఋతుపవనాల దిక్కును అనుసరించి ఉంటుంది. వేసవిలో ఈ ప్రవాహాలు నైరుతినుండి ఈశాన్యం వైపుకు, చలికాలంలో ఈ శాన్యంనుండి నైరుతివైపుకు ప్రవహిస్తాయి.

**దక్షిణ హిందూ మహాసముద్ర ముఖ్య ప్రవాహాలు ఏవనగా:** మొజాంబిక్ ప్రవాహం, మడగాస్కర్, అగుల్హాస్ ప్రవాహం. ఇవి ఉష్ణప్రవాహాలు మరియు పశ్చిమ ఆస్ట్రేలియన్ ప్రవాహం శీతల ప్రవాహమైంది.



ప్రపంచ ప్రముఖ మహాసముద్ర ప్రవాహాలు

NOT TO BE REPUBLISHED @KTBS

**మీకు ఇది తెలుసా?**

**ప్రపంచ ప్రముఖ చేపల వేట ప్రదేశాలు**

1. హోన్షు, హోక్కైడో మత్స్యకార ప్రదేశాలు – క్యురేశియో ఉష్ణప్రవాహం మరియు ఓయోశియో శీతల ప్రవాహం కలిసే ప్రదేశం (జపాన్).
2. గ్రాండ్‌బ్యాంక్ – గల్ఫ్‌స్ట్రీం ఉష్ణప్రవాహం మరియు లాబ్రడార్ శీతల ప్రవాహం కలిసే ప్రదేశం.
3. డాగ్గర్ బ్యాంక్ – అట్లాంటిక్ మహాసముద్ర వలయం (యూరోప్).

**సముద్రపు పోటు (Tides):** సముద్ర లేదా మహాసముద్రం జలమట్టం నిరంతర మరియు నియమిత కాలావధిలో పెరుగుటను మరియు తగ్గుటను సముద్రపు 'పోటు పాటు' అంటారు. దీనికి చంద్రుడి గురుత్వాకర్షన శక్తి, సూర్యుని గురుత్వాకర్షన శక్తి, భూ భ్రమణము, భూమియొక్క అప కేంద్రబలాలు ముఖ్యకారణాలు.

**పోటు రకాలు:** సముద్రపు పోటులలో రెండురకాలున్నాయి అవి ఏవనగా అ) **అతిపోటు (High tide):** సముద్రము నీరు ఒకసారి పొంగడంవల్ల సంభవిస్తుంది. దీనిని అతిపోటు అంటారు. (ఆ) **అల్పపోటు (lowtide):** ఒకసారి పొంగిన నీరు అదే ప్రమాణంలో క్రిందికి దిగుటను అల్ప పోటు పాటు అంటారు. సముద్రం లేదా మహా సముద్ర పోటు పాటులు ఏర్పడతాయి. ఒక అతిపోటు అల్పపోటుల మధ్య 6 గంటల 13 నిమిషాల వ్యవధి ఉంటుంది. ఒక అతిపోటునుండి మరొక అతిపోటు మధ్య 12 గంటల 26 నిమిషాలు వ్యవధి వుంటుంది,. 24 గంటల 52 నిమిషాల వ్యవధిలో 2 అతి పోటులు, 2 అల్ప పోటులు సంభవిస్తాయి.

సూర్యుడు మరియు చంద్రునిల స్థానం ఆధారంగా పోటుపాట్లును రెండురకాలుగా విభజించవచ్చు. అని ఏవనగా

**గరిష్ఠపోటు లేదా అధికపోటు (పర్వవేలతరగం - Spring High tide):** ఈ రకపు గరిష్ట ప్రమాణపు సముద్రపోటు భూమి, చంద్రుడు, సూర్యాడు ఒకే సరళరేఖలో ఉండే అమావాస్య, పౌర్ణమి రోజులలో ఏర్పడుతుంది. సూర్య చంద్రుల మొత్తం గురుత్వాకర్షణ శక్తివల్ల గరిష్ట ప్రమాణపు పోటు ఏర్పడినట్టే కనిష్ట ప్రమాణపు పాటు కూడా ఏర్పడుతుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

**కనిష్ట పోటు (Neap Tide):** కనిష్ట పాట్లు వృద్ధి చంద్ర మరియు అర్ధ చంద్ర రోజులలో కనిపిస్తుంది. కనిష్ట పోటు సమయంలో భూమి మరియు సూర్యుడు ఒకే సరళరేఖలోవుండి మరియు చంద్రుడు భూమికి లంబంగావుంటాడు. ఈ విధమైన పోటులలో పోటు ఎక్కువుండదు మరియు పాట్లు తక్కువుగావుండదు.




గరిష్ట కనిష్ట ఆటుపోటులు

NOT TO BE REPUBLISHED @KTBS

**ఉపయోగాలు:** సముద్రపు పోటు పాట్లు మానవులకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపయోగకరంగావున్నాయి, అవి ఏవనగా.

1. అధిక నౌకాయానానికి ఉపయోగ కరమైనవి.
2. ఓడరేవులు– నౌకాశ్రయాలు నిర్మానానికి సహాయపడతాయి.
3. పోటులవల్ల సముద్రపు నీరు ఓడరేవుల తీరాన్ని నిరంతరం శుభ్రపరుస్తుంది.
4. పోటుసమయంలో పల్లపు ప్రదేసశాలకు నీటిని ప్రవహింపజేసి ఉప్పు తయారు చేసారు.
5. మత్స్యపరిశ్రమకు అనుకూలంగావుంటుంది.
6. పోటు శక్తితో విద్యుశ్చక్తి ఉత్పత్తి చేయటం సాధ్యమవుతుంది.

**మహా సముద్రాల పరిరక్షణ:** మహాసముద్రాల పరిరక్షణ ఇటీవల కాలంలో ప్రాముఖ్యం వహించింది, మహాసముద్రాలు మానవులకు అనేక రకాలుగా ఉపయోగపడటమే కాక వీటిలో అ సంఖ్యాకమైన ప్రాణులు జీవిస్తున్నాయి. కాని ఇప్పుడు మహాసముద్రాలు కూడా కాలుష్యానికి గురి అవుతున్నాయి. ఇలాగే కొనసాగితే మహాసముద్రాలు ఇప్పటి స్థితిలో ఉండటం సాధ్యంకాదు. అందువల్ల మహాసముద్రాలను సంరక్షించడం అత్యవసరం. దానికి అనుసరించాల్సినన విధానా లేవనగా:

1. ముడిచమురును ఓడలద్వారా రవాణా చేయుటకు బదులుగా పైపు లైనుల ద్వారా రవాణా చేయుట.
2. అణు ఇందన వ్యర్థాలను మహా సముద్రాలలో పారవేయకుండా నియంత్రించడం.
3. సముద్ర తీర ప్రాంతాలలోని పెట్రో-రసాయన పరిశ్రమలు కాలుష్య సహిత వస్తువులు సముద్రంలో చేరకుండా తీవ్రంగా నియంత్రించడం.
4. ఓడరేవులు, నౌకాశ్రయ ప్రదేశాలలో ఎటువంటి వ్యర్థపదార్థాలను వేయకుండా నియంత్రించడం.
5. మహాసముద్ర తీరాలలో ఖనిజాల సంగ్రహణ, గనులత్రవ్వకం మొదలైన వాటిని నియంత్రించుట.
6. సముద్రతీరపు ఇసుక తీరాలను (బీచ్) అనేక రకాలుగా వ్యర్థం చేస్తున్నారు. దానిని సంరక్షించుట అవసరం.

NOT TO BE REPUBLISHED @KTBS

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఖండతీర ప్రదేశాలలో సరాసరి లోతు __________ అవుతుంది.
2. ఒక ఫాథమ్ __________ అడుగులకు సమానము.
3. పసిఫిక్ మహాసముద్రంలో అత్యంత లోతైన ప్రాంతం __________ అవుతుంది.
4. సముద్రాల సరాసరి లవణీయ ప్రమాణం __________ వుంటుంది.
5. పౌర్ణమి నాడు ఏర్పడే పోటు __________

**II. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:**

6. జలావరణం అనగా నేమి?
7. సముద్ర గర్భ భూస్వరూపాలలోని నాలుగు ముఖ్యరకాలను పేర్కొనండి.
8. సముద్ర ప్రవాహాలకు, మరియు పోటుపాటులకు మధ్యగల వ్యత్యాసాలను వ్రాయండి?
9. గరిష్ఠ మరియు కనిష్ఠ పోటుల మధ్య వ్యత్యాసాలను తెల్పండి?
10. మహాసముద్రాలను మనం ఎలా సంరక్షించుకోవాలి?

**III. జతపరచండి:**

| అ | ఆ |
|---|---|
| i. పాథం | ఎ) లోతైన సముద్రమైదానం |
| ii. ఓయశివో | బి) అమెరికా తూర్పు తీరం (USA) |
| iii. గల్ఫ్ స్ట్రీం | సి) శీతల ప్రవాహం |
| iv. సముద్ర పర్వతాలు | డి) హిందూ మహాసముద్ర ప్రవాహం |
| v. అగుల్హాస్ ప్రవాహం | ఇ) మహా సముద్రం లోతు కొలిచే మాపకం |

**IV. ఈ క్రింది పరికల్పనల (భావనలు) అర్థం రాయండి :**

11. ఖండతీరపు వాలు
12. లవణీయత
13. ఉష్ణ మరియు శీతల ప్రవాహాలు
14. గరిష్ట, కనిష్టపోటు
15. బెంగ్వేల ప్రవాహం
16. పోటు పాటులు

**V. గుర్తుంచు కోవలసిన అంశాలు:**

1. అఖాతం
2. లవణీయత
3. ఉష్ణ ప్రవాహలు
4. క్యురోషియా ప్రవాహం
5. గరిష్ట మరియు కనిష్ట ప్రవాహ ఆటుపోట్లు
6. అలలశక్తి

**VI. కార్యాచరణం:**

1. అట్లాంటిక్ సముద్రంలోని ఉష్ణ మరియు శీతల ప్రవాహాల జాబితాను తయారు చేయండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం – 27

# జీవావరణం (BIOSPHERE)

I8W5X7

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- జైవిక పరిసర సమతుల్యం అర్థం మరియు ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం.
- పర్యావరనం, పర్యావరణ కాలుష్య రకాలు, పరిణామాలు మరియు పర్యావరణ. కాలుష్య నివారణ చర్యలుగురించి తెలుసుకోవడం.

భూమి మనకు ఏమి ఇచ్చింది? దానికి బదులుగా మనం ఏమి ఇస్తున్నాము? మీకు తెలుసా?

**అర్థం:** మనకు తెలిసినంత వరకు అనేక రకాల జీవులను పొందిన ఒకే ఒక గ్రహం 'మన భూమి' జీవావరణం భూమి నాల్గవ మండలం, ఇది అన్నిరకాల జీవులను కలిగివుంది.

**జీవావరణ శాస్త్రం (Ecology):** జీవావరణ శాస్త్రం జీవుల మరియు వాటి భౌతిక, రసాయనిక మరియు జైవిక పరిసరముల మధ్యగల సంబంధాన్ని వివరించే శాస్త్రం. జీవులు, సహజ పరిసరములు మరియు అనేక రకాల ప్రాణుల మధ్య సహజంగా సమతులనముంటుంది. దీనినే జీవ పరిసర సమతోలనం అంటారు.

జంతు వర్గం మరియు సస్యవర్గములకు తమచుట్టు ఉన్న సజీవ, నిర్జీవ భాగాలకు మధ్యగల పరస్పర సంబంధాన్నీ 'జీవ పరిసర వ్యవస్థ' అంటారు. అంటే జీవ పరిసర వ్యవస్థ అన్ని విభాగాలు పరస్పరం సర్దుకొని కలిసి ఉండుటకు వివరిస్తుంది.

జీవావరణంలో జీవ పరిసర వ్యవస్థ లేదా జీవ పరిసర సమతుత్యం లేకుంటే సస్యస్యాలు ప్రాణులు మరియు సూక్ష్మ జీవుల మనుగడకు అసాధ్యం. ప్రతి జీవి ప్రకృతికి అనుగుణంగా జీవిస్తుంది.

**పర్యావరణం (Environment):** అన్ని రకాల ప్రాణులు, సూక్ష జీవులు నివశించు ప్రదేశానికి చుట్టు ప్రక్కల గల దానిని పరిసరం అంటారు. జీవుల మనుగడకు, పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితిని పరిసరం రూపొందిస్తుంది. పరిసరంలో రెండు రకాలున్నాయి. అవి ప్రాకృతిక లేదా భౌగోళిక పరిసరం మరియు సాంస్కృతిక లేక మానవ నిర్మిత పరిసరం.

**పర్యావరణ కాలుష్యం:** మన చుట్టూ జరుగుతున్న అనపేక్షణీయమైన మార్పే 'పరిసర కాలుష్యం'. ఇది మానవులతో పాటు అన్ని ప్రాణులపై హానికారకమైన పరిణామాన్ని కలగజేస్తుంది. ఇది ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవావరణ భాగాలను మార్పు చెందిస్తుంది.

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రస్తుతం పర్యావరణ కాలుష్యం అనేది జీవపరిసరం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలలో ఒకటి. అధిక జనాభా, పారిశ్రామికీ కరణం, నగరీకరణం, సహజవనరుల దుర్వినియోగం. వాహనాల అతి వినియోగం మొదలైనవి దీనికి కారణాలు. ఇది సస్యవర్గం, ప్రాణివర్గం మరియు మానవుల జీవన క్రమంలోని మార్పులపై ప్రభావం చూపిస్తోంది.

కాలుష్యాన్ని కలిగించేవస్తువులను కాలుష్య కారకాలంటారు. వాటిలో స్వాభావిక మరియు మానవ నిర్మిత కాలుష్య కారకాలని రెండురకాలు. స్వాభావిక కాలుష్య కారకాల కన్నా మానవ నిర్మిత కాలుష్య కారకాలు ఎక్కువ అపాయకరమైనవి మరియు హానికరమైనవి. పొగ, విషవాయువు, ధూళి, మురుగు నీరు, చెత్త మొదలైనవి కనిపించే కాలుష్యకారకాలు: కనిపించని కాలుష్యకారకాలంటే ఆహారం, మట్టి మరియు నీటిలో కలిసిన విషంతో కూడిన రసాయనిక వస్తువులు, బ్యాక్టీరియాలు.

**కాలుష్య రకాలు:** పర్యావరణ కాలుష్యం అనేక రకాలున్నాయి. కాలుష్యకారకాలు మరియు  కాలుష్యం స్వరూపం ఆధారంగా కింది విధంగా విభజించడమైనది. అవి ఏవనగా వాయుకాలుష్యం, జలకాలుష్యం. మట్టి కాలుష్యం మరియు శబ్దకాలుష్యం.

1. **వాయు కాలుష్యం:** వాయు కాలుష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO-World Health Organisation) ‘‘మానవుల వివిధ కార్యకలాపాలవల్ల సాంద్రీకరణ చెందిన పదార్థాలు గాలిలో కలిసి మానవుల ఆరోగ్యం వనస్పతులు, మరియు ఆస్తి పాసులపై ప్రభావం చూపించి హాని కలిగించేదీ ‘వాయు కాలుష్యం’ అని వ్యాఖ్యానించింది వాయుకాలుష్యానికి ప్రముఖ కారణాలేవనగా

   **(a) సహజ కారణాలు:** అగ్నిపర్వతాలు, కార్చిచ్చు, బాహ్యాకాశపు ధూళి మొదలైనవి

   **(b) మానవ నిర్మిత కారణాలు:** పరిశ్రమలు, గృహోపయోగ వస్తువులు, వాహనాలు గనులత్రవ్వకం, అణుశక్తి కర్మాగారాలు, అణు విస్ఫోటనం మొదలైన వాటినుండి వెలువడే వాయువుల ద్వారా వాయుకాలుష్యం ఏర్పడుతుంది.

**అతి ముఖ్యమైన వాయు కాలుష్యకారకా లేవనగా:**

కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మొనాక్సైడ్, సల్ఫర్‌డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, క్లోరోఫ్లోర్ కార్బన్లు (CFC) మరియు హైడ్రోకార్బన్లు మరియు కాలుష్యం వలన కలిగే ముఖ్యమైన పరిణామాలేవనగా వాతావరణం మరియు శీతోష్ణ స్థితులలో మార్పు, ఓజోన్ పొర క్షీణించుట, హరిత గృహ పరిణామం, విశ్వం ఉష్ణోగ్రత పెరుగుదల, మానవుల ఆరోగ్యంపై ప్రభావం, శ్వాస సంబంధమైన సమస్యలు, వృక్షాలు మరియు ప్రాణుల జీవనంపై ప్రభావం మొదలైనవి.

**వాయుకాలుష్యాన్ని అదుపుచేసే క్రమాలేవనగా:** వాయు కాలుష్య కారకాలైన వాయువలను నియంత్రించుట, వాహనాలనుండి వచ్చె పొగను నియంత్రించుట, ఎక్కువ

NOT TO BE REPUBLISHED ©KTBS

వృక్షాలను పెంచుట, అసంప్రదాయక శక్తిమూలాలను వినియోగించుట, ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను ఏర్పాటు చేయుట, చట్టాల ద్వారా నియంత్రించుట, అక్షరాస్యతను పెంచుట మొదలైన కార్యక్రమాలు చేయాలి.

2. **జలకాలుష్యం:** జలకాలుష్యం అనగా మానవుల మరియు జలచరముల జీవనంపై చెడు ప్రభావం చూపగలిగినంత స్థాయిలో జరిగే నీటి యొక్క భౌతిక, రసాయనిక మరియు జైవిక లక్షణాల మార్పు.

**జలకాలుష్యం ముఖ్య కారణాలేవనగా:** భౌగోళిక కారణాలలో మట్టి కోత, భూమి కృంగటం, అగ్ని పర్వతాల ప్రేలుడు, వృక్షాల, ప్రాణుల అవశేషాలు కుళ్ళుట మొదలైనవి ముఖ్యమైనవి. మానవ నిర్మాణ కారణాలలో పరిశ్రమల వ్యర్థ పదార్థాలు, నగరాల వ్యర్ధ పదార్ధాలు, గృహ వ్యర్ధ పదార్థాలు, వ్యవసాయ వ్యర్ధ పదార్థాలు, నూనె కారటం. అణువ్యర్థాలు, సముద్రాలలో నూనె బావుల త్రవ్వకం, ఉష్ణ విద్యుచ్ఛక్తి కేంద్రాల వ్యర్ధాలు జల కాలుష్యాన్ని కలిగిస్తాయి. జల కాలుష్యంలో అనేక రకాలున్నాయి అవి ఏవనగా సముద్ర, మహాసముద్ర కాలుష్యం, అంతర్జల కాలుష్యం, నదీజల కాలుష్యం, సరోవరాలజల కాలుష్యం అని గుర్తించవచ్చు.

**జలకాలుష్య పరిణామాలు:** జల కాలుష్యం వల్ల నీటివల్ల వచ్చే వ్యాధులు, అంటువ్యాధులైన కలరా, టైఫాయిడ్, క్షయ, కామర్లు, అతిసారవ్యాధి మొదలైనవి వస్తాయి. జలకాలుష్యం జలరాశుల చావుకు కారణావుతాయి, కలుషితమైన నీటిని వ్యవసాయానికి వినియోగిస్తే, పంటలకు హాని కలిగిస్తుంది.

**జలకాలుష్య నియంత్రణ క్రమాలు:** పరిశ్రమల వ్యర్థాలను సంస్కరించుట, త్రాగు నీటి మూలములను శుభ్రపరుచుట, మురుగు కాల్వ నీటిని శుద్ధి చేయుట, ప్రజలు వ్యర్ధ పదార్ధాలను నీటిలో వేయుటను నిలుపుట మొదలైనవి.

3. **మట్టి కాలుష్యం:** సహజమైన మానవ నిర్మితమైన కారణాలవల్ల, భూసారం మరియు భూనాణ్యతలు చెడి పోవుటను మట్టి కాలుష్యం అంటారు. తీవ్రమైన మట్టికోత, వృక్షజాతులకు అవసరమైన ఆహారం క్షీణించుట, భూమిలోని సూక్ష్మజీవుల తగ్గిపోవుట మొదలైనవి సహజమైన కారణాలు. పరిశ్రమల మరియు గనుల వ్యర్ధ పదార్ధాలు, గృహ మరియు నగర వ్యర్ధ పదార్దాలు, వ్యవసాయ వ్యర్ద పదార్థాలు. అణు వ్యర్ధ పదార్థాలు మొదలైనవి మానవ నిర్మిత కారణాలు.

**మట్టి కాలుష్య పరిణామాలు:** భూసారం క్షీణించుట, సారవంతమైన భూమి నిస్సారముగట, మట్టిలోని సూక్ష్మ జీవుల నాశన మగుట మొదలైనవి.

**మట్టి కాలుష్యనియంత్రణ చర్యలు:** రసాయనిక ఎరువులు, క్రిమినాశకాలు, కలుపు నివారణ ముందులు మొదలైన వాటి వినియోగమును నియంత్రిచుట, పరిశ్రమలు

@KTBS NOT TO BE REPUBLISHED

మరియు నగరాల వ్యర్థాలను శుద్ధీకరించిన తరువాత వ్యవసాయానికి వినియోగించుట, భూమిని సరియైన పద్ధతిలో వినియోగించుట, మరియు సరియైన పంటల క్రమాన్ని అనుసరించుట మట్టి కోతను నియంత్రించుట, చెట్లను పెంచుట మరియు భూకాలుష్యాన్ని గురించి ప్రజలను చైతన్య పరుచు కార్యక్రమాలను ఏర్పాటు చేయుట మొదలైనవి.

4. **శబ్ద కాలుష్యం:** ప్రతికూల పరిణామం చూపించే అనవసరమైన శబ్దం వాతావరణంలో కలిసి ఆరోగ్యానికి హానిచేయుటను శబ్ద కాలుష్యం అంటారు.

**శబ్ద కాలుష్య కారణా లేవనగా: సహజ కారణాలు** ఉరుములు, మెరుపులు, పిడుగులు, జడివాన, వడగళ్ళవాన, జలపాతములు, సముద్రపు అలలు. **మానవ నిర్మిత కారణాలు:** పరిశ్రమలు, ధ్వనులు, వాహనాల శబ్దం, విమానాల శబ్దం, గనుల త్రవ్వకం, నగర ప్రదేశాల ధ్వనులు.

**శబ్ద కాలుష్య పరిణామాలేవనగా:** తాత్కాలికంగా లేదా శాశ్వతంగా చెవులు వినిపించక పోవుట, తలనొప్పి, ఆయాసం గుండెసంబంధ వ్యాధులు, మానసిక అస్వస్థత, దైహిక మార్పులు. నిద్రలేమి మొదలైనవి.

**శబ్ద కాలుష్యాన్ని నియంత్రించు విధానాలు:** నివాస స్థలములనుండి దూర ప్రదేశాలలలో పరిశ్రమలను స్థాపించుట, పరిశ్రమలలో శబ్ద నిరోధక గోడలను నిర్మించుట, సైరన్, హార్న్ మొదలైన శబ్దకారక ఉపకరణాలను అనవసరంగా వాడుటను నిలిపి వేయుట, విమానా శ్రయాలను నగరాలకు దూరంగా నిర్మించుట, పరిశ్రమలలో పనిచేయు కార్మికులకు శబ్ద నియంత్రణ పరికరాలను అందచేయుట, కఠోర శబ్దకాలుష్యం కలుగజేయు వాహనములను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకొనుట మొదలైనవి.

**విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల (Global Warming):** రోజులు గడిచిన కొద్ది భూమి ఉష్ణోగ్రత నిధానంగా పెరుగుతోంది. ఇటీవల కొన్ని సంవత్సరాలనుండి. వాతావరణ ఉష్ణోగ్రత కొద్ది ప్రమాణం లో పెరిగింది. దీనినే 'ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల (భూతాపం)' అంటారు. ఈ పెరుగుదలకు గ్రీన్ హౌస్ పరిణామమే కారణం. దీనివల్ల వాతావరణ పొరలు మార్పులు చెందుతున్నాయి. హిమనదులు కరుగుటవలన సముద్ర నీటి చుట్టం పెరుగుతుంది. ఉదా: హిమాలయాలు, ఆర్కిటిక్ మరియు అంటార్కిటకాలోని హిమరాశులు ఇప్పటికే కరుగుచున్నాయి.

**హరితగృహ పరిణామం (Greenhouse Effect):** భూమి సూర్యునినుండి శక్తిని వికరణ రూపంలో పొందుతుంది అలాగే భూమినుండి కూడా శక్తి బయటకు ప్రసరిస్తుంది. ఈ చర్యలవల్లనే భూమి పొందుతున్న శక్తి బయటకు పంపుతున్న శక్తుల మధ్య సమతుల్యం ఉంటుంది. ఇటీవల జైవిక ఇంధనాల వాడకం పెరిగి గ్రీన్ హౌస్ వాయువుల విడుదల ఎక్కువైంది. కార్బన్ డై అక్సైడ్, ఇతర గ్రీన్ హౌస్ వాయువులు భూమినుండి విడుదల అవుతున్న ఉష్ణోగ్రతను బయటకు పోకుండా మరియు పీల్చుకొని సేకరించుటవలన వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీనినే 'గ్రీన్ హౌస్ పరిణామం' అంటారు.

NOT TO BE REPUBLISHED ©KTBS

**ఓజోన్ పొర క్షీణించుట (Ozone layer Depletion):** వాతావరణంలోని సమశీతోష్ణవలయంలో (స్ట్రాటోస్పియర్) పలుచని ఓజోన్ వాయుపొర ఉంది. ఇది సూర్యునినుండి వచ్చే అత్యంత అపాయకారిగానున్న అతి నీలలోహిత (UV - Ultra Violet Rays) కిరణాలను పీల్చుకొని భూమి మీద అన్నిరకాల జీవరాశులను రక్షిస్తోంది. ఇటీవల కాలం లో వాయు నియంత్రకాలు (AC-Air Conditioners) రిఫ్రిజిరేటర్, స్టీయర్, డియోడ్రెంట్ మొదలైన వాటిని విపరీతంగా వాడటంవల్ల క్లోరోఫ్లోరో కార్బన్ (CFC) వాయువులు వెలువడి వాతావరణములోని ఓజోన్ పొరను పలునబరుస్తోంది. (నాశనం) చేస్తున్నాయి. ఇప్పటికే అం టార్కిటికా దగ్గర వాతావరణంలో ఓజోన్‌పొర పలుచగా (నాశనం) అవటాన్ని గమనించారు. ఈ విధమైన ఓజోన్ పొర పలుచగా అవ్వడం ఒజోన్ పొరలో రంధ్రం అవుతున్నది దీనిని అరికట్టుట భవిష్యతో తరాలవారు భూమి మీద నిర్భయంగా బ్రతకడానికి చాలా అవసరం.

**ఆమ్లవర్షం (Acid Rain):** వర్షం నీటిలో సల్ఫూరిక్ ఆమ్లం, కార్బన్ మోనాక్సైడ్ మొదలైన ఆమ్లాలు ఎక్కువగా ఉండుటను ''ఆమ్లవర్షం'' అంటారు. ఇలాంటి వర్షం అతి విషపూరితంగా ఉండి జలచరాల నాశనానికి కారణమవుతుంది. అంతేకాక ఆమ్ల వర్షంవల్ల అడవులు, వ్యవసాయ పంటలు, భవనాలు, స్మారక భవనాలు మొదలైనవి నాశనమవుతాయి.

ఆమ్ల వర్షాన్ని 'లేక్ కిల్లర్' అని కూడా అంటారు. ఐరోపా ఖండంలోని పోలాండ్, చెక్ రిజబ్లిక్, ఆగ్నేయ జర్మనీలు ఆమ్ల వర్షం వల్ల చెడు ప్రభావానికి గురి అయిన ప్రదేశాలు కావున వీటిని నల్ల త్రికోణం అంటారు.

**జీవ వైవిధ్యం:** ఒక భూ భాగంలో కనబడే అన్ని రకాల వృక్షజాతులు మరియు జీవ జాతులను అక్కడి 'జీవవైవిధ్యత' అంటారు. జీవ జాతుల సంఖ్య అక్కడి జీవవైవిధ్యతను ప్రతిబింబిస్తుంది. జీవవైవిధ్యత అతి ముఖ్యమైనది. ఇది పర్యావరణ నాణ్యతను కాపాడటమేగాక మానవుని ఉనికికి కూడా అవసరం.



భూమిని రక్షించండి, మాతృ గ్రహాన్ని కాపాడండి.

అత్యంత అపురూపమైన సస్యాలు ప్రాణులను కాపాడుటం జీవి వైవిద్యత సంరక్షణకు అత్యవసర ఈ జీవులకు అవసరమైన మంచి పరిసరాలను కల్పించడం వాటి సంరక్షణ కూడా ముఖ్యమైన విధానం.

భూమి సౌర వ్యూహంలో జీవులను కలిగివున్న ఏకైక గ్రహం మానవుని వివిధ కార్యకలాపాలవల్ల భూమిపై అనేక రకాళ మార్పులు జరుగుతాయి. అవి కష్టాలకు అపాయకరమైన అంశాలకు దారి తీయటం వల్ల భూమి భవిష్యత్ డోలాయమానంగా ఉంది.

© KTBS NOT TO BE REPUBLISHED

మన భూమిని 'రక్షించి'. మరియు 'మాతృ గ్రహాన్ని' కాపాడుకొనుటకు ప్రజలకు పర్యావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయటం, సహజవనరులను సరిగా వినియోగించడం. కాలుష్య నియంతన గురించి అవగాహన కల్పించుట, ఉపన్యాసాలు వ్యాసపోటీలు, చలనచిత్రాల ప్రవర్మనల ద్వారా చైతన్యాన్ని కల్పించి మన మాతృభూమిని పరిరక్షించడం అత్యవసరం.

## అభ్యాసాలు

**I. క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. పర్యావరణం అనగా నేమి?
2. జీవావరణ శాస్త్రాన్ని, నిర్వచించండి.
3. పర్యావరణ కాలుష్య రకాలను తెల్పండి.
4. జల కాలుష్యాన్ని అరికట్టడానికి తీసుకొన్న చర్యలేవి?
5. జీవవైవిధ్యత అనగానేమి?

**II. క్రింది పరికల్పనల (భావనలు) అర్థం రాయండి**

6. జీవావరణం
7. పర్యావరణ అసమతుల్యం
8. విశ్వ ఉష్ణోగ్రత పెరుగుదల
9. హరితగృహ పరిణామం
10. ఓజోన్ పొర క్షీణత (పలుచబడుట)
11. ఆమ్ల వర్షం

**III. గుర్తుంచు కోవలసిన అంశాలు.**

1. పర్యావరణ కాలుష్యం
2. పర్యావరణ దినోత్సవం
3. క్లోరో ఫ్లోరో కార్బన్స్ (CFC)
4. భూమిని రక్షించడం

**IV. కార్యాచరణం.**

1. విశ్వ ఉష్ణోగ్రత పెరుగదలవల్ల అగు పరిణామాల గురించి సమాచారాన్ని సేకరించండి మరియు ఆరికట్టుటకు తీసుకోవలసిన మార్గాలను వ్యక్తపరచండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

అర్థశాస్త్రం

# అధ్యాయం – 28

# అర్థశాస్త్ర మూల పరికల్పనలు

E5E2L7

**ఈ అధ్యాయం అధ్యయనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- అర్థశాస్త్ర మూలపరికల్పనలు.
- డిమాండ్, సరఫరా, పంపిణీ, ఉత్పాదన, అంతరిక సహ సంబంధం.
- దేశ ఆర్థిక అభివృద్ధి.
- శ్రమ

NOT TO BE REPUBLISHED @KTBS

అర్థశాస్త్రమును సులభంగా అర్థం చేసుకోలంటే వాటిలో ఎక్కువ వాడుకలోవున్న పారిభాషక పదాలను మనము అర్థం చేసుకోవాలి. ఇవి మన దిననిత్య జీవితంలో ఉపయోగించుకోవాలి. అయినా కూడా అర్థ శాస్త్రంలో వాటికి నిర్దిష్టమైన అర్థం మరియు వ్యాప్తివుంది. దానితో కొన్ని పరికల్పనలను సంక్షిప్తంగా అర్థం చేసుకోవడం అవసరం.

## డిమాండ్

డిమాండ్ అనేది కొనాలనే కోరిక మరియు డబ్బు ఖర్చుచేయు శక్తి ఉన్నప్పుడు మాత్రమే డిమాండ్ అనిపించు కొంటుంది. సరియైన ధరకు సరియైన కాలంలో కొను ఆర్థిక సరుకు ప్రమాణమే డిమాండ్. సామాన్యంగా ధర పెరిగినప్పుడల్లా డిమాండ్ తగ్గుతూ పోతుంది. ధర తగ్గినపుడల్లా డిమాండ్ పెరుగుతూ పోతుంది.

ఉత్పాదన రంగంలో డిమాండ్ ప్రభావం అతి ఎక్కువగా ఉంటుంది. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు సామాన్యంగా, ఉత్పత్తి, ఉద్యోగం, ఆదాయం మరియు సరఫరా అధిక మవుతుంది. జన జీవన విధానం ఉత్తమంగా ఉంటుంది. దేశ ప్రగతి అభివృద్ధిలో నడుస్తుంది. డిమాండ్ తక్కువైతే సామాన్యంగా ఉత్పాదన ఆదాయం మరియు సరఫరా తగ్గుతుంది. నిరుద్యోగం పెరుగుతుంది. జన జీవన స్థాయి తగ్గుత్తుంది. దేశ ప్రగతి తగ్గుతుంది. ఈ కారణంనుంచి డిమాండ్‌ను దేశ ప్రగతికి ప్రతీక అని పరిగణించబడింది.

## సరఫరా

మార్కెట్‌లో సరియైన ధరకు అమ్మడానికి సిద్ధంగావున్న సరుకు–సేవల ప్రమాణమే సరఫరా లేదా సప్లై. సామాన్యంగాధర పెరిగితే అమ్మకానికి వచ్చిన సరుకులు సేవల ప్రమాణం అధిక మవుతుంది. ఉత్పత్తి, ఉద్యోగం మరియు ఆదాయాలు పెరుగుతాయి. జన జీవన విధానం సమతుల్యమౌతుంది. దేశం ప్రగతి పథంలో నడుస్తుంది. ధరలు తక్కువైతే

అమ్మకానికి వచ్చిన సరుకు–సేవల ప్రమాణం తగ్గుతుంది. ఉత్పాదన మరియు ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగి జీవన విధానం తగ్గుతుంది. దేశ ప్రగతి క్షీణిస్తుంది. అయితే కొన్ని సందర్భాలలో ఈ నియమ ఉల్లంఘన జరిగి ధర ఏ విధంగావున్న సరఫరా ఒకే విధంగావుంటుంది.

డిమాండ్ మరియు ఆదాయంకు దగ్గర సంబంధం ఉంది. ఒక దానిలో అయ్యే పరిణామం తక్షణం మరొక దానిలో అవుతుంది. ఇది ధరల మూలకంగా వ్యక్తమవుతుంది. ఉదాహరణకు డిమాండ్ తక్కువైతే సరఫరాతక్కువై ధరలు తగ్గుతాయి. డిమాండ్ పెరిగితే సరఫరా పెరిగి ధర పెరుగుతుంది. ఆ విధంగా డిమాండ్ మరియు సరఫరాలు రెండు మార్కెట్‌లో వ్యవహారానికి రెండు ఆధార స్తంబాలు.

**ఉత్పత్తి**

అర్ధశాస్త్రంలో ఉత్పాధన అనేపదానికి విశాలమైన అర్థంవుంది. వీటిలో సరుకుల ఉత్పాదన మరియు సేవల ఉత్పాదన రెండు ఉన్నాయి. బయటికి ఉత్పత్తినుంచి సంపద సృష్టి అవునట్లు కనబడుతుంది. నిజంగా మానవుడు దేనిని క్రొతగా సృష్టించడం జరుగదు. నైసర్గికంగా దొరికే సంపదకు వినియోగం చేర్చడంవల్ల పని తొందరగా అవుతుంది. ఉత్పత్తి అనగా విశేష వినియోగం సృష్టి అని అర్థం చేసుకోవాలి. ఈ విధంగా ఉత్పత్తి అయిన సరుకులకు తగిన ధర ఉండాలి.

ఉత్పత్తి కార్య వినియోగం, రవాణా, వ్యాపారం మొదలైన కార్యచరణాలను కలిగివుంటుంది. ఉత్పత్తి అయిన సరుకులు సేవలు వినియోగదారుని చేతికి వెళ్ళినపుడు మాత్రం ఉత్పత్తి కార్యం పూర్తి అవుతుంది. ఈ పని ఆరంభం అంత్యంకావడానికి కొన్ని పరికరాలు సంపద అవసరం. అర్ధశాస్త్ర తజ్ఞరు ఉత్పత్తి భాగాలు అని పిలువడే ప్రకృతి, సంపద, శ్రమ, పెట్టుబడి మరియు పారిశ్రామికవేత్తల చేతికి లభించినపుడు, ఉత్పత్తి సాధ్యం కాదు. ఈ నాలుగు భాగాలు నిర్ధిష్ట ప్రమాణంలో ఒకటై సహకరిస్తే మాత్రం ఈ కార్యం సాధ్యం. కోట్ల జనం వినియోగదారుల క్షేమాభివృద్ధికోసం వేర్వేరు ప్రమాణంలో మరియు అనేక రకాలుగా ఉత్పాదన రంగంలో నిమగ్నమవుతున్నారు.

**వితరణ (పంపిణి)**

పంపిణి అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపం, ఇది ఉత్పాదక శక్తుల మధ్య ఉత్పాదక కారకాల ఫలితంగా జాతీయ ఆధాయంను పంపిణి వేయడంలో కీలకం. ఉత్పత్తి భాగాలు అయిన ప్రకృతి, సంపధ, శ్రమ పెట్టుబడి మరియు పారిశ్రామిక వేత్తల మధ్య పంచబడిన జాతీయ ఆధాయంకు క్రమంగా బాడుగ, కూలి, వడ్డి మరియు లాభం అని పేరు. ఆయా ఉత్పత్తి పాత్రప్రమాణ అనుసారంగా వితరణం అవుతుంది. డిమాండ్ మరియు సరఫరాల మధ్య సమతులనం కాపాడుకొని రావలసివుంటుంది. ఉత్పత్తికి అడ్డంకాలు లేకుండా ఉండాలి. ఏ ఉత్పాధన భాగానికి ప్రాదాన్యత ఉండరాదు. నిర్లక్ష్యం ఉండకూడదు. ఇది ఆర్థిక వ్యవస్థ సమతులన పెరగుదలకు అవసరం. ఉత్పాదన, డిమాండ్, సరఫరా, వినియోగ, ధరల స్థిరీకరణ మొదలైనవి వితరణ చేయటంవల్ల ప్రభావితమవుతుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

### వినియోగం

సరకు సేవలను సంతృప్తికరంగా ఉపయోగించడమే వినియోగం. ఈ విధంగా అనుభవించే సరుకు-సేవలు మంచివే అయివుండవచ్చు లేదా చెడ్డవి కూడా అయివుండవచ్చు. ఎప్పటివరకైతే మానవ కోరికలను తృప్తి పరచడానికి అవకాశంవుందో, అప్పటివరకు అవి నిరంతం అనుభవించబడుతాయి. ఆధునిక అర్థశాస్త్రలలో వినియోగంకు మహత్వ స్థానంవుంది.

**వినియోగం రెండు విధాలు:**

1. ఉత్పత్తికోసం ఉపయోగించే వస్తువులు సేవ.
2. సిద్ధం చేసిన సరుకు-సేవలను తృప్తి కరంగా ఉపయోగించడం.

''అంటే కోరిక అనగా వినియోగదారుని తృప్తి అని అర్థం''.

ఒకదేశం తక్కువ స్థాయి జీవన ప్రమాణం మరియు ఉద్యోగప్రమాణం ఆయా దేశాల వినియోగాల ప్రమాణాన్ని అవలంబిస్తుంది. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థవుండేది ప్రజలకోరికలను తృప్తి పరచడానికే, ఉపయోగించే చివరి కోరిక వినియోగం అవుతుంది. అనుభవించాలంటే ఉత్పాదించాలి మరియు వినియోగించాలి. ఉత్పత్తి చేసేది వినియోగదారులు కోసమే, అనుభవం పెరిగినపుడు ఉత్పత్తి మరియు ఆదాయం పెరిగి మంచిధర కూడా దొరికి సంపూర్ణ ఉద్యోగ అకాశాలు దొరుకుతాయి. వినియోగం తక్కువైతే ఉత్పత్తి, ఆదాయం మరియు ధరలు తగ్గి నిరుద్యోగ సమస్య తలెత్తుతుంది. వినియోగం మరియు ఉత్పత్తుల భాంధవ్యం కలిగివుంటాయి. ఇవి రెండు చేరి జాతీయ ఆదాయంపై ప్రభావం చూపిస్తాయి.

©KTRS NOT TO BE REPUBLISHED

### ప్రయోజనం (ఉపయుక్తత) (Utility)

అర్థశాస్త్రంలో ఎక్కువగా ఉపయోగించే పదాలలో ప్రయోజనం ఒకటి. మానవుని కోరికలను తృప్తి పరచు శక్తియే ప్రయోజనం. ప్రతక్షంగా మరియు పరోక్షంగా మానవుని కోరికలను తృప్తి పడిచే అన్ని సరకు సేవల వినియోగంను పొందివుంటుంది. అంటే దీన్ని తెలుసుకోవడం అసాధ్యం. ఇది వ్యక్తికి వ్యక్తికి మారుతూవుంటుంది. ఒక వ్యక్తికి అది ఒక్కో సమయంలో ఒక్కో రకంగా మారుతూ వుంటుంది. సాధ్య అభిరుచి మరియు ప్రయోజన వ్యత్యాసాలను కలిగివుంటుంది.

ప్రయోజనం తృప్తికాదు. సంతృప్తిని ఇచ్చే శక్తి తృప్తి వినియోగ పరిణామ అనగా వినియోగం లో ఉన్న సరుకు సేవలు మనకు తృప్తి నిస్తాయి. వినియోగం ప్రయోజనానికి సంబంధంలేదు. సామాన్యంగా రెండు పదాలను ఒకే అర్థంలో చూచినప్పటికి అవి సరికాదు. ఉదాహరణకు మాదక పదార్థాలను ఉపయోగించడంవల్ల ఏ ప్రయోజన లేకపోయిన ఉపయుక్తతను కలిగివుంది.

**అర్థశాస్త్రజ్ఞులు ఉపయుక్తతను నాలుగు విధాలుగా విభజించారు.**

1. ప్రధాన ఉపయుక్తత
2. ఆకారాల ఉపయుక్తత

3. సమయ ఉపయుక్తత

4. స్థల ఉపయుక్తత

**1) ప్రధాన ఉపయుక్తత :** మూల రూపంలో ఉపయోగించే సరుకు సేవలను ప్రధాన ఉపయుక్తతను కలిగి ఉంటుంది. ఉదా: నీరు, పండ్లు, గుడ్డు మొదలైనవి.

**2) ఆకారాల ఉపయుక్తత :** ప్రకృతి మనకు ఇచ్చిన పదార్థాలకు ఒక ఆకారంను ఇచ్చి ఉపయోగించడానికి అనుకూలంగా ఇవ్వడంవల్ల దానిని ఆకార ఉపయుక్తతను కలిగివుంటుంది. ఉదాహరణకు రాయికి ఇచ్చే విగ్రహ ఆకారం, చెట్లుకు వడ్రంగి ఇచ్చే కుర్చీ మరియు బల్లరూపం.

**3) సమయ ఉపయుక్తత :** ఏదైన ఒక సరుకును విస్తృతంగా దొరికే కాలంలో కూడబెట్టి ఆ వస్తువు చిక్కనప్పుడు కూడి బెట్టిన సరుకుల వెల ఎక్కువైతే సమయ వినియోగంను పొందివుంటుంది. ఉదాహరణకు మామిడికాయను వాటి కాలంలో కూడబెట్టి ఉరగాయ రూపంలో వేరేకాలంలో వాటిని వినియోగించుకోవడం.

**4) స్థల ఉపయుక్తత :** ఒక చోట ఎక్కువ లభించే వస్తువులను అవి దూర ప్రదేశాలకు సాగించి. వినియోగదారులకు దొరుకునట్లు చేయడంవల్ల. స్థళ ఉపయుక్తతను సృష్టించవచ్చు. ఉదాహరణ షిమ్లాలో ఆపిల్ పండును, కొడగులో నారింజ పండును బెంగళూరులో దొరుకునట్లు చేయడం.

**ధర**

డబ్బు రూపంలో వ్యక్తమయ్యే విలువే ధర. ఒక సరుకు లేదా సేవలకు బదులుగా ఇచ్చే డబ్బు ధర. వెల గల అధ్యయనానికి అర్ధశాస్త్రంలో ప్రముఖస్థానం కలదు అపరిమిత డిమాండ్ ఉన్నప్పుడు సరుకు సేవలను ఎక్కువ సంఖ్యలో వినియోగదారులకు పంచుటయే ఒక సమస్య. ఈ కర్తవ్యాన్ని ధర సులభం చేస్తుంది. డిమాండ్ మరియు సరఫరా సమీకరణాల వెల మాధ్యమంముఖ్యకర్తవ్యం.ఇలాంటిసమీకరణమైనధరలుసమానాంతరంలో ఉంటాయి.అప్పుడు డిమాండ్‌సరఫరాసమానంగావుంటుంది.సరుకు–సేవలకొరతమరియుఎక్కువగాఉండవు.ఒకవేళ డిమాండ్ మరియు సరఫరాల మధ్య వ్యత్యాసం ఉంటే సరకు సేవల ధరకూడా వ్యత్యాస మవుతుంది. అయితే కాలక్రమేణ ఈక్విటిల యొక్క మరొక స్థాయి స్థిరంగా ఉంటుంది. అప్పుడు డిమాండ్ మరియు సరఫరా మరియు ధర సమీకరణమవుతుంది. ఆ విధంగా ధర నిర్ధారణలో డిమాండ్ మరియు సరఫరాల పాత్ర చాలాముఖ్యమైనవి.

**లాభం**

సామాన్య భాషలో ఉత్పత్తికి అయిన ఖర్చును తీసి వేసిన తరువాత మిగిలిన ధనమే లాభం. అయితే అర్ధశాస్త్ర ప్రకారం శాస్త్రవేత్తల ఉత్పత్తి కార్యానికి చేసిన సేవకు బదులుగా పెట్టుబడిదారుడు సంపాదించిన ప్రతిఫలమే లాభం. ఇది ఉత్పాదనకు సహాయం ధనం, కూలి మరియు వడ్డీని ఇచ్చిన తరువాత మిగిలిన డబ్బు. ఈ విధంగా మిగిలిన డబ్బు ఎక్కువగా ఉండవచ్చు లేదా తక్కువగా ఉండవచ్చు కొన్ని సార్లు మిగలకపోవచ్చు. పెట్టుబడిదారులే లాభ నష్టానికి జవాబ్దారులు.

NOT TO BE REPUBLISHED ©KTBS

ఆర్థిక క్షేత్రంలో లాభానికి ఎక్కడలేని మహత్వం ఉంది. అన్ని ఆర్థిక కార్యచరణలకు లాభ సంపాదన ఉద్దేశ్యం మూలం. లాభం పెరిగినంతల్లా ఆర్థిక కార్యాచరణలు పెరుగుతాయి. జాతీయ ఆదాయము త్వరితగతమవుతుంది. లాభం తక్కువ అయినప్పుడు ఆర్థిక కార్యచరణాలు తక్కువ అవుతాయి. జాతీయ ఆదాయము కుంటుపడుతుంది.

**సహకారం**

అర్థశాస్త్రంలో సహకారానికి విశేషమైన స్థానంవుంది. ఒక విధమైన ఉద్యమ వ్యవస్థ అయిన, దీనిని జీవన విధానమని పరిగణిస్తారు. నిర్లక్షితరాద, ప్రభావంలేని, సాధన ఉన్న సామాన్య ప్రజలకు సహకారం దారిదీపమవుతుంది. కలిసి సంపాదన అనేది శ్రీమంతులకు, ప్రతిభావంతులకు ఉన్న అనుకూలాలను సామాన్యులు కూడా కలగడానికి సాధ్యం అనేది సహకార పద్ధతి సాధించి చూపిస్తుంది. ఈ పద్ధతి ఎవరిని శోషించడం జరగదు.

సహకార పద్ధతి ప్రజల స్వఇష్టతో కూడి సమానత ఆధారం మీద. తమ ఆర్థిక రక్షణకు సంపాదన ఉండే ఒక అసామాన్య వ్యవస్థ. స్వ సహాయంనుంచి సాధించేది దీని ముఖ్య లక్ష్యం. ఇక్కడ పోటికి అవకాశం లేదు. అన్ని వ్యవహారాలను సభ్యులే చూచుకొని లాభాన్ని పంచుకొని లాభంను, సభ్యులు కొన్న సరుకుధర ఆధార మీద ఇవ్వబడుతుంది. మధ్యవర్తులకు ఇక్కడ అవకాశం లేదు. శోషణకు అవకాశం లేదు, ఎన్నికో బడిన నిర్దేశకులు సంస్థ వ్యవహారాలను చూచుకొంటారు. ఇక్కడ సభ్యులు యజమానులు మరియు కార్మికులు కూడా అయివుంటారు.

''ప్రతి ఒక్కరికోసం అందరూ, అందరికోసం ప్రతిఒక్కరు'' అనేదే సహకార సంఘ మంత్రం, షేర్లు ఎన్నివున్నా ప్రతి షేరుదారులకు ఒక్కటే ఓటు కలిగివుంటారు. అంతేకాక ఒక వ్యక్తి తీసుకోవాలనుకున్న షేరుల సంఖ్యకు కొంత మితి ఉంటుంది. కావలసినప్పుడు సభ్యుడే, వద్దు అనుకున్నప్పుడు వదిలే స్వాతంత్రమువుంటుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

**జాతీయాదాయము**

ఒకదేశం ఒక ఏడాది కాలంలో ఉత్పత్తి చేసిన మొత్తం సరుకులు మరియు ద్రవ్యవిలువ సేవల మొత్తాన్ని జాతీయాదాయం అంటారు.

దేశముకూడా ఒక వ్యక్తి మాదరిగా ఆదాయంను సంపాదిస్తుంది. దీనినే జాతీయ ఆదాయము అంటారు. ఇది దేశంలోని అన్ని ఉత్పాదన క్షేత్రాల నుంచి వచ్చే వార్షిక ఆదాయం మొత్తం. జాతీయ ఆదాయంను కొలవడం కష్టం. అందులో కూడా అభివృద్ధి చెందుతున్న దేశాలలలో ఇది ఒక పెద్ద సమస్య అయింది.

జాతీయ ఆదాయము పరిమాణం. ఉత్పత్తి మీద ఆదారపడి ఉంటుంది. ఉత్పత్తి ఎక్కువైతే జాతీయ ఆదాయం పెరుగును. వృద్ధి చెందుతున్న జాతీయ ఆదాయము దేశ అభివృద్ధి మరియు

జన జీవన స్థాయిని చూపిస్తుంది. పెరుగుతున్న జాతీయ ఆధాయం దేశ అభివృద్ధికి సంకేతం, తగ్గుతున్న జాతీయ ఆదాయం ఆర్థిక దుస్థితికి మరియు జనజీవన విధానం క్రింది స్థాయిని చూపిస్తుంది. ఈ కారణం చేత అన్ని దేశాలు తమ జాతీయ ఆదాయంను పెంచుకోవడానికే, ఎప్పుడూ ప్రయత్నిస్తునేవుంటాయి.

**తలసరి ఆదాయము**

ఒక దేశ జాతీయ ఆదాయంను ఆ దేశ మొత్తం జనాభాతో భాగించినపుడు వచ్చే ఆదాయమును తలసరి ఆధాయం వస్తుంది. ఈ జాతీయ ఆదాయం పెరిగితే తలసరి ఆదాయం పెరుగుతుంది. జన జీవన విధానము కూడా పెరుగుతుంది. దీని ద్వారా ప్రజలు సంతోషకరమైన జీవనంను సాగిస్తారు.

జాతీయ ఆదాయం తక్కువైతే తలసరి ఆదాయం కూడా తక్కువవుతుంది. జన జీవన విధానం కుడా క్రింది స్థాయికి చేరుకుంటుంది. పేదరికం మరియు అనారోగ్యం వ్యాపించి ప్రజాజీవనం కష్టతర మవుతుంది. వివిధ దేశాల ప్రజల తలసరి ఆదాయం పోల్చి చూస్తే ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి మరియు జన జీవన విధానము తెలుసుకోవచ్చు. దీనినుంచి మన స్థితిగతుల స్పష్ట చిత్రాన్ని చూసుకోవచ్చు.

**శ్రమ**

శ్రమించాలి, కూడబెట్టాలి జీవన విధానాన్ని ఉత్తమ పరుచుకోవాలి అనేది మానవుని సహజగుణం. ఈ శ్రమ శారీరకంగా వుండవచ్చు లేదా మానసికంగా వుండవచ్చు. త్రవ్వడం, దున్నుట, భారాన్ని మోయుట యంత్రాలను నడుపుటలాంటి పని చేసేవి దైహిక పనికి ఉదాహరణ. అధ్యాపకుడు, విజ్ఞాని, న్యాయవాది మొదలైనవారి పని మానసిక శ్రమకు ఉదాహరణ. శారీరక శ్రమకు దైహిక శక్తి అవసరం, మానసిక శ్రమకు బుద్ధి శక్తి ఆవశ్యకం. అభి వృద్ధి చెందిన దేశాలలో విద్యావంతులు సంఖ్యా అధికంగావుండి వారంత శ్రమపడతారు.

మేలు కీలు అనే భావం ఉండకూడదు, సమాజ సహ బేదం చేయకూడదు. రెండు వర్గాల పనివారికి సమాన గౌరవం ఉండాలి, దైహిక శ్రమ తక్కువ, మానసిక శ్రమ ఉత్తమం అనే భావన ఉండకూడదు.

మహాత్మాగాంధీజీగారు శ్రమ మహత్వం గురించి అనంతమైన విశ్వాసం కలిగివుండేవారు దీనిని వారు చేసి చూపించారు. వారికి జాతీయ అధక్షునితో మాట్లాడుట ఎంత ముఖ్యమో చెత్త ఊడ్చేవారితో మాట్లాడటం అంతే ముఖ్యమైనది.

అనేకమంది విద్యావంతులు, మానసిక శ్రమను ఉపయోగిస్తారు. విద్యావంతులందరికి ఉద్యోగాలు దొరకడం కష్ట సాధ్యం. శారీరక శ్రమ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగావున్నాయి. మేలు–కీడు అనే బేధభావాన్ని వదలి తనకు లభించిన ఉద్యోగాన్ని చేయడానికి సిద్ధంగావుండాలి,

©KTBS NOT TO BE REPUBLISHED

అప్పుడు శ్రమ మహత్వం గురించి తెలుసుకోవచ్చు, సమాన భావన అనేది అర్థమవుతుంది. దేశాన్ని నిర్మించే విధానం సాధ్యమవుతుంది.

## అభ్యాసాలు

**I. క్రింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. డిమాండ్ పెరిగితే ఉత్పత్తి ______________
2. సరుకు–సేవలను సంతృప్తికరంగా ఉపయోగించేది ______________
3. ఒకదేశ ఆదాయంను దేశ మొత్తం జనసంఖ్యతో భాగిస్తే లభించేది ______________
4. లారీల నుండి సరుకులను దించెడి పనిలో నిమగ్నం కావడం ______________ విధపు శ్రమ
5. పాఠశాలలో పిల్లలకు విద్యాభ్యాసం చెప్పె ఉపాధ్యాయులు ఈ శ్రమకు ఉదాహరణ ______________

**II. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

6. అర్ద శాస్త్రంలో డిమాండ్ అనగా అర్థమేమి?
7. ఉత్పాధన క్షేత్రంలో డిమాండ్ ప్రభావమేమి?
8. వితరణ అనగానేమి?
9. వితరణ సమర్థవంతమైన విధంగా చేయు విధానమేమి?
10. జాతీయ ఆదాయం మరియు తలసరి ఆదాయం మద్యగల వ్యత్యాసాలను తెల్పండి.
11. శ్రమ మహత్వం గురించి రాయండి.

**III. కార్యాచరణలు.**

1. మీ పాఠశాల సమీపంలో గల మార్కెట్‌కు పోయి ధరల హెచ్చు తగ్గుల వలన కోరికలు హెచ్చు–తగ్గులు అవుతుంటాయి అనేదానిని గమనించండి?
2. పాఠశాల గ్రంథాలయానికి వచ్చే పత్రికలను చదివి ప్రతిదినం ఆర్థిక రంగంలో జరిగే వైవిధ్యాలను గమనించండి?

* * *

@KTBS NOT TO BE REPUBLISHED

వాణిజ్య అధ్యయనం

# అధ్యాయం – 29

# వివిధ వాణిజ్య సంస్థలు – ఆవిర్భావం

H4J9S6

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- వాణిజ్య సంస్థల రకాలు.
- భాగస్వామ్య సంస్థల స్వరూపాలు, ప్రయోజనాలు, నిష్ప్రయోజనాలు.
- భాగస్వామ్య సంస్థలను నమోదంచేయు పద్ధతిని.
- భారతదేశంలో హిందూ ఉమ్మడి వాణిజ్య కుటుంబాలు.

ఇప్పుడు మనం వివిధ రకాల వ్యాపార సంస్థలను చూస్తున్నాము. వాటిని నాలుగు విధాలుగా విభజించవచ్చు. అవి ఏవనగా.

1. ప్రైవేటు రంగ వ్యాపార సంస్థలు (Private Sector Business)
2. ప్రభుత్వ రంగ వ్యాపార సంస్థలు (Public Sector Business) organisations)
3. ఉభయ రంగ వ్యాపార సంస్థలు (Joint Sector Business organisations)
4. ప్రభుత్వ స్వామ్య వ్యాపార సంస్థలు (Public Utilities)

ఈ అధ్యాయం మరియు తరువాత అధ్యాయంలో ప్రైవేటు రంగ సంస్థలోని రెండు ప్రధాన రంగాలైన చిన్న తరహా సంస్థలు, పెద్దతరహా సంస్థల గురించి క్లుప్తంగా అధ్యయనం చేసుకుందాం.

**చిన్న తరహా సంస్థలలో ముఖ్యమైనవి.**

1) ఏకవ్యక్తి యజమాన్య సంస్థలు (Sole Trading Concerns)

2) భాగస్వామ్య సంస్థలు (Partnership Firms)

3) అవిభక్త హిందూ కుటుంబ సంస్థలు (Hindu and divided family firms)

### 1) ఏక వ్యక్తి యజమాన్య సంస్థలు (Sole Trading Concerns)

ఈ సంస్థలు ఒకే ఒక వ్యక్తి చేత నిర్వహించపడతాయి. అతనే యజమాని, వ్యవస్థాపకడు, నిర్వాహకుడు, మూలధనాన్ని సమకూర్చువాడు, నష్టాన్ని భరించే వ్యక్తి కూడా అతనే.

@KTBS NOT TO BE REPUBLISHED

**లక్షణాలు:** ఈ సంస్థలు అతిప్రాచీనమైనవి. సరళమైనవి. వీటిని సులువుగా స్థాపించవచ్చు. వీటి యజమాన్యం ఒకే ఒక వ్యక్తి చేతిలో ఉంటుంది. ఈ సంస్థల యజమాని లాభం కోసం పని చేయడం జరుగుతుంది. ఈ సంస్థల నిర్వాహకులు తమ సొంత మూలధనాన్ని పెట్టుబడిగా పెట్టి, నైపుణ్యాన్ని ఉపయోగించి వ్యవహారాన్ని నడిపిస్తాడు, వీటిని స్థాపించడానికి, లేదా మూసివేయడానికి ఎలాంటి చట్టాలు, నిబంధనలు లేవు. ఈ సంస్థలలో కలిగే నష్టాన్ని యజమాని భరించాలి. వీరుతమ కుటుంబ సభ్యుల సహకారాన్ని తీసుకుంటారు. కొన్ని సందర్భాలలో తమ సహాయానికి పనివారిని నియమించుకుంటారు. సాధారణంగా ఈ సంస్థలు ప్రమాణంలో అల్పప్రమాణంలో ఉంటాయి. అయితే ఇటీవల కాలంలో అధిక ప్రమాణంలో కూడా ఈ సంస్థలు స్థాపించబడ్డాయి.

**ఏకవ్యక్తి యాజమాన్య సంస్థల ప్రయోజనాలు:**

1) ఈ సంస్థలను ప్రారంబించడానికి ఎలాంటి చట్టాలు నిబంధనలు లేవు
2) తన స్వంత మూలధనంచే స్థాపించవచ్చు.
3) దెనందిన వ్యవహారాలను నిర్వహించడం ఎలాంటి కష్టం కాదు.
4) ఈ సంస్థలలో ఆర్జించే లాభాన్ని అతనొక్కడే అనుభవిస్తాడు. వ్యాపార సంస్థ నిర్వహణను స్వయంగా చూచుకుంటది.
5) వినియోగదారునితో నేరుగా సంబంధాన్ని కలిగివుంటాడు,
6) అనేక సామాజిక సేవలందిస్తాడు.
7) ఉద్యోగ అవకాశాల్ని కల్పించి.
8) సంస్థలు, సంపదను, ఆర్థిక కార్యాకలాపాలను సమానంగా పంచడానికి దోహదపడతాయి.
9) వినియోగదారునికి కావలసిన దైనందిన ఇష్టాయిస్టాలకు అనుగుణంగా వస్తువులను సరఫరా చేస్తారు.
10) ప్రభుత్వానికి తగిన సమయంలో పన్ను చెల్లిస్తారు.

**ఏకవ్యక్తి యజమాన్య సంస్థల లోపాలు :** ఈ సంస్థలు కొన్ని పరిమితలకు దూరంగా ఉండవు. వాటిలో ముఖ్యమైనవి –

1) పెట్టు బడి పరిమితంగా ఉంది, పెద్దగా అభివృద్ధి చేయడానికి కష్టమవుతుంది.
2) పాలనా నైపుణ్యాలు పరిమితముగా ఉంటాయి.
3) ఎల్లప్పడూ ఒకరికంటే ఇద్దరు లేదా ఎక్కువ మంది వ్యక్తులు నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

© KTBS NOT TO BE REPUBLISHED

4) నష్టమంతయు లేదా బాధ్యతలను ఒకడే భరించాల్సి ఉంటుంది.

5) యజమాని మరణం లేదా దివాలావలన సంస్థను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**2) భాగస్వామ్య వ్యాపార సంస్థలు (Partnership Firms):** ఏక వ్యక్తి యజమాని సంస్థలోని పరిమితులును నివారించుటకు వివిధరకాల సంస్థలు ఉద్భవించాయి వాటిలో భాగస్వామ్య వ్యవహార సంస్థ అందులో ఒకటిగా పేర్కొనవచ్చు. ఈ సంస్థలో ఒకరికన్నా ఎక్కువమంది కలిసి వ్యాపారం చేస్తారు. భాగస్వామ్య వ్యాపారసంస్థలను ప్రారంభించుటకు మరియు నిర్వహించుటకు 1932 భారత భాగస్వామ్య చట్టం ప్రకారం ఈ సంస్థ స్థాపన, నిర్వహణ జరుగుతుంది. ఈ చట్టం సెక్షన్-4 ప్రకారం అందరూ చేసే లేదా అందరుగాని అందరి తరపున కొందరుగాని వ్యాపారం చేస్తూ లాభాలు పంచుకోవడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య ఉన్న సంబంధమే భాగస్వామ్యం. ఈ సంస్థ వ్యాపారానకి గరిష్ఠ సభ్యుల సంఖ్య బ్యాంకింగ్ వ్యవహారమయితే 10 మంది. మరియు సాధారణ భాగ స్వామ్య ఇతర వ్యవహారాలతై 20 మందికి మించి ఉండరాదు. ఈ సంస్థలను భాగాస్వామ్య సంస్థలని, నిర్వహించే వారిని భాగస్వాములు, భాగస్థులు అంటారు.

**భాగస్వాములు లేదా భాగస్తుల రకాలు:** భాగస్తులలో అనేక రకాలున్నాయి. సాధారణంగా ఈ క్రింది భాగస్తుల రకాలను మనం చూడవచ్చు.

1. **క్రియాశీల లేదా సక్రియాత్మక భాగస్వాములు:** దీనిలో భాగస్తులందురు, మూలధనాన్ని సమకూరుస్తారు. లాభా, నష్టాలను భాగస్తులందరూ నిర్దిష్ట నిష్పత్తి ప్రకారం పంచుకొంటారు. సంస్థ దైనందిన లావాదేవిలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.

2. **తటస్థ లేదా నిష్క్రియ భాగస్తులు:** వీరు మూల ధనాన్ని సమకూర్చుతారు, అయితే దైనందిన కార్యకలాపాలల్లో పాల్గొనరు. ఒప్పందం ప్రకారం లాభ, నష్టాలను వాటాల ప్రకారం పంచుకుంటారు. అలాగే బాధ్యతలను కూడ కలిగివుంటారు.

3. **నామమాత్ర భాగస్తులు:** వీరు మూలధనాన్ని సమకూర్చరు. నిజ జీవిత కార్యకలాపాలలో పాల్గోనరు లాభాలను పంచుకోరు అయితే సంస్థ చేసిన అప్పులకు వాటా ప్రకారం బాధ్యత వహిస్తారు.

4. **మైనరు భాగస్తులు:** 18 సంవత్సరాలు వయస్సులోపల వున్నవారు, భాగస్తులుకావడానికి వీలులేదు. కాని భాగస్తులందరి అంగీకారంతో ఒప్పందం ప్రకారం సంస్థ అభివృద్ధిని, దృష్టిలో పెట్టుకొని, మైనరులను భాగస్తులుగా చేర్చుకొనవచ్చు. వేరు

NOT TO BE REPUBLISHED @KTBS

లాభాలను మాత్రం వాటా ప్రకారం పంచుకోగలరు వారు సంస్థ నష్టాలకు బాధ్యులు కారు. కొత్తగా ప్రారంబించే సంస్థలో మైనరులను భాగస్తులుగా చేర్చుకోవడానికి అవకాశం లేదు.

ఈ పైన తెలిపిన రకాలే కాకుండా రహస్య భాగస్తులు, పరిమిత భాగస్తులు, పాక్షిక భాగస్తులు మొదలగువారు లాభాల్లో మాత్రమే పాలుపంచుకుంటారు.

**భాగస్వామ్య ఒప్పందం (Partnership Deed)**

ఇది సాధారణంగా లిఖిత పూర్వకంగావుంటుంది. కాని కొన్ని సందర్భాలలో నోటి మాటగాగాని వుండవచ్చు. ఈ లిఖిత ఒప్పందం, దస్తావేజు కాగితంపై వ్రాయడం జరుగుతుంది మరియు ఈ ఒప్పందం ఒక సంస్తకు, మరో సంస్థకు వ్యత్యాసం ఉంటుంది. సాధారణంగా ఈ ఒప్పందంలో ఉన్న అంశాలు ఏవనగా; భాగ్యస్వామ్య సంస్థపేరు, భాగస్తులపేర్లు, భాగస్తుల చిరునామాలు, వ్యవహారం చేసే స్థలం, వ్యవహార స్వరూపం, సంస్థకు బ్రాంచీలు ఉన్నచో వాటి వివరాలు, ప్రారంభ తేది, భాగస్తుల మూలధన వివరాలు, లాభ నష్టాలను పంచుకొనే నిష్పత్తి, భాగస్తుల భాధ్యతలు పనివిభజన, కొత్త భాగస్తులను ఒక వేళ చేర్చుకోవలసి వస్తే అనుసరించాల్సిన నిబంధనలు, భాగస్తులు ఎవరైన నిష్క్రమించితే లేదా చనిపోతే పునర్విలువ (Good Will) నిర్ణయించే విధానం, భాగస్తుల మధ్య తగాధా వచ్చినపుడు వాటిని పరిష్కరించుకొనే విధానం మొదలగునవి.

©KTBS NOT TO BE REPUBLISHED

**భాగస్వామ్య సంస్థ ప్రయోజనాలు:**

1. **సులుభ నిర్మాణం:** భాగస్వామ్య సంస్థను ప్రభుత్వం వద్ద నమోదు చేయటం ఖచ్చిత నిర్బందం సరికాదు. వారి ఐచ్చికం. ఈ వ్యవహారానికి చట్ట పరమైన ఎలాంటి నిబంధనలు ఉండవు. అందువలన ఈ సంస్థలను సులువుగా స్థాపించవచ్చు.
2. **ఎక్కువ మూలధనం:** ఈ సంస్థల్లో ఇద్దరు లేదా ఎక్కువ మంది కలసి వ్యాపారం చేస్తారు. భాగస్థులు ఎక్కువ మంది కాబట్టి మూల ధనం ద్వారా అధిక నిధులు లభ్యమవుతాయి.
3. **ఎక్కువ నైపుణ్యం:** ఈ సంస్థల్లో ఒక్కరి కన్నా ఎక్కువమంది. భాగస్తులుంటారు. కావున పని విభజనకు చాలా అవకాశంవుంటుంది. కాబట్టి సమర్థత, నైపుణ్యంతో పని జరుగుతుంది.
4. **విశ్వాసం:** ఈ సంస్థల్లో భాగస్తుల భాధ్యత అపరిమితం, ఇది సంస్థపైగల విశ్వాసాన్ని ఎక్కువ చేస్తుంది.
5. **నష్ట పరిమాణ పంపకం :** భాగస్వామ్య సంస్థలో నష్టం ఏర్పడితే సంస్థల్లో లాభా నష్టాలను భాగస్తులందురూ, నిష్పత్తి రూపంలో పంచుకుంటారు, కావున నష్టం ఏ ఒకరిపైన పడదు.

6. **వ్యవహార రహస్యం:** ఈ వ్యాపారంలో వ్యవహారిక వివరాలను బయటికి వెల్లిడించ వలసిన అవసరం లేదు, కావున వ్యాపార రహస్యాలు రహ్యంగావుంటాయి.

7. **సులువుగా రద్దు:** ఈ సంస్థను సులువుగా రద్దు చేయవచ్చు. ఏ భాగస్వామి అయినా ద్వారా లేదా 14 రోజుల వ్యవధితో భాగస్తులకు నోటీసు ఇవ్వవచ్చు. లేదా ఇతర భాగస్వాముల సమ్మతి ఆధారంగా రద్దంచేయవచ్చు.

**భాగస్వామ్య వాణిజ్య సంస్థ లోపాలు :**

1. కొన్ని సందర్భాలలో భాగస్తుల మధ్య అంగీకారం కుదరక వారి మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడతాయి.
2. చట్టం ప్రకారం భాగస్తుల సంఖ్య గరిష్ట పరిమితివుంటుంది. అందువలన వారు తెచ్చే పెట్టుబడి తక్కువగావుంటుంది.
3. ఈ సంస్థలో నష్టాల బాద్యత అపరిమితమై ఎక్కువమంది భాగస్తులుగా చేరడానికి ముందుకు కారు.
4. కొందరు భాగస్తులు అజాగ్రతతో లేదా తెలివి తక్కువ ఆలోచనతో, నిర్ణయాలను తీసుకుంటారు. అందువలన సంస్థలు అభివృద్ధి చెందవు.
5. భాగస్తుని రమణ మరణం లేదా దివాలా మొదలగు సందార్భాలలో భాగ స్వామ్య సంస్థను రద్దు చేయాలి. అందువలన భాగస్వామ్యంలో అస్తిరత్వం చోటు చేసుకుంటుంది.
6. ఇతర భాగస్తుల సమ్మతి లేనిదే ఒక భాగస్తుడు తనవాటాలను బదిలి చేయడానికి వీలులేదు.
7. భాగ స్వామ్య సంస్థపై పర్యవేక్షణ తక్కువ అందువలన ఈ సంస్థలో లెక్కలు ప్రకటించరు, అందువలన ప్రజలకు దీని పై విశ్వాసం తక్కువ.
8. దీనిలో ఎక్కువ మంది భాగస్తులుండటంవల్ల. వ్యాపార రవాస్యాలు గోప్యంగా ఉండడానికి అవకాశం తక్కువ.

**భాగస్వామ్య సంస్థల నమోదు (Registration of Partnership Firms)**

ఏక వ్యక్తి యజమాన్య సంస్థలకు నమోదు అవసరం లేదు, కాని 1932 భారత భాగస్వామ్య చట్టం ప్రకారల భాగస్వామ్యసంస్థల నమోదకు అవకాశం కల్పించింది. అయితే ఇది తప్పని సరికాదు ఈ సంస్థల నమోదు వ్యవహారం పూర్తిగా భాగస్తుల-ఇష్టా ఇష్టాలమీద ఆధారపడి యుంటుంది. నమోదును ఏ సమయంలోనైన చేసుకోవడానికి అవకాశంవుంది. నమోదు

@KTBS NOT TO BE REPUBLISHED

చేయించాలనుకుంటే నిర్ణీత ధరఖాస్తు పత్రములో భాగస్వామ వివరాలు నింపి, నిర్ణిత రుసుం చెల్లించి ప్రభుత్వ రిజిస్టారు వద్ద దాఖాలు చేయాలి. రిజిస్టారు ఈ వివరాలను పరిశీలించి సంతృప్తి చెందితే సంస్థకు నమోదు పత్రం ఇస్తారు.

**భాగస్వామ్య సంస్థ నమోదు చేయడంవల్ల ప్రయోజనాలు:**

- నమోదు అయిన సంస్థ నూరు రూపాయల పైబడి అప్పు వసుల కోసం బయటి వ్యక్తి (మూడవ వ్యక్తి) పై న్యాయాలయంలో అర్జీ చేయవచ్చు.
- నమోదు అయిన సంస్థలు అప్పు వసూలు కోసం ఇతర భాగస్తులపైన దావా చేయవచ్చు.
- నమోదు కాని సంస్థ విరుద్ధంగా లేదా వాటి భాగస్తుల విరుద్ధంగా మూడవ వ్యక్తి అర్థ చేయవచ్చు.
- నమోదు కాని సంస్థ లేదా భాగస్థుల విరుద్ధంగా భాగస్తుడు ఎవరైన సంస్థ రద్దుకు లేదా లావాదేవీల తీర్మానం కోసం న్యాయలయంలో ధావా వేయవచ్చు.

**3) హిందూ ఉమ్మడి కుటుంబ వాణిజ్య సంస్థలు:** ఈ రకమైన వ్యవహార సంస్థలు భారతదేశంలో మాత్రమే ఉన్నాయి. హిందూ న్యాయసూత్రలు దీనికి వర్తిస్తాయి. నిరంతరంగా మూడు తరాల పురుషులు ఈ వ్యవహార సంస్థలో సభ్యులవుతారు. ఈ సంస్థలు హిందూ కుటుంబంలోని అందరి పురుషులతో కూడివుంటాయి. ఇందులో సభ్యత్వం పుట్టుకతోనే వస్తుంది. ఉమ్మడి కుటుంబం లోని అందరికంటే పెద్ద వాడైన పురుషుడు కార్యకాలపాలను వ్యవహరిస్తాడు. ఇతనిని 'కర్త' అని అంటారు. వ్యాపారాన్ని నిర్వహించే హక్కు కుటుంబ సభ్యులందరికివున్నప్పటికి పరిపాలనా మాత్రం 'కర్త'కు మాత్రమే ఉంటుంది. ఇతర సభ్యుల భాధ్యతవారి పెట్టుబడి పరిమితిపై ఆధార పడియుంటుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

## అభ్యాసాలు

**I. ఈ క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఒకే ఒక వ్యక్తి వ్యాపార సంస్థను ______________ అని అంటారు.
2. భాగస్వామ్య సంస్థలను నడపడానికి ______________ సంవత్సరంలో భాగ స్వామ్య సంస్థ చట్టాన్ని ప్రవేశపెట్టారు.
3. ఆర్థిక వ్యవహారాలను నిర్వహించు భాగ స్వామ్య సంస్థలో ______________ గరిష్ట సభ్యుల సంఖ్యకు పరిమితమై ఉంటుంది.

4. హిందూ ఉమ్మడి కుటుంబం వాణిజ్య సంస్థలో పర్యవేక్షణను నిర్వహించే వారిని ________________ అని అంటారు.

5. భారత దేశంలో మాత్రం ఉండే చిన్న ప్రమాణ వ్యవహార సంస్థ ________________

**II. క్రింది ప్రశ్నలకు ఒకటి-రెండు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.**

6. చిన్న ప్రమాణ వ్యవహార సంస్థలలో ముఖ్యమైనవి ఏవి?

7. చిన్న ప్రమాణ వ్యవహార సంస్థలు వినియోగదారునికి ఎలా ఉపయోగ పడుతాయి.

8. భాగస్వామ్య సంస్థ అనగానేమి?

9. నిష్క్రియ (తటస్థ) భాగస్తులు అనగా ఎవరు?

10. భాగస్వామ్య సంస్థను సులువుగా ఎలా రద్దు చేయవచ్చో రాయండి?

**III. క్రింది ప్రశ్నలకు సరైన విధంగా సమాధానాలు వ్రాయండి?**

11. ఏక వ్యక్తి యజమాన్య సంస్థ యొక్క ఏవేని నాలుగు ప్రయోజనాలు రాయండి.

12. ఏక వ్యక్తియజమాన్య సంస్థ యొక్క ఏవేని నాలుగు దోషాలు రాయండి.

13. భాగస్వామ్య సంస్థలు ఎలా ప్రారంభ మౌతాయో క్లుప్తంగా వివరించండి.

14. భాగస్వామ్య సంస్థల వివిధరకాల భాగస్తులను తెల్పండి.

15. భాగస్వామ్య సంస్థల ఏవేని నాలుగు ప్రయోజనాలు రాయండి.

16. భాగస్వామ్య సంస్థల ఏవేని నాలుగు దోషాలను రాయండి.

17. భాగస్వామ్య సంస్థలను నమోదు చేయడంవల్ల కలుగు ప్రయోజనాలు ఏవి?

18. హిందూ ఉమ్మడి కుటుంబ పద్ధతి వాణిజ్య సంస్థ గురించి రాయండి.

**IV. కార్యాచరణం.**

1. ఉత్తమంగా ప్రచురితమైన ఏవైన రెండు వ్యాపార ప్రకటనలను సేకరించండి.

*   *   *

@KTBS NOT TO BE REPUBLISHED

# అధ్యాయం – 30

# పెద్ద ప్రమాణ వాణిజ్య సంస్థలు

Y4N7T2

**ఈ అధ్యాయం అభ్యసనం తరువాత క్రింది అంశాలను తెలుసుకుంటారు.**

- పెద్ద పరిమాణ వాణిజ్య సంస్థలు.
- సహకార సంఘ లక్షణాలు, విధానాలు, ప్రయోజనాలు మరియు దోషాలు.
- వాటాదారుల సంస్థల ఉనికి, విధానాలు, నిర్మాణం, అనుకూలాలు మరియు అనానుకూలాలు.
- బహుళ జాతి సంస్థల అర్థం, లక్షణాలు, ప్రయోజనాలు మరియు దోషాలు.

ఏక వ్యక్తి యజమాన్య సంస్థలు, భాగస్వామ్య సంస్థలు మరియు ఉమ్మడి హిందూ కుటుంబ వ్యాపార సంస్థలు ఎక్కువ పెట్టుబడి కొరత, నిర్వహణ సామర్థ్యం లేకుండుటు, దీర్ఘకాలం లేకుండుట, అపరిమిత జవాబుదారితనం లేకుండుట మొదలైన సమస్యలతో కూడివుంటుంది. ఈ సమస్యలను నివారించడానికి పెద్ద ప్రమాణ వ్యాపార సంస్థలు అమలులోనికి వచ్చాయి.

**పెద్ద ప్రమాణ వ్యాపార సంస్థలలో ముఖ్యమైనవి ఏనగా:**

1. సహకార సంఘాలు (Co-Operative Societies)
2. వాటాదారుల సంస్థలు (Joint Stock Companies)
3. బహుళ జాతి సంస్థలు (Multi National Corporations)

## 1. సహకార సంఘాలు (Co-Operative Societies)

ఇవి ప్రపంచం నలుదిక్కుల కనిపిస్తాయి. ఇవి వ్యక్తి స్వయంప్రేరిత సంస్థలై ఆర్థికంగా వెనుకబడినవారు తమసభ్యుల అనుకూలం కోసం ఏర్పాటు చేసుకొన్న సంస్థలు. ప్రపంచంలో మొదటి సహకార సంఘాన్ని 1844లో ''రాబర్ట్ ఓవన్'', అనే వ్యక్తి ఇంగ్లాండ్ దేశంలోని రాక్డేల్(Rochdale)స్థాపించడంజరిగింది.ఇదివినియోగదారులసహకారసంఘంఅయివుండేది. సామాన్యంగా సహకార సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, ఆర్థిక వెనుకబాటుతనాన్ని నివారించడానికి, ఆర్థిక సమానతగల వ్యక్తులు ఈ సహకార సంఘాలను స్థాపించుకొంటారు. ఉదా: (1) రైతులు వ్యవసాయ ఋణ సహకార సంఘాలను స్థాపించుకొని, వీటినుండి తక్కువ వడ్డీకి అప్పునుతీసుకొని, వడ్డీ వ్యాపారస్తుల చేతినుండి తప్పించు కొంటారు. (2) సహకార మార్కెట్ సంస్థలను స్థాపించుకొని తాము పండించిన పంటలను మధ్యవర్తుల నుంచి తప్పించుకొని మంచి రేటుకు అమ్ముకొంటారు.

NOT TO BE REPUBLISHED @KTBS

**సహకార సంఘాల నిర్మాణం :**

భారతదేశంలో సహకార సంఘాల నిర్మాణం 1912 నాటి సహకార సంఘాల చట్టం నిబంధనలు తేదా రాష్ట్రప్రభుత్వపు పాలనకు లోబడియుంటుంది. సహకార సంఘాల నిర్మాణం రాష్ట్రం నుండి రాష్ట్రానికి భిన్నంగా ఉంటుంది.

**సహకార సంఘాల సామాన్య లక్షణాలు:**

1) ఇవి వ్యక్తుల స్వయం ప్రేరిత సంఘాలు.
2) ఇక్కడ సభ్యత్వము జాతి, ధర్మం, మరియు లింగ భేదం లేకుండా అన్ని వయస్సులవారికి కల్పించబడుతుంది.
3) ఈ సంఘాల్లో సభ్యుల సంఖ్య ఎక్కువగా వుండదు.
4) ఇక్కడ ప్రజాప్రభుత్వ మాదరి పాలన వుంటుంది. సంఘసర్వ సామాన్య సభకు సభ్యులందరూ హాజరు కావచ్చు మరియు ప్రతి సభ్యుని పెట్టుబడి ఎంత వున్నా ఒకే ఓటు వుంటుంది.
5) సంస్థలాభాన్ని పెట్టుబడికి అనుగుణమై ప్రమాణంలో పంచబడుతుంది (6.25 శాతం కన్నా తక్కువ కాకుండా)
6) లాభంలో ఒక భాగం సంఘ సామాన్య నిధికి బదిలీ అవుతుంది.
7) వీటి స్థానం మరియు నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో వుంటుంది.

**సహకార సంఘాల రకాలు :**

1. అప్పు (ఋణ) సహకార సంఘాలు (Credit Co-operative Societies).
2. వ్యాపార సహకార సంఘాలు (Co-Operative Marketing Societies).
3. ఉత్పత్తిదారుల సహకార సంఘాలు (Producers Co-Operative Societies).
4. వినియోగదారుల సహకార సంఘాలు (Consumers Co-Operative Societies).
5. వ్యవసాయదారుల సహకార సంఘాలు (Farmes Co-Operative Societies).
6. గృహనిర్మాణ సహకార సంఘాల (House Building Co-Operative Societies).
7. వివిధ రకాల సేవా సహకార సంఘాలు (Co-Operative Societies for Different Services). ఉదా: విద్యాభ్యాస సంస్థల స్థాపన, నిర్వహణ, నీటిసరఫరా లాంటివి మొదలైనవి.

NOT TO BE REPUBLISHED © KTBS

**సహకార సంఘాల ప్రయోజనాలు:**

1) పీటి నిర్మాణం సులభం,
2) నిర్మాణ/స్థాపనకు ఎక్కువ ఆదాయం అవసరంలేదు.
3) అందరి సభ్యులకు సమాన హక్కులు అవకాశాలు ఉంటాయి. సభ్యులలో తారతమ్యముండదు.
4) ప్రజాస్వామ్య తరహాలో వుంటుంది.
5) ప్రతి సభ్యునికి ఒకే ఓటు హక్కువుంటుంది.
6) సభ్యుల జవాబ్దారి తనం తక్కువగా వుంటుంది.
7) సభ్యులు పొదుపు చేసే అలవాటు చేసుకొంటారు.
8) ఇది పెట్టుబడిదారి మరియు సమాజవాద పద్ధతుల మధ్య ఉత్తమమైన వ్యవస్థ.
9) ''అందరి కోసం ఒక్కడు. ఒక్కరికోసం అందరూ'' అనేది సహకార సంఘాల ప్రముఖ ధ్యేయం.

**సహకార సంఘాల లోపాలు:**

1) పెట్టుబడి తక్కువ ఉండటంవల్ల ఎక్కువ ప్రమాణంలో వ్యవహారాలు చేయడానికి అవ కాశం ఉండదు.
2) సరియైన ఉద్యోగులు దొరకటం కష్టసాధ్యం.
3) దురుపయోగ పాలనకు అవకాశం ఉంది.
4) డబ్బును కూడా దురుపయోగం చేయటానికి అవకాశంవంది.
5) పక్షపాత మరియు లంచగొండితనానికి అవకాశం ఉంటుంది.

**భారతదేశంలో సహకార ఉద్యమం :** భారతదేశంలో సహకార సంఘాల చట్టం 1904 ప్రకారం సహకార సంఘాలు ప్రారంభమైనాయి, 1912లో చట్టం జారికి వచ్చిన తరువాత నమోదు చేసుకోవడాన్ని తప్పనిసరి చేయడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం పంచవర్ష ప్రణాళికలలో సహకార సంఘాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇప్పుడుమనదేశంలో సుమారు 8 లక్షల సహకార సంఘాలు ఉన్నాయి. కర్నాటకలో మొదటి సహకార సంఘం ప్రస్తుత్త గదగ్ జిల్లాలోని గదగ్ తాలుకాలో 'కణగినహాళ్', అనేచోట ప్రారంభమయింది, బెంగళూరు నగర కేంద్ర సహకార సంఘం 1905లో స్థాపించబడింది. ధారవాడ జిల్లా సహకారసంఘాల స్థాపనకు ఎక్కువ మహత్వా న్ని ఇవడ్డంవల్ల. ఈ జిల్లాను ''సహకార సంఘాల ఊయల'' అని పిలువ బడింది.

**2. ఉమ్మడి పెట్టుబడి (వాటాదారుల) సంస్థలు (Joint Stock Companies)**

ఈ సంస్థల స్థాపన, కార్య నిర్వహణ, విస్తరణ మరియు రద్దు ప్రక్రియ భారత కంపెనిచట్టం 1956 ప్రకారం నియంత్రించడం జరుగుతుంది. దీని ప్రకారం ''ఒక కంపెని అనగా రాజ్యాంగం

NOT TO BE REPUBLISHED @KTBS

నుంచి తయారైన ఒక వ్యక్తి, నిరంతర అధికారం మరియు సామాన్య ముద్ర కలిగివుండి ప్రత్యేక చట్టబద్ధ ఉనికిని పొందివుంటుంది.''

హెనియ ప్రకారం ''వాటాదారుల సంస్థ ప్రతి ఒక్కరి స్వయం ప్రేరిత సంస్థ దీని మూలధనం మార్పుచేయదగిన షేరుల రూపంలో ఉంటుంది. యజమానితనం సభ్యుల నింబంధనకు లోబడి వుంటుంది.

ఉమ్మడి పెట్టుబడి సంస్థల వ్యాపారం దాని భాగస్వాములతో నడప బడుతుంది. భాస్వాములు తమ భాగపు పెట్టుబడికను గుణంగా క్షేర్ల అమ్మకర మరియు కొనడంలో పాల్గొంటారు. లాభంశాతాన్ని వారు పెట్టిన పెట్టుబడికను గుణంగా పొందుతారు.

### 3. బహుళ జాతి సంస్థలు (Multi National Corporations)

ఈ విధమై వ్యవహార సంస్థలు 1860 కు ముందే ఉద్భవించాయి. రెండవ ప్రపంచయుద్ధం తరువాత ప్రాముఖ్యం సంతరించుకొన్నాయి. ప్రారంభంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు వీటికి పుట్టినిల్లు. తరువాత యురోప్‌లో కొన్ని దేశాలలో మరియు జపాన్ దేశంలో ఉదయించాయి. ఇప్పుడు అభివృద్ధిచెందిన దేశాలలో కూడా మనం చూడవచ్చు దక్షిణ కొరియా దేశం చాలా బహుళ జాతి సంస్థలను కల్గియుంది (భారతీయ సంస్థలైన, టాటా, బిర్లా, ఇన్‌ఫోషిస్, విప్రో మొదలైనవి భారతదేశం బహుళజాతి కంపెనీలు).

**బహుళ జాతి సంస్థల అర్థం మరియు వివరణ:** ఇవి రెండు లేదా రెండుకన్నా ఎక్కువ దేశాలలో కంపెని యజమాన్యత్వాన్ని పొంది ఉంటుంది మరియు కార్యనిర్వహణ చేస్తూవుంటుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (I.L.O) నివేదిక ప్రకారం వీటి నిర్వహణ కేంద్రం నివేదిక ఒక దేశంలోవుండి, అవి ఇతర అనేక దేశాలలో తమ వ్యవహారాలు చేస్తూ వుంటాయి. ఉదా: సోని (జపాన్), కోక కోల (U.S.A) స్యామ్‌సంగ్ (ద.కొరియా). హిందుస్తాన్ లివర్ (U.K) పిలిప్స్ (హాలెండ్) గ్లాస్కో (U.K.) మొదలైనవి. కేంద్ర స్థానం ఉండే దేశాన్ని సొంత దేశం అని పిలుస్తారు. వ్యాప్తికి వచ్చే దేశాలను ఆధారిత దేశాలు అని పిలుస్తారు.

**లక్షణాలు:**

1. అవి భారీ సంస్థలుగా ఉంటాయి. ఆస్తులు మరియు వ్యవహారాలు పెద్ద ప్రమాణంలో ఉంటాయి.
2. ఇవి కనిష్టంగా ఆరు దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తాయి.
3. ఇవి తమ వ్యాపార దేశాల్లో కూడా వస్తువులను ఉత్పాదన చేస్తాయి.
4. ఇవి అనేక దేశాలలో ఉత్పాదన, అమ్మకం మరియు ఇతర సౌలభ్యాలను పొందివుంటాయి.
5. కేంద్ర కార్యాలయం కేంద్రీకృత నియంత్రణ పొందివుంటుంది.
6. ఇవి ప్రపంచ మార్కెట్‌లో ప్రముఖ పాత్ర వహిస్తాయి.
7. తమ వ్యాప్తిలోవున్న దేశాలలో కూడా తంత్రజ్ఞాన సౌలభ్యాన్ని కల్పిస్తాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

ప్రయోజనాలు :

మాతృ దేశానికి (స్వదేశానికి) :

1. తక్కువ ధరకు ఆధారిత దేశాలనుంచి ముడి పదార్థాలను పొందడం.
2. ఆధారిత దేశాల నుంచి తంత్రజ్ఞానాన్ని అదేవిధంగా పాలన నైపుణ్యాలను తీసుకోవచ్చు.
3. ఆదార దేశాల నుంచి ముడి పదార్థాలను మరియు తయారు చేసిన వస్తువులను దిగుమతి చేసుకోవడంవల్ల లాభం పొందవచ్చు.
4. ఆధారిత దేశాలనుంచి లాభంతో పాటు రాయల్టీ (Royality) మరియు అధికారిక ఒప్పం దాల ద్వారా భారీ ఆదాయాలు సాధించడానికి సాధ్యమవుతుంది.
5. స్వంత దేశాలలో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.

ఆధారిత దేశాలకు కలిగే ప్రయోజనాలు :

1. ఆధార దేశాలలో పెట్టుబడి ఎక్కువ అవ్వటంవల్ల దేశ ప్రయోజనం పెరుగుతుంది.
2. ఆధారిత దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు అయ్యివుంటే వాటికి తంత్రజ్ఞాన సౌలభ్యం మరియు పాలన తంత్రాల ద్వారా అభివృద్ధి చెందుతాయి.
3. ఆధారిత దేశాలు ఎగుమతిని పెంచి దిగుమతిని తక్కువ చేసుకోవడానికి సహాయ పడుతుంది.
4. ఉత్తమ నాణ్యమైన వస్తువులు తయారు చేయడానికి సాధ్యమవుతుంది.
5. ఆధారిత దేశాలలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. సంశోధన మరియు అభివృద్ధి వ్యవస్థ పెరగడానికి సహాయపడుతుంది.
6. అంతరిక సంపన్మూలాలు ఎక్కువగా ఉపయోగించుకోవడానికి సహాయ పడతాయి.

బహుళ జాతి సంస్థల లోపాలు:

ఎక్కువ లాభం స్వంత దేశానికి పోతాయి. వీటి ఆధిపత్యం నుంచి ఆతిథ్య దేశాల ప్రయోజనాలు తక్కువ అవుతుంది. ఆతిథ్య దేశాలలో పోటీ నాశనంచెంది ఏక స్వామ్యం ఏర్పడుతుంది. వీటి మీద మానవ హక్కుల ఉల్లంఘించిన ఆరోపణలు కలవు. ఆశ్రయ దేశాల నైసర్గిక సంపన్మూలాలు తక్కువ అవడానికి సాధ్యముంది. ఈ సంస్థలు అనేక సందర్భాలలో పన్నులు కట్టకుండా తప్పించుకొనే ప్రయత్నాలు జరుగూతువుంటాయి. ఇవి ఆశ్రయ దేశాలలో కార్మిక శోషణ జరుగుతుంది. ఆశ్రయ దేశాలు ఎక్కువ పెట్టుబడి పెట్టేటట్లు చేస్తాయి. ఇవి ఆయా దేశాలలో రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకొంటాయి.

ఇంతకుముందు భారతదేశంలో పరిశ్రమల చట్టం నుంచి విదేశ పెట్టుబడి రాబడికి అనేక నిర్బంధాలు వుండేవి. 1991 ఆర్థిక సంస్కరణల ద్వారా అనేక బహుళజాతి సంస్థలు

@KTBS NOT TO BE REPUBLISHED

తమ వ్యవహారాలను విస్తరించాయి. అదే విధంగా భారతీయ సంస్థలు కూడా విదేశాలలో తమ వ్యవహారాలను కొనసాగిస్తున్నాయి. ఉదా: విప్రో, ఇన్ఫోసిస్.

వ్యవహార సంస్థల వివిధ రకాలుగా ప్రైవేటురంగ ఏకస్వామ సంస్థలు, భాగ స్వామ్య సంస్థలు, హిందూ ఉమ్మడి కుటుంబ వ్యవహార సంస్థలు, సహకార సంఘాలు, వాటాదారు సంస్థలు మరియు అంతర్జాతీయ సంస్థల గురించి సంక్షిప్తంగా మనం తెలుసుకున్నాము. ఇవే కాకుండా, ప్రభుత్వ సంస్థలు, వాటాదారుల సంస్థలు, లోకోపయోగి సంస్థలు అమలులోవున్నాయి.

● **ప్రభుత్వరంగ సంస్థలు:** ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజా రంగంలోవున్నాయి, ప్రజా ప్రయోజనానికి ప్రభుత్వ యజమాన్యంలోవుంటాయి. ఈ సంస్థలు ప్రభుత్వం ఒక శాఖకు సంభందించి మంత్రి నియంత్రణలో పనిచేస్తాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం, పురసభ ప్రారంభంచేసి తమ నియంత్రకాలో ఉంచుకొంటాయి ఉదా: గనులు, లోహధారిత, పడవల నిర్మాణం, విమాన యాంత్రాలు మొదలైనవి.

● **వాటాదారుల సంస్థలు:** ప్రభుత్వ మరియు ప్రజల ఆధ్వర్యంలో వుంటాయి ఉదా: భారతదేశంలో గుజరాత్ రాష్ట్ర ఎరువుల కంపేనీలు, కొచ్చిన్ రీఫైనరి కంపెనీలు మొదలైనవి.

● **ప్రజాపనుల సేవాసంస్థలు:** ఇవి కూడా ప్రభుత్వరంగ సంస్థలు, అంటే ఇవి, ప్రజల అతి హెచ్చు ఆవశ్యకతని సరుకులు మరియు సేవల చేయడానికి దీనిని స్థాపించారు. అయితే లాభం పొందే ఉద్దేశ్యం ఉండదు. ఉదా: వంటగ్యాస్, నీరు, విద్యుత్, రైల్వేలు, పోస్టాపీసు, దూరవాణి మొదలైనవి.

● **షేరు మార్కెట్:** వాటాదారు సంస్థలను చిన్న చిన్న విభాగాలుగా విభజిస్తారు. ఈ పెట్టుబడి ప్రతి అంశాన్ని షేరు అని పిలుస్తారు. ఈ షేరులను మరియు ఋణ పత్రాలను (Debentures) కొనడం మరియు అమ్మడం చేసే అనుకూలం ఉంది. వాటాదారుల సంస్థ చట్టం ప్రకారం షేరుదారుడు తమ ఆద్వర్యంలోవున్న షేరులను ఎప్పుడైన అమ్మవచ్చు, వీటిని ఎవరైన కొని షేరుదారుడు కావచ్చు.

భారతదేశంలో సా.శ. 1875లో ముంబైలో మొట్ట మొదటి షేరు మార్కెట్ స్థాపించబడింది. ఇప్పుడు కూడా ప్రపంచంలో ఈ మార్కెట్ అత్యంత ప్రముఖమైన షేరుమార్కెట్‌లలో ఒకటైంది. షేరు మార్కెట్‌లు ద్వితీయ షేర్ మార్కెట్‌లై కేవలం నమోదు చేయబడిన కంపెనీల షేరుల క్రయ మరియు విక్రయాలకు అవకాశం ఇస్తాయి. ఇప్పుడు కల్కత్తా షేరుమార్కెట్, బెంగళూరు షేరుమార్కెట్, మొదలైనవి సలహా, తంత్రజాన ద్వారా షేరుల క్రయ మరియు విక్రయాలను అంతర్జాల మూలకంగా వ్యవహరించడానికి అనుకూలంగావుంది. ఈ షేరు మార్కెట్‌లు అన్ని సెబి SEBI (Securities Exchange Board of India) అనే భారతీయ సెక్యురిటిస్ వినిమయ మండలి నియంత్రణకు లోబడి పనిచేస్తాయి.

© KTBS NOT TO BE REPUBLISHED

# అభ్యాసాలు

**I. ఈ క్రింది వాటికి సరియైన పదాలతో పూరించండి.**

1. భారతదేశంలో సహకార సంఘాల స్థాపన భారత సహకార సంఘాల చట్టం ________ ప్రకారం నియంత్రించ బడుతుంది.

2. ప్రపంచంలో మొట్ట మొదటి సహకార సంఘం ________ దేశంలో ________ అనే వారునుంచి స్థాపించబడింది.

3. కర్నాటకలో మొదటి సహకార సంఘం ________లో ప్రారంభమయింది.

4. బహుళ జాతి సంస్థలు కంపెనీలు మొదట ________ దేశంలో ప్రారం భమైనాయి.

5. భారతదేశంలోవున్న బహుళజాతి సంస్థలకు ________ మరియు ________ ఉదాహరణలు.

6. భారతదేశంలో మొట్ట మొదటి షేరు మార్కెట్ ________ లో ప్రారంభమయింది.

**II. క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను రాయండి?**

7. సహకార సంఘాల లక్షణాలు తెల్పండి.

8. సహకార సంఘాల రకాలేవి?

9. సహకార సంఘాల ముఖ్య ప్రయోజనాలు మరియు దోషాలను పట్టి చేయండి.

10. బహళ జాతి సంస్థల నుండి మాతృ (స్వ) దేశానికి కలిగే ప్రయోజనాలేవి?

11. షేరు మార్కెట్ ప్రముఖ విధి ఏమి?

**III. కార్యాచరణాలు.**

1. మీ ఉపాధ్యాయుల సహాయంతో మీ పాఠశాలలో ఒక విద్యార్థి సహకార సంఘాన్ని ప్రారంభించండి.

* * *

@KTBS NOT TO BE REPUBLISHED